مبرة الآل والأصحاب

ప్రవక్త వారి కుటుంబం మరియు సహచరుల జీవిత చరిత్ర పరంపర (2)

# విశ్వాసుల మాతృమూర్తుల విశిష్టతల పరిమళభరిత ప్రస్తావన

కూర్పు మరియు సమర్పణ

మర్కజుల్ బుహూస్ వద్దరాసాత్

మబర్రతుల్ ఆల్ వల్ అస్హాబ్

ترجمة كتاب ( شذى الياسمين في فضائل أمهات المؤمنين )

إلى لغة التيلوغو



తెలుగు అనువాదం

అఫ్రోజ్ అహ్మద్

# విశ్వాసుల మాతృమూర్తుల విశిష్టతల పరిమళభరిత ప్రస్తావన


**కూర్పు మరియు సమర్పణ**

మర్‌కజుల్ బుహూస్ వద్దరాసాత్

మబర్రతుల్ ఆల్ వల్ అస్‌హాబ్

**తెలుగు అనువాదం**

అఫ్రోజ్ అహ్మద్



**ప్రకాశకులు**

కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ

**20/373,** మస్తాన్‌వలీ స్ట్రీట్, కడప, ఆంధ్రప్రదేశ్.

# Details of the Book


| | | |
|---|---|---|
| Original Book | : | 'Shazal Yaasmeen Fee Fazaail-e-Ummahaathul Mu'mineen (Raz) |
| Compiled by | : | Markazul Buhoos Vaddaraasaath Mabarrathul Aal Val Ashaab |
| Telugu Book | : | Visvaasula Maathrumoorthula Visishtathala Parimalabharitha Prasthavana |
| Telugu Translator | : | Afroz Ahmad (www.afroz.in)<br>Email: admin@afroz.in Ph: 9160502153 |
| First Edition | : | June, 2018 |
| Copies | : | 5000 |
| Price | : | Rs. 40 /- |
| Publisher | : | Al-Farooq Publications<br>20/373, Mastanvali Street, Kadapa, A.P India.<br>Emails: alfarooqpublications@gmail.com<br>ciwskadapa@gmail.com<br>Ph : (08562) 245161. 9440708070, 9441403883 |
| Sponsor | : | Mabarrathul Aal Val Ashaab<br>Postbox : 12421, Ashshamiyah<br>Code.No. 7165. KUWAIT<br>www.almabarrah.net<br>Email : almabarrah@gmail.com |
| Printing Supervision by | : | Al-Baseer Graphics. Ph: 9441055065 |


123 □□□□□□ copy.indd 3 1/20/19 4:28 PM

# అంకితం

## దైవప్రవక్త (స) కుటుంబీకులను

## మరియు సహచరులను (రజి)

## ఇష్టపడేవారికి...

بسم الله الرحمن الرحيم

اَلنَّبِيُّ أَوْلَىٰ بِالْمُؤْمِنِينَ مِنْ
أَنفُسِهِمْ وَأَزْوَاجُهُ أُمَّهَاتُهُمْ

(سورہ احزاب ٦)

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

“ అన్నబియ్యు ఔలా బిల్ ముఅ్మినీన మిన్ అన్ఫుసిహిమ్
వ అజ్వాజుహూ ఉమ్మహాతుహుమ్ ”

**( ఖుర్ఆన్, 'అహ్జాబ్' : 6 )**

“ దైవప్రవక్త విశ్వాసులతో స్వయంగా వారి ప్రాణాల కంటే అధికంగా సంబంధాన్ని కలిగియుంటారు మరియు ఆయన సతీమణులు వారి మాతృమూర్తులు ”

123 □□□□□□ copy.indd 5 1/20/19 4:28 PM

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ముందుమాట | 7 |
| 2. | ప్రధాన విరామం | 8 |
| 3. | దైవప్రవక్త (స) సతీమణులు ప్రపంచ మహిళలందరిలోకెల్లా శ్రేష్టులు | 14 |
| 4. | ఎక్కువమంది సతీమణులను దైవప్రవక్త (స) కలిగియుండడం వెనుక గల యుక్తి | 18 |
| 5. | విశ్వాసుల మాతృమూర్తుల సర్వసామాన్య విశిష్టతలు | 21 |
| 6. | విశ్వాసుల మాతృమూర్తుల ప్రత్యేకతలు | 25 |
| | ఖదీజహ్ బిన్తె ఖువైలిద్ (రజి) | 25 |
| | సౌదహ్ బిన్తె జమ్అహ్ (రజి) | 29 |
| | ఆయిషహ్ బిన్తె అబూబకర్ సిద్దీఖ్ (రజి) | 31 |
| | హఫ్సహ్ బిన్తె ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) | 38 |
| | జైనబ్ బిన్తె ఖుజైమహ్ | 40 |
| | ఉమ్మె సల్మహ్ హింద్ బిన్తె అబూ ఉమయ్యహ్ (రజి) | 41 |
| | జైనబ్ బిన్తె జహష్ (రజి) | 44 |
| | జువైరియహ్ బిన్తె హారిస్ (రజి) | 48 |
| | ఉమ్మె హబీబహ్ రమ్లహ్ బిన్తె అబూ సుఫ్యాన్ (రజి) | 50 |
| | సఫియ్యహ్ బిన్తె హుయై బిన్తె అఖ్తబ్ (రజి) | 51 |
| | మైమూనహ్ బిన్తె హారిస్ (రజి) | 53 |
| 7. | విశ్వాసుల మాతృమూర్తుల ధర్మసందేశ ప్రచార కార్యకలాపాలు | 54 |
| 8. | విశ్వాసుల మాతృమూర్తులకు సంబంధించి కొంత సర్వసామాన్య అవగాహన | 59 |

9. హదీసులను అత్యధికంగా ఉల్లేఖించే రీత్యా విశ్వాసుల మాతృమూర్తుల క్రమం 60

10. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంతతి యొక్క పవిత్ర వంశవృక్షం 66

11. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఇంటివారి సామాజిక స్థితిగతులు 67

12. దైవప్రవక్త సతీమణులు (రజి) దైవప్రవక్త (స) తో వంశపరంగా కలిగియున్న సంబంధాలను వెల్లడించే పట్టిక 69

13. సారాంశము 70

14. ప్రధాన ఆధార గ్రంథాలు 71

# ముందుమాట

అల్‌హమ్‌దులిల్లాహి వస్సలాతు వస్సలాము అలా ఖాతమి రసూలిల్లాహి వ అహ్‌లిహీ వ సహ్‌బిహీ వ మిం వ్వ ఆలిహీ ఇలా యౌమిద్దీన్. వ బఅ్‌ద్ !

దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) కుటుంబీకులకు అల్లాహ్ తరఫున వారి కొరకు నిర్ణయించిన ప్రేమ మరియు విలాయత్ కు సంబంధించిన హక్కుల ప్రకారం అహ్‌లె సున్నత్ వల్ జమాఅత్ వద్ద గౌరవం మరియు విలువ ప్రాప్తమయ్యాయి. ఎందుకంటే దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) తమ అనుచర సమాజానికి చెందినవారికి ఈ విధంగా ఉపదేశించారు: " నేను నా ఇంటివారి విషయంలో మీకు అల్లాహ్‌ను గుర్తుచేస్తున్నాను" (1) ఈ కారణంగానే అహ్‌లె సున్నత్ వల్ జమాఅత్‌కు చెందినవారు దైవప్రవక్త (స) కుటుంబీకులలో కొందరి విషయంలో అతివాదంతో వ్యవహరించే అతివాదుల నుంచి, అలాగే దైవప్రవక్త (స) కుటుంబీకులకు కష్టం కలిగించే మరియు వారిని ద్వేషించే నాసిబ్ వర్గానికి చెందినవారి నుంచి తమను తాము విముక్తులుగా ప్రకటించుకుంటారు.

సర్వసాధారణంగా ముస్లింలందరూ మరియు ముఖ్యంగా అహ్‌లె సున్నత్ వల్ జమాఅత్‌కు చెందినవారు సర్వసాధారణంగా పవిత్రులయిన దైవప్రవక్త (స) కుటుంబీకుల పట్ల, ముఖ్యంగా దైవప్రవక్త (స) సతీమణుల పట్ల ప్రేమను కలిగి ఉంటారు మరియు వారికి కష్టం కలిగించడాన్ని, వారి గురించి చెడ్డగా మాట్లాడడాన్ని నిషిద్ధ చర్య (హరామ్) గా నిర్ధారిస్తారు.

'మబర్రతుల్ ఆల్ వల్ అస్‌హాబ్ ' సంస్థ తన ప్రారంభపు ప్రచురణలలో భాగంగా ఈ పుస్తకాన్ని పవిత్రులయిన దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు అల్లాహ్ తరఫున ఎంచుకోబడిన దైవప్రవక్త సహచరుల (రజి) వారసత్వాన్ని ప్రచారం చేసే ఉద్దేశ్యంతో, ముస్లింల హృదయాలలో వారి పట్ల ప్రేమను దృఢతరం గావించేందుకు మరియు కొంతమంది ముస్లింలలో వారి విషయంలో ప్రబలియున్న కొన్ని భావనల సంస్కరణకు సంబంధించిన కార్యాన్ని పూర్తి చేసే ఉద్దేశ్యంతో ప్రచురించడం పట్ల ఎంతగానో సంతోషిస్తోంది.

కొన్ని పేజీలతో కూడిన ఈ పుస్తకంలో విశ్వాసుల మాతృమూర్తుల గొప్పదనం గురించి పేర్కొనడం జరిగింది. అలాగే పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా మరియు హదీసుల ద్వారా వారి విశిష్టతలు

(1) సహీహ్ ముస్లిమ్ : 'కితాబె ఫజాయిలుస్సహాబహ్', హదీస్ నెం : 2408 )

ప్రస్తావించబడ్డాయి. విశ్వాసుల మాతృమూర్తుల ప్రశంసకు సంబంధించిన ఎన్నో ఖుర్‌ఆన్ వాక్యాలు మరియు హదీసులు ఉన్నాయి. వాటి ద్వారా దైవప్రవక్త (స) సతీమణుల అత్యున్నత స్థానమేమిటో విదితమవుతుంది. అలాగే దైవప్రవక్త (స) కుటుంబీకుల ప్రస్తావనలో భాగంగా వారి విశిష్టతలు సర్వసామాన్యంగా పేర్కొనబడ్డాయి. అదేవిధంగా వారిలో ప్రతి ఒక్కరికి సంబంధించిన విశిష్టతలు ప్రత్యేకంగా ఉల్లేఖించబడ్డాయి.

**ప్రధాన విరామం :**

మహోన్నతుడయిన అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ఈ విధంగా పేర్కొన్నాడు :

ٱلنَّبِيُّ أَوْلَىٰ بِٱلْمُؤْمِنِينَ مِنْ أَنفُسِهِمْ ۖ وَأَزْوَٰجُهُۥٓ أُمَّهَٰتُهُمْ ۗ

( ఖుర్‌ఆన్, 'అహ్‌జాబ్' : 6 )

**తర్జుమా : " దైవప్రవక్త విశ్వాసులతో స్వయంగా వారి ప్రాణాల కంటే ఎక్కువగా సంబంధాన్ని కలిగియున్నారు మరియు ఆయన సతీమణులు వారి తల్లులు "**

దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) సతీమణులు విశ్వాసుల తల్లులు, దైవప్రవక్త (స) తండ్రి * మరియు ముహాజిర్లు (మక్కా నుంచి మదీనహ్‌కు హిజ్‌రత్ చేసిన ముస్లింలు) మరియు అన్సార్లు (మక్కా నుంచి మదీనహ్‌కు హిజ్‌రత్ చేసి వచ్చిన ముస్లింలకు సహకరించిన మదీనహ్‌కు చెందిన ముస్లింలు) సోదరులు. వీరు ఈ ప్రార్థన (దుఆ) లో చేరియున్నారు:

رَبَّنَا ٱغْفِرْ لَنَا وَلِإِخْوَٰنِنَا ٱلَّذِينَ سَبَقُونَا بِٱلْإِيمَٰنِ (ఖుర్‌ఆన్, ' హష్ర్ ' : 10)

**తర్జుమా : " ఓ మా ప్రభువా ! మమ్మల్ని మరియు మాకు పూర్వం విశ్వసించిన మా సోదరులను మన్నించు. "**

ఇదే దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) కుటుంబం. ఏ వ్యక్తయితే దైవప్రవక్త (స) సతీమణులలో ఎవరినయినా దూషిస్తాడో అతడు విశ్వాసపరమైన వంశ పరంపర నుంచి బహిష్కరించబడినవాడు. ఎందుకంటే ఒకవేళ అతడు విశ్వాసి అయిన పక్షంలో దైవప్రవక్త (స) సతీమణులపై అపనింద మోపి ఉండేవాడు కాదు. ఎందుకంటే కుమారుడు తన తల్లిని

---

* ఇక్కడ భావితంగా 'తండ్రి' అని పేర్కొనడం జరిగింది. 'సునన్ అబూదావూద్' లో దైవప్రవక్త (స) ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించబడి ఉంది: " నేను మీ కొరకు తండ్రి స్థాయిని కలిగియున్నాను" ( సునన్ అబూదావూద్, హదీస్ నెం. 8 )

దూషించడు.

గౌరవం మరియు సంబంధం పట్ల గర్వించడం వంటి హక్కులు మరియు విధుల విషయంలో ఈ మాతృమూర్తి (దైవప్రవక్త (స) సతీమణి) కలిగియుండే సంబంధం నిజమైన తల్లి కలిగియుండే సంబంధం వంటిదే. ఈ మాతృమూర్తి (దైవప్రవక్త (స) సతీమణి) యొక్క స్థాయి నిజమైన తల్లి యొక్క స్థాయి వంటిదే. కనుక ఆవిడను గౌరవించడం తప్పనిసరి. అలాగే ఆవిడతో సంబంధాన్ని కలిగియుండడం పట్ల గర్వించడమూ సమ్మతమైనదే.

ఎవరినయితే దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తమ కొరకు ఎంపిక చేసుకున్నారో వారిని మించిన గౌరవనీయులు మరియు సజ్జనులయిన మాతృమూర్తులు ఉంటారా? ఇంకా చెప్పాలంటే మహోన్నతుడయిన అల్లాహ్ వారిని తన ప్రవక్త కొరకు ఎంపిక చేశాడు. అల్లాహ్ తన ప్రవక్తను సంబోధిస్తూ ఇలా పేర్కొన్నాడు :

لَّا يَحِلُّ لَكَ ٱلنِّسَآءُ مِنۢ بَعْدُ وَلَآ أَن تَبَدَّلَ بِهِنَّ مِنْ أَزْوَٰجٍ وَلَوْ أَعْجَبَكَ حُسْنُهُنَّ إِلَّا مَا مَلَكَتْ يَمِينُكَ ۗ وَكَانَ ٱللَّهُ عَلَىٰ كُلِّ شَىْءٍ رَّقِيبًا ﴿٥٢﴾ ( ఖుర్ఆన్, ‘ అహ్జాబ్ ’ : 52 )

**తర్జుమా :** **“ వీరు తప్ప ఇతర మహిళలు మీ కొరకు ధర్మసమ్మతం కాదు. అలాగే ఈ సతీమణుల స్థానంలో ఇతర మహిళలను సతీమణులుగా చేసుకోవడమూ సరికాదు, మీకు వారి అందం నచ్చినప్పటికీ, మీ బానిస అయిన స్త్రీ తప్ప. అల్లాహ్ అన్నింటినీ పర్యవేక్షించేవాడు ”**

فَلَمَّا قَضَىٰ زَيْدٌ مِّنْهَا وَطَرًا زَوَّجْنَٰكَهَا لِكَىْ لَا يَكُونَ عَلَى ٱلْمُؤْمِنِينَ حَرَجٌ فِىٓ أَزْوَٰجِ أَدْعِيَآئِهِمْ إِذَا قَضَوْا۟ مِنْهُنَّ وَطَرًا ۚ وَكَانَ أَمْرُ ٱللَّهِ مَفْعُولًا ﴿٣٧﴾ ( ఖుర్ఆన్, ‘ అహ్జాబ్ ’ : 37 )

**తర్జుమా :** **“ ఎప్పుడయితే జైద్‌కు ఆమె పట్ల వైమనస్యం కలిగిందో అప్పుడు (ఆమె విడాకులు పొందిన తర్వాత) ఆమెతో మీ వివాహం జరిపించాము, తద్వారా విశ్వాసులకు తమ దత్తపుత్రుల భార్యలను, వారికి తమ భార్యల పట్ల వైమనస్యం కలిగినప్పుడు (విడాకుల తర్వాత) వివాహం**

**చేసుకునే విషయంలో ఇబ్బంది ఏర్పడకుండా ఉండేందుకు. అల్లాహ్ యొక్క ఈ ఆదేశం అమలులోకి రావలసియే ఉండినది ”**

సమస్త ప్రపంచంలోని మహిళలపై దైవప్రవక్త (స) సతీమణులు కలిగియున్న విశిష్టతను వెల్లడిస్తూ అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు :

يَٰنِسَآءَ ٱلنَّبِيِّ لَسۡتُنَّ كَأَحَدٖ مِّنَ ٱلنِّسَآءِ إِنِ ٱتَّقَيۡتُنَّۚ

( ఖుర్ఆన్, ‘ అహ్'జాబ్ ’ : 32 )

***తర్జుమా :*** **“ ఓ ప్రవక్త భార్యలారా ! మీరు సాధారణ స్త్రీలలో ఎవరి వంటి వారూ కారు ఒకవేళ మీరు దైవభీతిని కలిగి ఉన్న పక్షంలో ”**

చివరకు అల్లాహ్ విశ్వాసులు వారిని వివాహం చేసుకోవడాన్ని నిషేధించాడు, ఒక కుమారుడు తన తల్లిని వివాహం చేసుకోవడాన్ని నిషేధించినట్లుగా. అయితే వారిని కాకుండా ఇతరులను వివాహం చేసుకోవడం ధర్మసమ్మతమే. అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఈ విధంగా పేర్కొన్నాడు:

وَمَا كَانَ
لَكُمۡ أَن تُؤۡذُواْ رَسُولَ ٱللَّهِ وَلَآ أَن تَنكِحُوٓاْ أَزۡوَٰجَهُۥ مِنۢ بَعۡدِهِۦٓ أَبَدًاۚ إِنَّ
ذَٰلِكُمۡ كَانَ عِندَ ٱللَّهِ عَظِيمًا ٥٣ ( ఖుర్ఆన్, ‘ అహ్'జాబ్ ’ : 53 )

***తర్జుమా :*** **“ దైవప్రవక్తకు కష్టం కలిగించడం మీ కొరకు ధర్మసమ్మతం కాదు. అలాగే ఆయన తర్వాత ఆయన భార్యలను ఎప్పుడయినా వివాహం చేసుకోవడమూ మీ కొరకు ధర్మసమ్మతం కాదు. ఇది అల్లాహ్ దృష్టిలో చాలా పెద్ద (పాపంతో కూడిన) విషయం ”**

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) కు ఆయన (స) సతీమణులకు కష్టం కలిగించేందుకు అవకాశమున్న ప్రతి వాక్కు మరియు ఆచరణ ద్వారా కష్టం కలుగుతుంది. చివరకు అల్లాహ్ విశ్వాసులకు వారు దైవప్రవక్త (స) సతీమణులను కేవలం పరదా వెనుక నుంచి మాత్రమే సంబోధించాలని ఆదేశించాడు. అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా పేర్కొన్నాడు :

وَإِذَا سَأَلْتُمُوهُنَّ مَتَٰعًا
فَسْـَٔلُوهُنَّ مِن وَرَآءِ حِجَابٍۚ ذَٰلِكُمْ أَطْهَرُ لِقُلُوبِكُمْ وَقُلُوبِهِنَّۚ وَمَا كَانَ
لَكُمْ أَن تُؤْذُوا۟ رَسُولَ ٱللَّهِ ( ఖుర్ఆన్, ' అహ్‌జాబ్ ' : 53 )

**తర్జుమా :** " మీరు వారిని (దైవప్రవక్త (స) సతీమణులను) ఏదయినా వస్తువును అడిగే పక్షంలో పరదా వెనుక నుంచి అడగండి. ఇది మీ హృదయాల మరియు వారి హృదయాల పరిశుద్ధత కొరకు దోహదపడుతుంది. అల్లాహ్ యొక్క ప్రవక్తకు కష్టం కలిగించడం మీ కొరకు ధర్మసమ్మతం కాదు "

అలాగే వారిపై (దైవప్రవక్త (స) సతీమణులపై) అపనింద మోపడం, వారిని దూషించడం మరియు వారిని అసమంజసమైన గుణాలను కలిగియున్నవారిగా పేర్కొనడం ఎలా ధర్మసమ్మతమవుతుంది?! అల్లాహ్ పైన పేర్కొనబడిన వాక్యం తర్వాత ఇంకా ఇలా పేర్కొన్నాడు:

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ قُل
لِّأَزْوَٰجِكَ وَبَنَاتِكَ وَنِسَآءِ ٱلْمُؤْمِنِينَ يُدْنِينَ عَلَيْهِنَّ مِن جَلَٰبِيبِهِنَّۚ ذَٰلِكَ
أَدْنَىٰٓ أَن يُعْرَفْنَ فَلَا يُؤْذَيْنَۗ وَكَانَ ٱللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿٥٩﴾

( ఖుర్ఆన్, ' అహ్‌జాబ్ ' : 59 )

**తర్జుమా :** " ఓ ప్రవక్తా ! మీ భార్యలకు, మీ కుమార్తెలకు మరియు విశ్వాసుల భార్యలకు తమ దుప్పట్ల కొంగులను తమపై (తల నుంచి క్రిందివైపుకు) వ్రేలాడదీసుకోవలసిందిగా చెప్పండి, తద్వారా వారు త్వరగా గుర్తించబడతారు మరియు వేధించబడకుండా ఉంటారు. అల్లాహ్ ఎంతగానో క్షమించేవాడు మరియు అమేయ కారుణ్యశీలి "

ఆ తర్వాత వెనువెంటనే మహోన్నతుడైన అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు :

۞لَّئِن لَّمْ يَنتَهِ
ٱلْمُنَٰفِقُونَ وَٱلَّذِينَ فِى قُلُوبِهِم مَّرَضٌ وَٱلْمُرْجِفُونَ فِى ٱلْمَدِينَةِ لَنُغْرِيَنَّكَ

بِهِمْ ثُمَّ لَا يُجَاوِرُونَكَ فِيهَآ إِلَّا قَلِيلًا ﴿٦٠﴾ ( ఖుర్ఆన్, ' అహ్జాబ్ ' : 60 )

**తర్జుమా : " కపటులు , హృదయంలో రోగమున్నవారు మరియు మదీనాలో వదంతులను వ్యాపింపజేసేవారు ఒకవేళ తమ చేష్టలను విడనాడని పక్షంలో తప్పకుండా మేము మిమ్మల్ని వారిపై పరాక్రమించేవారిగా చేస్తాము. తర్వాత వీరు మదీనాలో మీ వద్ద ఉండడం కష్టసాధ్యమయిపోతుంది "**

ఈ ఖుర్ఆన్ వాక్యంలో వారు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) హజ్రత్ జైనబ్ (రజి) ను వివాహం చేసుకునే విషయంలో తప్పుడు విషయాలను పేర్కొంటూ ఉండడం గురించి సూచించడం జరిగింది. దైవప్రవక్త (స) కంటే ముందు హజ్రత్ జైనబ్ (రజి) వివాహం దైవప్రవక్త (స) పెంపుడు కుమారుడయిన హజ్రత్ జైద్ (రజి) తో జరిగింది. ఈ సూరహ్‌లోనే 37 వ వాక్యంలో ఈ విషయం పేర్కొనబడింది. అల్లాహ్ దైవప్రవక్త (స) సతీమణుల గురించి తప్పుడు విషయాలను పేర్కొనడాన్ని కపటులు మరియు వారి వంటి వ్యక్తుల అలవాటుగా పేర్కొన్నాడు. అలాగే విశ్వాసులను వారి వలె రూపొందకుండా ఉండవలసిందిగా అల్లాహ్ తాకీదుతో కూడిన ఆదేశాన్ని జారీచేశాడు.

అల్లాహ్ ఇదే సూరహ్‌లో ఏ వ్యక్తయితే ఖుర్ఆన్ మరియు హదీసులను విడచిపెట్టి నాయకుల మరియు ప్రభావశీలురయిన వ్యక్తుల మాటలు నమ్మి దైవప్రవక్త (స) సతీమణులపై అపనింద మోపుతాడో అతడి ఏ సాకూ (ఒకవేళ అతడు పశ్చాత్తాపం చెంది అల్లాహ్ వైపుకు మరలడానికి (తౌబహ్ చేయడానికి) ముందే మరణించిన పక్షంలో) అంగీకరించబడదని అతిస్పష్టంగా పేర్కొన్నాడు. అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఈ విధంగా పేర్కొన్నాడు:

يَوْمَ تُقَلَّبُ
وُجُوهُهُمْ فِي ٱلنَّارِ يَقُولُونَ يَٰلَيْتَنَآ أَطَعْنَا ٱللَّهَ وَأَطَعْنَا ٱلرَّسُولَا۠ ﴿٦٦﴾ وَقَالُوا۟
رَبَّنَآ إِنَّآ أَطَعْنَا سَادَتَنَا وَكُبَرَآءَنَا فَأَضَلُّونَا ٱلسَّبِيلَا۠ ﴿٦٧﴾

( ఖుర్ఆన్, ' అహ్జాబ్ ' : 66-67 )

**తర్జుమా : " వారి ముఖాలు నరకంలో అటూఇటూ తిప్పబడినప్పుడు వారు 'అయ్యో! మేము అల్లాహ్‌కు విధేయత చూపి ఉంటే మరియు ప్రవక్తకు విధేయత చూపి ఉంటే ఎంత బాగుండేది!' అని పలుకుతారు. వారు ఇంకా ఇలా పేర్కొన్నారు: ఓ మా ప్రభువా! మేము మా నాయకుల మరియు మా పెద్దల మాట విన్నాము. అయితే వారు మమ్మల్ని ఋజుమార్గం నుంచి**

**తప్పించారు"**

దైవప్రవక్త (స) సతీమణులపై అపనింద మోపడం మరియు వారి విషయంలో అసమంజసమైన మాటలు పలకడం సరియైనదేనా? లేక అది ఎంతో చెడ్డదయిన విషయంగా మరియు తీవ్రస్థాయి చెడుగుగా పరిగణించబడుతుందా?

ఆలోచించండి. మీరు హజ్రత్ ఆయిషహ్ (రజి) ను లేదా హజ్రత్ హఫ్సహ్ (రజి) ను దూషిస్తున్నారు. అకస్మాత్తుగా మీరు వెనక్కి మరలినప్పుడు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) మిమ్మల్ని చూస్తూ ఉండడాన్ని మరియు మీ మాటలను ఆలకిస్తూ ఉండడాన్ని మీరు చూస్తారు..... అప్పుడు మీ పరిస్థితి ఎలా ఉంటుంది? అలాగే మీ విషయంలో దైవప్రవక్త (స) దృష్టికోణం ఎలా ఉంటుంది?

# దైవప్రవక్త (స) సతీమణులు ప్రపంచ మహిళలందరిలోకెల్లా శ్రేష్టులు

మహోన్నతుడయిన అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు :

يَٰنِسَآءَ ٱلنَّبِيِّ لَسۡتُنَّ كَأَحَدٖ مِّنَ ٱلنِّسَآءِ إِنِ ٱتَّقَيۡتُنَّۚ

( ఖుర్ఆన్, ' అహ్‌జాబ్ ' : 32 )

***తర్జుమా :*** **" ఓ ప్రవక్త భార్యలారా ! మీరు సాధారణ స్త్రీలలో ఎవరి వంటి వారూ కారు. ఒకవేళ మీరు దైవభీతిని కలిగి ఉన్న పక్షంలో "**

అనగా మహిళలలో మీ కంటే శ్రేష్టులయినవారెవరూ లేరు. కానీ దైవభీతి అనేది షరతుగా పేర్కొనబడింది. ఒకవేళ దైవప్రవక్త (స) సతీమణులు దైవభీతిపరులుగా, ధర్మనిష్ఠాపరులుగా నిరూపితులయిన పక్షంలో ఎటువంటి మినహాయింపూ లేకుండా ప్రతి యుగానికి చెందిన మహిళలతో పోలిస్తే వారి శ్రేష్టత నిరూపితమవుతుంది. దైవప్రవక్తల యొక్క మరియు జీవరాశులన్నింటిలోకెల్లా శ్రేష్టులయిన, సర్వోత్తములయిన దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సతీమణుల కొరకు ఇది పెద్ద విషయమేమీ కాదు. వీరు అల్లాహ్‌చే మరియు ఆయన ప్రవక్త (స) చే ఎంచుకోబడినవారు మరియు వారు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్త (స) ను స్వీకరించారు.

దైవప్రవక్త (స) సతీమణుల దైవభీతి (తఖ్వా) ఖుర్ఆన్ వాక్యాల ద్వారా నిరూపితమయి ఉంది. ఎందుకంటే ఎంపికకు సంబంధించిన ఖుర్ఆన్ వాక్యాలు అవతరించిన తర్వాత వారు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్త (స)కు మరియు పరలోకానికి ప్రాపంచిక జీవితం మరియు దాని సౌందర్యం కంటే ప్రాధాన్యతనిచ్చారు. ఆ ఖుర్ఆన్ వాక్యం క్రింద పేర్కొనబడుతోంది :

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ قُل
لِّأَزۡوَٰجِكَ إِن كُنتُنَّ تُرِدۡنَ ٱلۡحَيَوٰةَ ٱلدُّنۡيَا وَزِينَتَهَا فَتَعَالَيۡنَ أُمَتِّعۡكُنَّ

وَأُسَرِّحۡكُنَّ سَرَاحٗا جَمِيلٗا ۝٢٨ وَإِن كُنتُنَّ تُرِدۡنَ ٱللَّهَ وَرَسُولَهُۥ وَٱلدَّارَ ٱلۡأٓخِرَةَ فَإِنَّ ٱللَّهَ أَعَدَّ لِلۡمُحۡسِنَٰتِ مِنكُنَّ أَجۡرًا عَظِيمٗا ۝٢٩

( ఖుర్ఆన్, ' అహ్జాబ్ ' : 28 - 29 )

**తర్జుమా :** **" ఓ ప్రవక్తా ! మీ భార్యలతో ఇలా పలకండి: ' ఒకవేళ మీరు ప్రాపంచిక జీవితాన్ని మరియు దాని సౌందర్యాన్ని కోరుతున్న పక్షంలో రండి, నేను మీకు కొంత సంపదను ఇచ్చి మిమ్మల్ని మంచి పద్ధతిలో సాగనంపుతాను. ఒకవేళ మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను మరియు పరలోకాన్ని కోరుతున్న పక్షంలో (వినండి) అల్లాహ్ మీలో మంచి నడవడికను కలిగియున్నవారి కొరకు గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధం చేసి ఉంచాడు "**

దైవప్రవక్త (స) సతీమణులు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్త (స)కు మరియు పరలోకానికి ప్రాధాన్యతనిచ్చారు. వారు ప్రాపంచిక జీవితాన్ని, దాని అందచందాలను మరియు దాని సంపదను, వస్తుసామగ్రిని విసర్జించారు. ఆ ఎంపిక సత్యమయినది. దానికి సంబంధించిన ఆధార ప్రమాణమేమిటంటే సత్యమైన విశ్వాసం మరియు దైవభీతి (తఖ్వా) తప్ప దైవప్రవక్త (స) తో పాటు ఉండే విషయంలో మరియు ఆయనతో పాటు కఠినమయిన జీవితాన్ని గడపడం పట్ల సహనం వహించే విషయంలో ప్రోత్సహించేది ఏదీ లేదు. అలాగే ఈ ఎంపిక మరియు ప్రాధాన్యత అనేది అల్లాహ్ తరపున స్వీకరించబడిన దైవభీతిపై నిలిచి ఉంది. ఈ కారణంగానే మహోన్నతుడయిన అల్లాహ్ వారికి గౌరవాన్ని ప్రసాదించాడు. అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు:

لَّا يَحِلُّ لَكَ ٱلنِّسَآءُ مِنۢ بَعۡدُ وَلَآ أَن تَبَدَّلَ بِهِنَّ مِنۡ أَزۡوَٰجٖ وَلَوۡ أَعۡجَبَكَ حُسۡنُهُنَّ إِلَّا مَا مَلَكَتۡ يَمِينُكَۗ وَكَانَ ٱللَّهُ عَلَىٰ كُلِّ شَيۡءٖ رَّقِيبٗا ۝٥٢

( ఖుర్ఆన్, ' అహ్జాబ్ ' : 52 )

**తర్జుమా :** **" వీరు తప్ప ఇతర మహిళలు మీ కొరకు ధర్మసమ్మతం కాదు. అలాగే ఈ సతీమణుల స్థానంలో ఇతర మహిళలను సతీమణులుగా చేసుకోవడమూ సరికాదు, మీకు వారి అందం నచ్చినప్పటికీ, మీ బానిస అయిన స్త్రీ తప్ప. అల్లాహ్ అన్నింటినీ పర్యవేక్షించేవాడు "**

ఈ గౌరవం రెండు రకాలుగా వారికి ప్రాప్తమయి ఉంది. అవి క్రింద పేర్కొనబడుతున్నాయి:

( 1 ) అల్లాహ్ తన ప్రవక్త అయిన హజ్రత్ ముహమ్మద్ (స) ను ప్రస్తుతం ఆయన (స) కలిగియున్న సతీమణులను తప్ప మరెవరినయినా వివాహం చేసుకోవడాన్ని నిషేధించాడు.

( 2 ) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) వారిలో ఎవరికయినా ఆవిడకు బదులు మరెవరినయినా వివాహం చేసుకునే ఉద్దేశ్యంతో తలాఖ్ (విడాకులు) ఇవ్వడాన్ని అల్లాహ్ వారించాడు.

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సతీమణులు శాశ్వతంగా, కేవలం ఇహలోకంలోనే కాకుండా పరలోకంలోనూ ఆయన (స) సతీమణులుగానే ఉండిపోవాలనేదే దీని లక్ష్యం. ఈ కారణంగానే విశ్వాసులను దైవప్రవక్త (స) సతీమణులను వివాహం చేసుకోకుండా వారించడం జరిగింది. అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు :

وَمَا كَانَ
لَكُمْ أَن تُؤْذُوا۟ رَسُولَ ٱللَّهِ وَلَآ أَن تَنكِحُوٓا۟ أَزْوَٰجَهُۥ مِنۢ بَعْدِهِۦٓ أَبَدًا ۚ إِنَّ
ذَٰلِكُمْ كَانَ عِندَ ٱللَّهِ عَظِيمًا ﴿٥٣﴾ ( ఖుర్ఆన్, ' అహ్జాబ్ ' : 53 )

**తర్జుమా :** " దైవప్రవక్తకు కష్టం కలిగించడం మీ కొరకు ధర్మసమ్మతం కాదు. అలాగే ఆయన తర్వాత ఆయన భార్యలను ఎప్పుడయినా వివాహం చేసుకోవడమూ మీ కొరకు ధర్మసమ్మతం కాదు. ఇది అల్లాహ్ దృష్టిలో చాలా పెద్ద (పాపంతో కూడిన) విషయం "

మరియు వారిని విశ్వాసులందరి మాతృమూర్తులుగా పేర్కొనడం జరిగింది.

اَلنَّبِيُّ اَوْلٰى بِالْمُؤْمِنِيْنَ مِنْ اَنْفُسِهِمْ وَاَزْوَاجُهٗۤ اُمَّهٰتُهُمْ ؕ وَاُولُوا الْاَرْحَامِ بَعْضُهُمْ اَوْلٰى
بِبَعْضٍ فِيْ كِتٰبِ اللّٰهِ مِنَ الْمُؤْمِنِيْنَ وَالْمُهٰجِرِيْنَ اِلَّاۤ اَنْ تَفْعَلُوْۤا اِلٰۤى اَوْلِيٰٓئِكُمْ مَّعْرُوْفًا ؕ
كَانَ ذٰلِكَ فِي الْكِتٰبِ مَسْطُوْرًا ۝

( ఖుర్ఆన్, ' అహ్జాబ్ ' : 6 )

**తర్జుమా :** " దైవప్రవక్త విశ్వాసులతో స్వయంగా వారి ప్రాణాల కంటే ఎక్కువగా సంబంధాన్ని కలిగియున్నారు మరియు ఆయన సతీమణులు వారి తల్లులు మరియు అల్లాహ్ గ్రంథం

ప్రకారం ఇతర విశ్వాసులు మరియు వలస వచ్చినవారితో (ముహాజిరీన్) పోలిస్తే రక్తసంబంధీకులు (బంధువులు) ఒకరిపై మరొకరు ఎక్కువ హక్కులను కలిగి ఉంటారు. అయితే మీ సహచరులకు మీరు ఏదయినా మేలు చేయదలిస్తే చేయవచ్చు. ఈ ఆజ్ఞ దైవగ్రంథంలో వ్రాయబడి ఉంది''

ప్రతి బుద్ధిమంతుడూ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సతీమణుల (రజి) మహోన్నత స్థాయి విషయంలో అవతరించబడిన ఈ ఖుర్ఆన్ వాక్యాలను చక్కగా పరిశీలించవలసిన ఆవశ్యకత ఉంది.

# ఎక్కువమంది సతీమణులను దైవప్రవక్త (స) కలిగియుండడం వెనుక గల యుక్తి

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) జీవితం విశ్వాసుల కొరకు ఆదర్శనీయ నమూనా. ఈ విషయమే ఖుర్ఆన్‌లో అల్లాహ్‌చే ఈ విధంగా పేర్కొనబడింది:

لَقَدْ كَانَ لَكُمْ فِي رَسُولِ اللَّهِ أُسْوَةٌ حَسَنَةٌ

لِمَنْ كَانَ يَرْجُو اللَّهَ وَالْيَوْمَ الْآخِرَ وَذَكَرَ اللَّهَ كَثِيرًا ﴿٢١﴾

( ఖుర్ఆన్, ' అహ్జాబ్ ' : 21 )

**తర్జుమా :** **" నిశ్చయంగా అల్లాహ్ యొక్క ప్రవక్తలో మీ కొరకు అత్యుత్తమ ఆదర్శముంది. అల్లాహ్‌ను, అంతిమదినాన్ని నమ్మి అత్యధికంగా అల్లాహ్‌ను స్మరించే ప్రతి వ్యక్తి కొరకు.**

అలాగే దైవప్రవక్త (స) ఆచరణలు ఇస్లామీయ ధర్మశాస్త్రం యొక్క ప్రధాన మూలాలలో చేరియున్నాయి.

❁ ఏవిధంగానయితే దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) యొక్క వాక్కులు ధర్మశాస్త్రంలో భాగమో అదేవిధంగా ఆయన (అ) ఆచరణలు సైతం ధర్మశాస్త్రంలో భాగమే. ఈ కారణంగానే దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఇంటిలో ఆయన (స) ఆచరణలను మరియు దైనందిన జీవిత వ్యవహార సరళి గురించి ఉల్లేఖించి అనుచర సమాజం వరకు చేరవేయగలిగే వ్యక్తులు ఉండడం ఆవశ్యకం. ఇదే ఆయన (స) ఎక్కువమంది సతీమణులను కలిగియుండడం వెనుక గల ప్రధానమైన యుక్తి. తద్వారా దైవప్రవక్త (స) సతీమణులు సామాజిక, వైవాహిక మరియు మహిళలకు సంబంధించిన ఆదేశాలను తమ కాలానికి చెందిన విశ్వాసులయిన మహిళలకు చేరవేసేందుకు అవకాశముంటుంది. వారి తర్వాత ప్రళయదినం వరకు ఆ ఆజ్ఞలు ఉల్లేఖించబడుతూ ఉండేందుకు అవకాశముంటుంది. ఆ విధంగా ఆ ఆజ్ఞలు వారి కొరకు మరియు ప్రళయదినం వరకు ప్రభవించే ముస్లిం మహిళలందరి కొరకు మార్గదర్శకంగా ఉంటాయి.

123 □□□□□□ copy.indd 19 1/20/19 4:28 PM

❁ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తర్ఫీదు మరియు శిక్షణ ద్వారా ఆయన (స) సతీమణులు ప్రతి యుగానికి చెందిన విశ్వాసులయిన మహిళల కొరకు అత్యుత్తమ నమూనాలుగా రూపొందాలి. అల్లాహ్ యొక్క అనుగ్రహం మరియు మేలు ద్వారా ఈ ఉద్దేశ్యం నెరవేరింది. విశ్వాసుల మాతృమూర్తులు (దైవప్రవక్త (స) సతీమణులు) విశ్వసించిన ప్రతి మహిళ కొరకు అత్యుత్తమ నమూనాలు. ఇది కూడా దైవప్రవక్త (స) ఎక్కువమంది సతీమణులను కలిగియుండడం వెనుక గల యుక్తులలో ఒకటి. విశ్వాసుల మాతృమూర్తులలో హజ్రత్ ఆయిషహ్ (రజి) ఒకరు. ఆవిడ (రజి) దైవప్రవక్త (స) నుంచి హదీసును ఉల్లేఖించేవారందరిలోకెల్లా అత్తుత్తమ స్థాయిని కలిగియున్నారు.

❁ ఇస్లాం ప్రారంభ కాలంలో అరబ్బు తెగలతో మరియు కుటుంబాలతో పటిష్ఠమైన సంబంధాలను ఏర్పరచుకోవలసిన ఆవశ్యకత ఉండినది, తద్వారా ఇస్లామీయ ధర్మసందేశ ప్రచార కార్యంలో సౌలభ్యం కలిగేందుకు. ఉదాహరణకు దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) హజ్రత్ జువైరియహ్ (రజి) ను వివాహం చేసుకున్నారు. ఆ వివాహం ముస్తలఖ్ అనే తెగకు చెందినవారందరూ ఇస్లాంను స్వీకరించేందుకు కారణభూతమయింది.

❁ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తమ సహచరులతో సంబంధాలను దృఢతరం గావించుకునేందుకు, వాటిని పెంపొందించుకునేందుకు మరియు వారికి గౌరవాన్ని కలుగజేసేందుకు సైతం ఎక్కువమంది సతీమణులను కలిగియుండవలసిన ఆవశ్యకత ఉండినది. ఉదాహరణకు దైవప్రవక్త (స) హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) కుమార్తె అయిన హజ్రత్ ఆయిషహ్ (రజి) ను మరియు హజ్రత్ ఉమర్ (రజి) కుమార్తె అయిన హఫ్సహ్ (రజి) ను వివాహం చేసుకున్నారు. అదేవిధంగా ఆయన (స) హజ్రత్ ఉస్మాన్ (రజి) ను మరియు హజ్రత్ అలీ (రజి) ను తమ అల్లుళ్ళుగా చేసుకొని వారి గౌరవాన్ని పెంపొందింపజేశారు.

❁ కొంతమంది మహిళలను దైవప్రవక్త (స) వివాహం చేసుకోవడం వెనుక గల ఉద్దేశ్యం ఒకానొక ఇస్లామీయ ధర్మశాస్త్రీయ నియమం గురించి తెలియజేయడమే. ఉదాహరణకు హజ్రత్ జైనబ్ బిన్తె జహష్ (రజి) ను వివాహం చేసుకోవడం వెనుక గల ఉద్దేశ్యం పెంపుడు కుమారునికి సంబంధించి అజ్ఞానకాలపు ఆదేశాలను, అజ్ఞానపు దురాచారాలను తప్పయినవిగా నిర్ధారించడమే.

దైవప్రవక్త (స) కొంతమంది మహిళలను వారి ప్రత్యేక పరిస్థితుల కారణంగా కూడా

123 ______ copy.indd 20 1/20/19 4:28 PM

వివాహం చేసుకోవడం జరిగింది. ఆ మహిళలు అప్పుడు సామాజిక ఇబ్బందులకు గురయి ఉన్నారు. ఉదాహరణకు హజ్రత్ సౌదహ్ బిన్తె జమ్అహ్ (రజి) ను దైవప్రవక్త (స) వివాహం చేసుకున్నారు. ఆవిడ (రజి) భర్త మరణించారు. అదేవిధంగా దైవప్రవక్త (స) హజ్రత్ ఉమ్మె సల్మహ్ (రజి) ను వివాహం చేసుకున్నారు. ఆవిడ (రజి) భర్త కూడా ఒకానొక యుద్ధంలో వీరమరణం పొందారు. ఆవిడ (రజి) వద్ద ఆ సమయంలో అనాథలయిన పిల్లలు ఉన్నారు. సయ్యిదహ్ హజ్రత్ ఉమ్మె హబీబహ్ (రజి) భర్త అబీసీనియాలో ఇస్లాం ధర్మం నుంచి మరలిపోయి అక్కడే నివాసమేర్పరచుకున్నప్పుడు దైవప్రవక్త (స) ఆవిడను వివాహం చేసుకున్నారు. వీరందరినీ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) వివాహం చేసుకోవడం వెనుక గల ఉద్దేశ్యం వారి పట్ల శ్రేయోభిలాషతో వ్యవహరించడమే.

ప్రాచ్యవిద్యా పండితులు మరియు వారి మద్దతుదారుల ఉవాచ ప్రకారం ఒకవేళ ఈ వివాహాల వెనుక గల ఉద్దేశ్యం తన మనోవాంఛల పరిపూర్తియే అయి ఉండిన పక్షంలో దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) 25 సంవత్సరాల పరిపూర్ణ యవ్వనావస్థలో ఉన్నప్పుడు తమ కంటే వయస్సులో 15 సంవత్సరాలు పెద్ద అయిన హజ్రత్ ఖదీజహ్ (రజి) ను వివాహం చేసుకుని ఉండేవారే కాదు. అలాగే ఆయన (స) కన్యలయిన లేదా తక్కువ వయస్సును కలిగియుండిన అమ్మాయిలను వివాహం చేసుకుని ఉండేవారు. కానీ దైవప్రవక్త (స) సతీమణులలో కేవలం హజ్రత్ ఆయిషహ్ (రజి) తప్ప మిగిలినవారందరూ విడాకులు పొందినవారు లేదా వైధవ్యం పొందినవారు లేదా వైధవ్యం పొందడంతో పాటు సంతానాన్నీ కలిగియుండినవారు. దీనినిబట్టి దైవప్రవక్త (స) తమ మనోవాంఛల పరిపూర్తి నిమిత్తం ఈ వివాహాలను ఎంతమాత్రం చేసుకోలేదనే విషయం స్పష్టంగా విదితమవుతుంది.

# విశ్వాసుల మాతృమూర్తుల సర్వసామాన్య విశిష్టతలు

**( 1 )** అల్లాహ్ తన ప్రవక్త అయిన హజ్రత్ ముహమ్మద్ (స) కుటుంబీకులను మాలిన్యాల నుంచి, షిర్క్ (దేవునికి సాటికల్పించడం) నుంచి, షైతాన్ నుంచి, చెడ్డ పనుల నుంచి మరియు దుర్గుణాల నుంచి పవిత్రులుగా ఉన్నట్లుగా నిర్ధారించాడు. దైవప్రవక్త (స) సతీమణులు సైతం దైవప్రవక్త (స) కుటుంబీకులలోనే చేరియున్నారు. అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఈ విధంగా పేర్కొన్నాడు:

يَٰنِسَآءَ
ٱلنَّبِيِّ لَسۡتُنَّ كَأَحَدٖ مِّنَ ٱلنِّسَآءِ إِنِ ٱتَّقَيۡتُنَّۚ فَلَا تَخۡضَعۡنَ بِٱلۡقَوۡلِ فَيَطۡمَعَ
ٱلَّذِي فِي قَلۡبِهِۦ مَرَضٞ وَقُلۡنَ قَوۡلٗا مَّعۡرُوفٗا ﴿٣٢﴾ وَقَرۡنَ فِي بُيُوتِكُنَّ وَلَا
تَبَرَّجۡنَ تَبَرُّجَ ٱلۡجَٰهِلِيَّةِ ٱلۡأُولَىٰۖ وَأَقِمۡنَ ٱلصَّلَوٰةَ وَءَاتِينَ ٱلزَّكَوٰةَ وَأَطِعۡنَ
ٱللَّهَ وَرَسُولَهُۥٓۚ إِنَّمَا يُرِيدُ ٱللَّهُ لِيُذۡهِبَ عَنكُمُ ٱلرِّجۡسَ أَهۡلَ ٱلۡبَيۡتِ
وَيُطَهِّرَكُمۡ تَطۡهِيرٗا ﴿٣٣﴾ وَٱذۡكُرۡنَ مَا يُتۡلَىٰ فِي بُيُوتِكُنَّ مِنۡ ءَايَٰتِ ٱللَّهِ
وَٱلۡحِكۡمَةِۚ إِنَّ ٱللَّهَ كَانَ لَطِيفًا خَبِيرًا ﴿٣٤﴾ ( ఖుర్ఆన్, 'అహ్జాబ్' : 32-34 )

**తర్జుమా :** " ఓ ప్రవక్త భార్యలారా ! మీరు సాధారణ స్త్రీలలో ఎవరి వంటి వారూ కారు. ఒకవేళ మీరు దైవభీతిని కలిగి ఉన్న పక్షంలో మెత్తగా మాట్లాడకండి. ఎందుకంటే తన హృదయంలో రోగమున్న వ్యక్తి మోహించే అవకాశముంది. అలాగే మీరు మంచిగా మాట్లాడండి. మీరు మీ ఇళ్ళలోనే స్థిరంగా ఉండండి. పూర్వపు అజ్ఞానకాలంలో వలె అలంకరణను ప్రదర్శిస్తూ తిరగకండి. నమాజ్‌ను స్థాపించండి మరియు జకాత్ ఇవ్వండి, అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపండి. ఓ దైవప్రవక్త కుటుంబీకులారా ! నిస్సందేహంగా అల్లాహ్ మీ నుంచి మాలిన్యాన్ని తొలగించాలని మరియు మిమ్మల్ని పరిశుద్ధపరచాలని కోరుకుంటున్నాడు. మీ ఇళ్ళలో పఠించబడే అల్లాహ్ వాక్యాలను మరియు వివేకంలో కూడిన విషయాలను గుర్తుంచుకోండి. నిస్సందేహంగా అల్లాహ్ అత్యంత సూక్ష్మద్రష్ట మరియు అన్నీ తెలిసినవాడు"

ఈ వాక్యాలను వీటికి ముందరి వాక్యాలతో గల సంబంధాన్ని, నేపథ్యాన్ని పరిశీలించినప్పుడు పరిశుద్ధపరచడానికి సంబంధించిన వాక్యం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సతీమణులకు సైతం వర్తిస్తుందనే విషయం విదితమవుతుంది. ఈ వాక్యాలు వారి విషయంలోనే అవతరించినప్పుడు అలా ఎందుకు వర్తించదు? తప్పక వర్తిస్తుంది.

( 2 ) విశ్వాసుల మాతృమూర్తుల స్థాయిని దైవప్రవక్త (స) సతీమణులు కలిగియున్నారు. ఎందుకంటే అల్లాహ్ వారికి గౌరవాన్ని ప్రసాదించడంతో పాటు విశ్వాసులు వారిని వివాహమాడటాన్ని నిషేధించి వారిని విశ్వాసులకు మాతృమూర్తులుగా చేశాడు. వారు (దైవప్రవక్త (స) సతీమణులు) దైవప్రవక్త (స) సహచర్య భాగ్యాన్ని పొందడమనేది ఈ గౌరవంతో పాటు మరొక గౌరవం.

ٱلنَّبِىُّ أَوْلَىٰ بِٱلْمُؤْمِنِينَ مِنْ أَنفُسِهِمْ ۖ وَأَزْوَٰجُهُۥٓ أُمَّهَٰتُهُمْ ۗ

( ఖుర్ఆన్, 'అహ్జాబ్' : 6 )

**తర్జుమా : " దైవప్రవక్త విశ్వాసులతో స్వయంగా వారి ప్రాణాల కంటే ఎక్కువగా సంబంధాన్ని కలిగియున్నారు మరియు ఆయన సతీమణులు వారి తల్లులు "**

( 3 ) ప్రపంచాన్ని మరియు దాని అందచందాలను విడచిపెట్టి విశ్వాసుల మాతృమూర్తులు (దైవప్రవక్త (స) సతీమణులు) అల్లాహ్‌ను ఆయన ప్రవక్త (స)ను మరియు పరలోకాన్ని ఎంపిక చేసుకున్నారు. దానికి బదులుగా అల్లాహ్ వారి కొరకు తన వద్ద ఎంతో గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధం చేసి ఉంచాడు.

يَٰٓأَيُّهَا ٱلنَّبِىُّ قُل لِّأَزْوَٰجِكَ إِن كُنتُنَّ تُرِدْنَ ٱلْحَيَوٰةَ ٱلدُّنْيَا وَزِينَتَهَا فَتَعَالَيْنَ أُمَتِّعْكُنَّ وَأُسَرِّحْكُنَّ سَرَاحًا جَمِيلًا ﴿٢٨﴾ وَإِن كُنتُنَّ تُرِدْنَ ٱللَّهَ وَرَسُولَهُۥ وَٱلدَّارَ ٱلْءَاخِرَةَ فَإِنَّ ٱللَّهَ أَعَدَّ لِلْمُحْسِنَٰتِ مِنكُنَّ أَجْرًا عَظِيمًا ﴿٢٩﴾

( ఖుర్ఆన్, ' అహ్జాబ్ ' : 28 - 29 )

**తర్జుమా : " ఓ ప్రవక్తా ! మీ భార్యలతో ఇలా పలకండి: ' ఒకవేళ మీరు ప్రాపంచిక జీవితాన్ని**

**మరియు దాని సౌందర్యాన్ని కోరుతున్న పక్షంలో రండి, నేను మీకు కొంత సంపదను ఇచ్చి మిమ్మల్ని మంచి పద్ధతిలో సాగనంపుతాను. ఒకవేళ మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను మరియు పరలోకాన్ని కోరుతున్న పక్షంలో (వినండి) అల్లాహ్ మీలో మంచి నడవడికను కలిగియున్నవారి కొరకు గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధం చేసి ఉంచాడు "**

ఈ విశ్వాసుల మాతృమూర్తులు (దైవప్రవక్త (స) సతీమణులు) అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్త (స) ను ఎంచుకున్నారు. ఈ కారణంగానే దైవప్రవక్త (స) వారికి విడాకులివ్వలేదు.

( 4 ) వారికి (దైవప్రవక్త (స) సతీమణులకు) విధేయత మరియు సదాచరణకు గాను రెట్టింపు పుణ్యఫలం లభిస్తుంది. అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు:

وَمَن يَقْنُتْ مِنكُنَّ لِلَّهِ وَرَسُولِهِۦ
وَتَعْمَلْ صَٰلِحًا نُّؤْتِهَآ أَجْرَهَا مَرَّتَيْنِ وَأَعْتَدْنَا لَهَا رِزْقًا كَرِيمًا ﴿٣١﴾

( ఖుర్ఆన్, 'అహ్‌జాబ్' : 31 )

***తర్జుమా :*** **" మీలో ఎవరయితే అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపుతారో మరియు మంచి పనులు చేస్తారో ఆమెకు రెట్టింపు ప్రతిఫలాన్ని మేము ప్రసాదిస్తాము. అలాగే మేము ఆమె కొరకు గౌరవప్రదమైన ఉపాధిని సిద్ధం చేసి ఉంచాము "**

( 5 ) మంచితనం. గౌరవం మరియు ఉన్నత స్థాయి విషయంలో విశ్వాసుల మాతృమూర్తులు (దైవప్రవక్త (స) సతీమణులు) ఇతర మహిళల వంటివారు కారు. అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు:

يَٰنِسَآءَ
ٱلنَّبِيِّ لَسْتُنَّ كَأَحَدٍ مِّنَ ٱلنِّسَآءِ إِنِ ٱتَّقَيْتُنَّ فَلَا تَخْضَعْنَ بِٱلْقَوْلِ فَيَطْمَعَ
ٱلَّذِى فِى قَلْبِهِۦ مَرَضٌ وَقُلْنَ قَوْلًا مَّعْرُوفًا ﴿٣٢﴾ ( ఖుర్ఆన్, 'అహ్‌జాబ్' : 32 )

***తర్జుమా :*** **" ఓ ప్రవక్త భార్యలారా ! మీరు సాధారణ స్త్రీలలో ఎవరి వంటి వారూ కారు. ఒకవేళ మీరు దైవభీతిని కలిగి ఉన్న పక్షంలో మెత్తగా మాట్లాడకండి. ఎందుకంటే తన**

**హృదయంలో రోగమున్న వ్యక్తి మోహించే అవకాశముంది. అలాగే మీరు మంచిగా మాట్లాడండి. "**

( 6 ) అల్లాహ్ విశ్వాసుల మాతృమూర్తులకు (దైవప్రవక్త (స) సతీమణులకు) వారి ఇళ్ళలో ఖుర్ఆన్ పఠించబడే కారణంగా మరియు వివేకంతో కూడిన విషయాల అవతరణ కారణంగా గౌరవాన్ని ప్రసాదించాడు. అది వారి మహత్వపు వైభవానికి మరియు అత్యున్నత స్థాయికి తార్కాణం.

وَٱذْكُرْنَ مَا يُتْلَىٰ فِى بُيُوتِكُنَّ مِنْ ءَايَـٰتِ ٱللَّهِ وَٱلْحِكْمَةِ ۚ إِنَّ ٱللَّهَ كَانَ لَطِيفًا خَبِيرًا ﴿٣٤﴾ ( ఖుర్ఆన్, 'అహ్జాబ్' : 34 )

**తర్జుమా :** **" మీ ఇళ్ళలో పఠించబడే అల్లాహ్ వాక్యాలను మరియు వివేకంలో కూడిన విషయాలను గుర్తుంచుకోండి. నిస్సందేహంగా అల్లాహ్ అత్యంత సూక్ష్మద్రష్ట మరియు అన్నీ తెలిసినవాడు"**

( 7 ) విశ్వాసుల మాతృమూర్తులకు (దైవప్రవక్త (స) సతీమణులకు) ఇహలోకంలోనూ, పరలోకంలోనూ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సతీమణులుగా కొనసాగే గౌరవం ప్రాప్తమయింది.

# విశ్వాసుల మాతృమూర్తుల ప్రత్యేకతలు

**(1) ఖదీజహ్ బిన్తె ఖువైలిద్** బిన్ అసద్ బిన్ అబ్దుల్ ఉజ్జా బిన్ ఖుసై. ఖుసై దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తాతగారి ముత్తాత. దైవప్రవక్త (స) సతీమణులలో హజ్రత్ ఖదీజహ్ (రజి) తమ తండ్రి తరఫు నుంచి దైవప్రవక్త (స) తో పాటు వంశపరంపరలో అత్యంత సమీప బంధుత్వాన్ని కలిగియున్నవారిలో రెండవవారు. ఖుసై సంతానంలో దైవప్రవక్త (స) కేవలం ఆవిడను కాకుండా కేవలం ఉమ్మె హబీబహ్ బిన్తె అబూ సుఫ్యాన్ (రజి) ను మాత్రమే వివాహమాడారు. (1)

హజ్రత్ ఖదీజహ్ (రజి) వంశం రీత్యా ఖురైష్ వంశానికి చెందిన మధ్యస్థ కుటుంబానికి చెందినవారిగా పరిగణించబడతారు. ఆవిడ ఎంతో గౌరవనీయ మహిళ మరియు ధనవంతురాలయిన మహిళ. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) వయస్సు 25 సంవత్సరాలకు చేరుకున్నప్పుడు ఆయన (స) హజ్రత్ ఖదీజహ్ (రజి) ను వివాహం చేసుకున్నారు. ఆయన (స) కంటే ముందు ఆవిడ వివాహం హాలహ్ బిన్ నబాష్ బిన్ జరారహ్ తమీమీతో జరిగింది. ఆయన చనిపోయిన తర్వాత దైవప్రవక్త (స) ఆవిడను వివాహం చేసుకున్నారు.

హజ్రత్ ఖదీజహ్ (రజి) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వసించారు మరియు ధర్మసందేశ ప్రచార కార్యకలాపాలలో ఆయనకు సహకరించారు. ఈ కారణంగానే దైవప్రవక్త (స) మహిళలందరిలోకెల్లా ఆవిడకు విశేష ప్రాధాన్యమిచ్చేవారు. (2). ఇబ్రాహీమ్ తప్ప దైవప్రవక్త (స) సంతానంలో మిగిలినవారందరూ హజ్రత్ ఖదీజహ్ (రజి) కడుపునే

---

**అథఃసూచికలు**

(1) ఉమ్మె హబీబహ్ వంశపరంపర దైవప్రవక్త (స) తో అబ్దె మునాఫ్ బిన్ ఖుసై తో పాటు కలుస్తుంది. అలాగే హజ్రత్ ఖదీజహ్ (రజి) వంశం సైతం ఖుసైతో కలుస్తుంది. అయితే దైవప్రవక్త (స) యొక్క మిగిలిన సతీమణుల వంశం ఖుసై తర్వాత ముర్రహ్, కఅబ్, లువై, ఖుజైమహ్ మరియు మజర్ లతో కలుస్తుంది.

(2) అనగా తమ కాలానికి చెందిన మహిళలందరిపై ఆవిడకు ప్రాధాన్యమిచ్చేవారు. ఎందుకంటే ఆవిడ (రజి) ప్రపంచంలోని మహిళలందరికీ నాయకురాళ్ళయిన నలుగురు మహిళలలో ఒకరు.

( మిగిలినభాగం తరువాతి పేజీలో )

పుట్టారు. ఇబ్రాహీమ్ హజ్రత్ మారియహ్ (రజి) కడుపున పుట్టారు. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) హజ్రత్ ఖదీజహ్ (రజి) ఉండగా మరొక మహిళను వివాహం చేసుకోలేదు. హిజ్రత్‌కు మూడు సంవత్సరాల ముందు ఆవిడ (రజి) మరణించినప్పుడు దైవప్రవక్త (స) మరొక వివాహం చేసుకున్నారు.

హజ్రత్ ఖదీజహ్ (రజి) యొక్క విశిష్టతలు, ప్రత్యేకతలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని క్రింద పేర్కొనబడుతున్నాయి:

**( 1 )** ఆవిడ (రజి) అందరికంటే ముందుగా ఇస్లాంను స్వీకరించినవారిలో ఒకరుగా పరిగణించబడతారు. ఆవిడ (రజి) అల్లాహ్ యొక్క వాణి (వహీ)ని అందరికంటే ముందుగా విశ్వసించారు. ఆవిడకు అందుకు గాను పుణ్యఫలం లభిస్తుంది. అలాగే ఆవిడ (రజి) తర్వాత విశ్వసించే ప్రతి వ్యక్తికి చెందిన పుణ్యఫలమూ ఆవిడకు లభిస్తుంది. (3)

**( 2 )** ఆవిడ (రజి) ఉండగా దైవప్రవక్త (స) మరొక వివాహం చేసుకోలేదు. ఆవిడ (రజి)

---

**<u>అథఃసూచికలు</u>**

( 2 వ అథఃసూచిక తరువాయి భాగం )

ఆ నలుగురు మహిళలు : ఫిర్ఔన్ భార్య అయిన ఆసియహ్ బిన్తె మజాహిమ్, మర్యమ్ బిన్తె ఇమ్రాన్, ఖదీజహ్ (రజి) మరియు ఫాతిమహ్ (రజి).

**(3)** ఎందుకంటే ఆవిడ (రజి) మహిళలందరిలోకెల్లా మొట్టమొదట ఇస్లాంను స్వీకరించినవారు. ఏ వ్యక్తయితే ప్రపంచంలో ఏదయినా ఉత్తమ విధానాన్ని వాడుకలోకి తీసుకువస్తాడో (లేదా 'తీసుకువస్తుందో') అతడికి (లేదా 'ఆమెకు') అందుకు గాను ప్రతిఫలం లభిస్తుంది. అలాగే దాని ప్రకారం ఆచరించే వ్యక్తులకు లభించే పుణ్యఫలం సైతం లభిస్తుంది. మంచి వైపుకు మార్గనిర్దేశనం గావించే వ్యక్తికి తదనుగుణంగా ఆచరించే వ్యక్తికి లభించే పుణ్యఫలంతో సమానంగా పుణ్యఫలం లభిస్తుంది. అలాగే ఏ వ్యక్తయితే సన్మార్గం వైపుకు ఎవరినయినా ఆహ్వానిస్తాడో అతడిని అనుసరించేవారికి లభించే పుణ్యఫలంతో సమానమైన పుణ్యఫలం అతడికి సైతం లభిస్తుంది. అయితే వారి పుణ్యఫలం ఎంతమాత్రం తగ్గించబడదు. ఈ అంశానికి సంబంధించిన వివరాల కొరకు ఈ క్రింది పుస్తకాలను అధ్యయనం చేయగలరు:

ఫత్‌హుల్ బారీ, బాబ్ ఫజాయిలె ఖదీజహ్, నహాయతుల్ ఈజాజ్ ఫీ సీరహ్ సాకినుల్ హిజాజ్ లిత్తహ్‌తావీ - షరహ్ ముస్లిమ్ అన్ నవవీ

దైవప్రవక్త (స) యొక్క వైవాహిక జీవితంలోని 38 సంవత్సరాలలో 25 సంవత్సరాల వరకు ఆయన (స) వైవాహిక బంధంలోనే ఒంటరిగా కొనసాగారు. అదేవిధంగా దైవప్రవక్త (స) యొక్క వైవాహిక జీవితకాలాన్ని మూడు వంతులు చేస్తే అందులో రెండు వంతుల వైవాహిక జీవితకాలాన్ని దైవప్రవక్త (స) ఆవిడతోనే గడిపారు.

**( 3 )** ఆవిడ పట్ల దైవప్రవక్త (స) ప్రేమను కలిగియుండిన ప్రేమ అల్లాహ్ యొక్క కానుక (4)

**( 4 )** దైవప్రవక్త (స) తరచుగా ఆవిడ (రజి) గురించి ప్రస్తావించేవారు. ఆవిడ (రజి) మంచి గురించి ఆయన (స) ప్రస్తావించేవారు, ఆవిడను ప్రశంసించేవారు మరియు ఆవిడ పట్ల తాను కలిగియుండిన ప్రేమపూర్వక సంబంధాలను గురించి పేర్కొనేవారు.

హజ్రత్ ఆయిషహ్ (రజి) ఈ విధంగా పేర్కొన్నారు: " నాకు దైవప్రవక్త (స) యొక్క సతీమణులలో హజ్రత్ ఖదీజహ్ (రజి) పట్ల కలిగినంత రోషం మరే ఇతర సతీమణి పట్లా కలుగలేదు. ఎందుకంటే ఆయన (స) ఆవిడ (రజి) గురించి తరచుగా ప్రస్తావిస్తూ ఉండేవారు. వాస్తవానికి నేను ఆవిడను ఎన్నడూ చూడలేదు. (5)

**( 5 )** ఆవిడ (రజి) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) అనుచర సమాజానికి చెందిన మహిళలందరిలోకెల్లా ఉత్తమురాలయిన మహిళ.

ఇమామ్ బుఖారీ (ర) హజ్రత్ అలీ (రజి) ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించారు: " నేను దైవప్రవక్త (స)ను ఈ విధంగా పలుకుతూ ఉండగా విన్నాను: "అత్యుత్తమ మహిళ మర్యమ్ . అలాగే అత్తుత్తమ మహిళ ఖదీజహ్''. (6)

---

## అథఃసూచికలు

(4 ) సహీహ్ ముస్లిమ్ : కితాబ్ ఫజాయిలుస్సహాబహ్, హదీస్ నెంబర్ : 2435. ఆ హదీసులోని పదాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి:

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఈ విధంగా పేర్కొన్నారు: " నాకు ఆవిడ పట్ల ప్రేమ కానుకగా ప్రసాదించబడింది.'' ఏవిధంగా అల్లాహ్ తరఫు నుంచి హజ్రత్ ఖదీజహ్ (రజి) పట్ల ప్రేమ కానుకగా దైవప్రవక్త (స)కు ప్రసాదించబడినదో పరిశీలించదగిన అంశం.

(5) సహీహ్ ముస్లిమ్ : కితాబె ఫజాయిలుస్సహాబహ్ : హదీస్ నెంబర్ : 2435

**( 6 )** అల్లాహ్ తరఫున సలామ్‌ను ఆవిడ (రజి) పొందారు. అలాగే స్వర్గలోకంలో ఒక ముత్యపు గృహాన్ని పొందడానికి సంబంధించిన శుభవార్తను విన్నారు. ఆ గృహంలో ఎటువంటి అల్లరి గానీ, అరుపులకు గానీ ఆస్కారం లేదు. అలాగే ఎటువంటి అలసటకూ ఆస్కారం లేదు.

ఇమామ్ బుఖారీ మరియు ఇమామ్ ముస్లిమ్ లు హజ్రత్ అబూహురైరహ్ (రజి) ద్వారా ఆయన ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఈ విధంగా ఉల్లేఖించారు: దైవదూత అయిన హజ్రత్ జిబ్రఈల్ (అ) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) వద్దకు వచ్చి ఈ విధంగా పలికారు: " ఓ దైవప్రవక్తా (స)! చూడండి. ఖదీజహ్ వస్తున్నారు. ఆవిడతో పాటు కూరతో కూడిన ఒక పాత్ర ఉంది. ఆవిడ మీ వద్దకు వచ్చినప్పుడు ఆవిడ ప్రభువు తరఫున మరియు నా తరఫున ఆవిడకు సలామ్ చెప్పండి. అలాగే స్వర్గంలో ముత్యంతో రూపొందించబడిన ఒక ఇంటిని పొందడానికి సంబంధించిన శుభవార్తను అందజేయండి. అక్కడ ఎటువంటి అల్లరి గానీ, అరుపులకు గానీ ఆస్కారం లేదు. అలాగే ఎటువంటి అలసటకూ ఆస్కారం లేదు.'' (7)

**( 7 )** అల్లాహ్ తన ప్రవక్త అయిన హజ్రత్ ముహమ్మద్ (స) కు ఆవిడ (హజ్రత్ ఖదీజహ్ (రజి)) ద్వారా సంతానాన్ని ప్రసాదించాడు. ఆవిడ ద్వారా తప్ప మరే ఇతర సతీమణి ద్వారానూ దైవప్రవక్త (స) కు సంతానం కలుగలేదు.

దైవప్రవక్త (స) ఈ విధంగా సెలవిచ్చారు: " అల్లాహ్ నాకు ఆవిడ ద్వారా సంతానాన్ని ప్రసాదించాడు. అయితే ఆవిడ ద్వారా తప్ప మరెవరి ద్వారానూ సంతానాన్ని ప్రసాదించలేదు.'' (8)

---

**అథఃసూచికలు**

(6) సహీహ్ బుఖారీ : 'కితాబ్ మనాఖిబుల్ అన్సార్, బాబ్ తర్వీజున్నబీ (స). హదీస్ నెం. 3815)

(7) సహీహ్ బుఖారీ : 'కితాబ్ మనాఖిబుల్ అన్సార్, హదీస్ నెం. 3820

(8) అల్ ముఅ్జముల్ కబీర్ లిత్తబ్‌రానీ, హదీస్ నెం. 22, సంపుటి : 23, పేజీ : 13 )

**( 2 ) సౌదహ్ బిన్‌తె జమ్‌అహ్** బిన్ ఖైస్ బిన్ అబ్దె షమ్స్ బిన్ అబ్దె వద్ బిన్ నసర్ బిన్ మాలిక్ బిన్ హసల్ బిన్ ఆమిర్ బిన్ లువై బిన్ గాలిబ్ బిన్ ఫహర్. ఆవిడ మాతృమూర్తి పేరు షమూస్ బిన్‌తె జైద్ బిన్ అమ్ర్ అన్‌సారియహ్. దైవప్రవక్త (స) ఆవిడను వివాహం చేసుకోవడానికి ముందు ఆవిడ వివాహం సుక్‌రాన్ బిన్ అమ్ర్ తో జరిగింది. హజ్‌రత్ సౌదహ్ (రజి) దైవప్రవక్త (స) నుంచి హదీసులను ఉల్లేఖించారు. ఆవిడ (రజి) ద్వారా హజ్‌రత్ ఇబ్నె అబ్బాస్ (రజి), యహ్యా (రజి), అబ్దుల్లాహ్ బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ సఅద్ బిన్ జరారహ్ (రజి) లు హదీసులను ఉల్లేఖించారు. మక్కాలో ఎంతో ముందుగానే ఆవిడ (రజి) ఇస్లాంను స్వీకరించారు. ఆవిడ (రజి) మరియు ఆవిడ భర్త అబీసీనియా వైపుకు హిజ్‌రత్ చేశారు. అక్కడే ఆవిడ భర్త మరణించారు. (9) హజ్‌రత్ ఖదీజహ్ (రజి) తర్వాత దైవప్రవక్త (స) వివాహమాడిన మొదటి మహిళ ఈవిడే. మక్కాలోనే ఆ వివాహం జరిగింది. ఆ తర్వాత దాదాపు **4** సంవత్సరాల వరకు దైవప్రవక్త (స) మరెవరినీ వివాహం చేసుకోలేదు. కేవలం హజ్‌రత్ సౌదహ్ (రజి) మాత్రమే దైవప్రవక్త (స) వైవాహిక బంధంలో ఉన్నారు. ఆవిడ (రజి) ఎంతో గౌరవనీయులు మరియు మంచి మహిళ. హజ్‌రత్ ఉమర్ (రజి) పరిపాలనా కాలపు ఆఖరి సంవత్సరాలలో హి.జ్రీ. 55 లో ఆవిడ (రజి) మరణం సంభవించినట్లుగా ప్రాధాన్యత ఇవ్వబడిన ఒక వాక్కు ద్వారా తెలుస్తోంది.

## హజ్‌రత్ సౌదహ్ (రజి) గారి విశిష్టతలు మరియు ప్రశంసనీయ లక్షణాలు

**( 1 )** దైవప్రవక్త (స) వైవాహిక బంధంలో ఉండాలని ఆవిడ (రజి) ఎంతగానో కాంక్షించారు. ఆ కారణంగానే ఆవిడ (రజి) తమ వంతును హజ్‌రత్ ఆయిషహ్ (రజి) కొరకు కానుకగా సమర్పించారు, తద్వారా దైవప్రవక్త (స) సామీప్యాన్ని మరియు ప్రేమను పొందాలని మరియు స్వర్గంలో ఆయన (స) సతీమణిగా ఉండాలని.

ఇబ్నె సఅద్ 'తబఖాత్' అనే గ్రంథంలో ఈ విధంగా పేర్కొన్నారు: హజ్‌రత్ సౌదహ్ (రజి) దైవప్రవక్త (స) తో ఇలా పలికారు: "నేను అల్లాహ్‌ను మధ్యవర్తిగా చేస్తూ తమరు నన్ను వెనక్కి పిలిపించుకోవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. నేను వృద్ధురాలినయిపోయాను. నాకు పురుషుల అవసరం లేదు. కానీ నేను ప్రళయదినాన తమరి సతీమణులలో ఒకరిగా లేపబడాలని కోరుకుంటున్నాను'' దైవప్రవక్త (స) ఆవిడను వెనక్కి పిలిపించుకున్నారు. (10)

ఇమామ్ బుఖారీ (ర) హజ్‌రత్ ఆయిషహ్ (రజి) ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: " సౌదహ్ బిన్‌తె జమ్‌అహ్ (రజి) తమ వంతును ఆయిషహ్ (రజి) కు కానుకగా ఇచ్చివేశారు.

దైవప్రవక్త (స) హజ్రత్ ఆయిషహ్ (రజి) వద్ద ఆవిడ వంతుకు సంబంధించిన రోజును మరియు సౌదహ్ (రజి) వంతుకు సంబంధించిన రోజును గడిపేవారు " (11)

**( 2 )** హజ్రత్ ఆయిషహ్ (రజి) నడవడిక విషయంలో హజ్రత్ సౌదహ్ (రజి) వలె తాను మారిపోవాలని కోరుకున్నారు.

ఇమామ్ ముస్లిమ్ (ర) హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారా ఆవిడ ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించారు : " ప్రతి విషయంలోనూ ఎవరి వలె నేను రూపొందడాన్ని ఇష్టపడతానో అటువంటి మహిళను హజ్రత్ సౌదహ్ (రజి) తో పోలిస్తే మరెవరినీ నేను చూడలేదు." (12)

---

అథఃసూచికలు

(9) తహ్జీబుత్తహ్జీబ్ - ఇబ్నె హజర్ అస్ఖలానీ : 12 / 455

(10) కొద్దిపాటి మార్పుతో : 'తబఖాత్ ఇబ్నె సఅద్ : 8 / 54

(11) సహీహ్ బుఖారీ : కితాబున్నికాహ్ హదీస్ నెం : 5212

(12) సహీహ్ ముస్లిమ్ : కితాబున్నికాహ్, హదీస్ నెం.1463

**( 3 ) ఆయిషహ్ బిన్‌తె అబూబకర్ సిద్దీఖ్,** ( అబూబకర్ గారి పేరు అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ తైమీ ఖురైషీ). ఆవిడ (రజి) ఉపనామం ఉమ్మె అబ్దుల్లాహ్. ఆవిడ (రజి) దైవప్రవక్త (స) తో తాను ఉపనామం పెట్టుకోవాలని కోరుకుంటున్నట్లుగా తెలియజేశారు. అప్పుడు దైవప్రవక్త (స) ఇలా పలికారు: " మీ సోదరి కుమారుని పేరుతో ఉపనామం ఉంచుకోండి'' అందుకే ఆవిడ (రజి) 'ఉమ్మె అబ్దుల్లాహ్' అనే ఉపనామాన్ని తమ కొరకు ఎంచుకున్నారు. అబ్దుల్లాహ్ తండ్రి జుబైర్ బిన్ అవామ్. ఆయన మాతృమూర్తి పేరు అస్మా బిన్‌తె అబూబకర్. హజ్రత్ ఆయిషహ్ (రజి) మాతృమూర్తి పేరు ఉమ్మె రూమాన్ బిన్‌తె ఆమిర్ బిన్ ఉవైమిర్ కనానియహ్. దైవదౌత్యం తర్వాత నాలుగు సంవత్సరాలకు ఆవిడ (రజి) పుట్టారు. దైవప్రవక్త (స) ఆవిడ (రజి) ఆరు సంవత్సరాల వయస్సులో ఉండగా ఆవిడను వివాహం చేసుకున్నారు. ఆవిడ (రజి) తొమ్మిది (9) సంవత్సరాల వయస్సులో ఉండగా అత్తవారింటికి చేరుకున్నారు. దైవప్రవక్త (స) ఆవిడను తప్ప మరే ఇతర కన్యనూ వివాహం చేసుకోలేదు. సప్తాకాశాల పై నుంచి ఆవిడ (రజి) పవిత్రతకు సంబంధించిన ప్రకటన వెలువడింది. హజ్రత్ ఖదీజహ్ (రజి) తర్వాత హజ్రత్ ఆయిషహ్ (రజి) దైవప్రవక్త (స) కు అత్యంత ప్రియమైన సతీమణి. అలాగే ఆవిడ (రజి) ఇస్లామీయ ధర్మశాస్త్ర విద్య (ఫిఖహ్) లో దైవప్రవక్త (స) అనుచర సమాజానికి చెందిన మహిళలందరిలోకెల్లా గొప్ప నైపుణ్యాన్ని కలిగియుండినవారు. గొప్ప గొప్ప దైవప్రవక్త సహచరులు (రజి) ఆవిడ (రజి) ను పలు ఇస్లామీయ ధార్మిక విషయాలలో ఫత్వాను (ధార్మిక తీర్పు) అడిగేవారు. (13)

దైవప్రవక్త (స) పరమపదించిన సమయంలో ఆవిడ (రజి) వయస్సు 18 సంవత్సరాలు. ఆవిడ (రజి) హిజ్రీ. 58 లో రమజాన్ నెల 17 వ తేదీన పరమపదించారు. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఆవిడ (రజి) జనాజహ్ నమాజ్‌ను చదివించారు. రాత్రివేళ 'జన్నతుల్ బఖీత్ ' అనే శ్మశానవాటికలో ఆవిడ (రజి) ఖననం చేయబడ్డారు.

❀ హదీసు గ్రంథాలలో హజ్రత్ ఆయిషహ్ (రజి) కు చెందిన ఎన్నో విశిష్టతలు మరియు ప్రశంసనీయ లక్షణాలు పేర్కొనబడ్డాయి. వాటిలో కొన్ని క్రింద పేర్కొనబడుతున్నాయి:

**( 1 )** హజ్రత్ ఆయిషహ్ (రజి) హజ్రత్ ఖదీజహ్ (రజి) తర్వాత దైవప్రవక్త (స) కు అత్యంత ప్రియమైన సతీమణి.

ఇమామ్ బుఖారీ (ర) హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించారు : దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) నన్ను 'జాతుస్సలాసిల్'

అనే సైన్యానికి అధ్యక్షునిగా నియమించారు. నేను ఆయన (స) వద్దకు వచ్చి ఈ విధంగా వాకబు చేశాను: " తమరికి అత్యంత ప్రియమైనవారు ఎవరు? " దైవప్రవక్త (స) ఇలా పేర్కొన్నారు: "ఆయిషహ్ (రజి) " నేను ఇలా వాకబు చేశాను: " పురుషులలో ఎవరు? " దైవప్రవక్త (స) ఇలా బదులిచ్చారు: " ఆవిడ తండ్రి " (14)

**( 2 )** దైవప్రవక్త (స) తో ఆవిడ (రజి) వివాహం జరగడానికి ముందు పట్టు వస్త్రంలో హజ్రత్ ఆయిషహ్ (రజి) చిత్రాన్ని దైవదూత అయిన హజ్రత్ జిబ్రఈల్ (అ) ఆయన (స) వద్దకు తీసుకొచ్చారు.

ఇమామ్ బుఖారీ (ర) మరియు ఇమామ్ ముస్లిమ్ (ర) లు హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: దైవప్రవక్త (స) ఈ విధంగా సెలవిచ్చారు: " నాకు కలలో మూడు రాత్రుల వరకు మిమ్మల్ని (హజ్రత్ ఆయిషహ్ (రజి)ను) చూపించడం జరిగింది. జిబ్రఈల్ (అ) పట్టువస్త్రంలో మిమ్మల్ని ( మీ చిత్రాన్ని ) తీసుకొని నా వద్దకు వచ్చి ఇలా పలికారు: ' ఈవిడ మీ సతీమణి.' నేను తెరచి మీ ముఖాన్ని చూడగా అది మీరే. నేను ఇలా పలికాను : ' ఒకవేళ ఇది అల్లాహ్ తరఫునే అయిన పక్షంలో ఆయన దానిని తప్పకుండా నెరవేరుస్తాడు " (15)

**( 3 )** దైవదూత అయిన హజ్రత్ జిబ్రఈల్ (అ) దైవప్రవక్త (స) ద్వారా ఆవిడకు తమ సలామ్‌ను వినిపింపజేశారు.

ఇమామ్ బుఖారీ (ర) హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: దైవప్రవక్త (స) ఒకరోజు ఈ విధంగా పేర్కొన్నారు: " ఆయిషహ్ ! ఈయన జిబ్రఈల్. ఈయన మీకు సలామ్ చెబుతున్నారు. " నేను ఇలా పలికాను: " ఆయనపై అల్లాహ్ యొక్క శాంతిశ్రేయాలు, కారుణ్యం మరియు శుభాలు వర్షించుగాక. నేను చూడలేనిదానిని తమరు చూడగలుగుతారు. " (16)

---

**అథఃసూచికలు**

(13) మరిన్ని వివరాల కొరకు బద్రుద్దీన్ జర్కషీ చే రచించబడిన 'అల్ ఇజాబతుల్ ఈరాద్ మా ఇస్తిద్రకహ్ ఆయిషత అలస్సహాబహ్ " అనే పుస్తకాన్ని అధ్యయనం చేయగలరు.

(14) సహీహ్ బుఖారీ : 'కితాబుల్ మగాజీ ', హదీస్ నెం. 4358

(15) సహీహ్ ముస్లిమ్ : కితాబె ఫజాయిలుస్సహాబహ్, హదీస్ నెం. 2438

(16) సహీహ్ బుఖారీ : కితాబె ఫజాయిలె అస్హాబున్నబీ (స), హదీస్ నెం. 3768

**( 4 )** దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) హజ్రత్ ఆయిషహ్ (రజి) గారి దుప్పటి మీద ఉన్నప్పుడు దైవవాణి (వహీ) అవతరించింది. ఈ ప్రత్యేకత దైవప్రవక్త (స) సతీమణులలో హజ్రత్ ఆయిషహ్ (రజి) కు తప్ప మరెవరికీ లేదు.

దైవప్రవక్త (స) ఇలా పేర్కొన్నారు: " ఓ ఉమ్మె సల్మహ్ ! ఆయిషహ్ విషయంలో నాకు కష్టం కలిగించవద్దు. ఎందుకంటే అల్లాహ్ సాక్షిగా ! ఆవిడ దుప్పటి మీద ఉండగా తప్ప మీలో మరెవరి దుప్పటి మీదయినా నేను ఉన్నప్పుడు దైవవాణి (వహీ) అవతరించలేదు. " (17)

**( 5 )** దైవప్రవక్త (స) మరియు ప్రాపంచిక జీవితం అనేవాటిలో ఒకదానిని ఎంచుకోవడానికి సంబంధించిన ఖుర్ఆన్ వాక్యం అవతరించినప్పుడు దైవప్రవక్త (స) అందరికంటే ముందు హజ్రత్ ఆయిషహ్ (రజి) ను రెండింటిలో ఒకదానిని ఎంచుకోవలసిందిగా పేర్కొన్నారు. అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఈ విధంగా పేర్కొన్నాడు :

يَـٰٓأَيُّهَا ٱلنَّبِيُّ قُل
لِّأَزْوَٰجِكَ إِن كُنتُنَّ تُرِدْنَ ٱلْحَيَوٰةَ ٱلدُّنْيَا وَزِينَتَهَا فَتَعَالَيْنَ أُمَتِّعْكُنَّ
وَأُسَرِّحْكُنَّ سَرَاحًا جَمِيلًا ﴿٢٨﴾ وَإِن كُنتُنَّ تُرِدْنَ ٱللَّهَ وَرَسُولَهُۥ وَٱلدَّارَ
ٱلْـَٔاخِرَةَ فَإِنَّ ٱللَّهَ أَعَدَّ لِلْمُحْسِنَـٰتِ مِنكُنَّ أَجْرًا عَظِيمًا ﴿٢٩﴾ يَـٰنِسَآءَ

( ఖుర్ఆన్, ' అహ్జాబ్ ' : 28 - 29 )

***తర్జుమా :*** **" ఓ ప్రవక్తా ! మీ భార్యలతో ఇలా పలకండి: ' ఒకవేళ మీరు ప్రాపంచిక జీవితాన్ని మరియు దాని సౌందర్యాన్ని కోరుతున్న పక్షంలో రండి, నేను మీకు కొంత సంపదను ఇచ్చి మిమ్మల్ని మంచి పద్ధతిలో సాగనంపుతాను. ఒకవేళ మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను మరియు పరలోకాన్ని కోరుతున్న పక్షంలో (వినండి) అల్లాహ్ మీలో మంచి నడవడికను కలిగియున్నవారి కొరకు గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధం చేసి ఉంచాడు "**

---

<u>అథఃసూచికలు</u>

(17) సహీహ్ బుఖారీ : కితాబె ఫజాయిలె అస్హాబున్నబీ (స), హదీస్ నెం. 3775

123 □□□□□□ copy.indd 34 1/20/19 4:28 PM

దైవప్రవక్త (స) హజ్రత్ ఆయిషహ్ (రజి) ను తమ తల్లిదండ్రులను ఈ విషయంలో సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు. అయితే హజ్రత్ ఆయిషహ్ (రజి) తమ తల్లిదండ్రులను సంప్రదించడానికి ముందే దైవప్రవక్త (స)ను ఎంచుకున్నారు. మిగిలిన సతీమణులు సైతం ఆవిడనే అనుసరించారు.

ఇమామ్ బుఖారీ (ర) మరియు ఇమామ్ ముస్లిమ్ (ర) లు హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: ఆ సందర్భంలో ఆవిడ (రజి) ఇలా పలికారు: "నేను ఏ విషయంలో నా తల్లిదండ్రులను సంప్రదించను? నేను అల్లాహ్‌ను, ఆయన ప్రవక్త(స)ను మరియు పరలోకాన్ని కోరుకుంటున్నాను'' ఆవిడ (రజి) ఇంకా ఇలా పేర్కొన్నారు: " ఆ తర్వాత దైవప్రవక్త (స) సతీమణులు నేను వ్యవహరించిన రీతిలోనే వ్యవహరించారు'' (18)

**( 6 )** హజ్రత్ ఆయిషహ్ (రజి) కారణంగా ఎన్నో ఖుర్ఆన్ వాక్యాలు అవతరించాయి. వాటిలో కొన్ని ఆవిడ (రజి) ఔన్నత్యానికి సంబంధించినవయితే మరికొన్ని సమస్త ముస్లిం సమాజం కొరకు ఉద్దేశించబడినట్టివి. ఆవిడ (రజి) ఔన్నత్యానికి సంబంధించి అవతరించిన ఖుర్ఆన్ వాక్యాలు క్రింద పేర్కొనబడుతున్నాయి:

❁ 'ఇఫ్క్' అనే సంఘటన సందర్భంలో ఆవిడ (రజి) పై మోపబడిన అపనిందలన్నింటినీ తప్పయినవిగా పేర్కొంటూ ఆవిడ (రజి) పవిత్ర శీలాన్ని కలిగియున్నట్లుగా నిర్ధారించాడు. ఈ విషయంలో క్రింద పేర్కొనబడిన వాక్యాలను అల్లాహ్ ఖుర్ఆన్‌లో అవతరింపజేశాడు:

إِنَّ ٱلَّذِينَ جَآءُو بِٱلْإِفْكِ عُصْبَةٌ مِّنكُمْ ۚ لَا تَحْسَبُوهُ شَرًّا
لَّكُم ۖ بَلْ هُوَ خَيْرٌ لَّكُمْ ۚ لِكُلِّ ٱمْرِئٍ مِّنْهُم مَّا ٱكْتَسَبَ مِنَ ٱلْإِثْمِ ۚ
وَٱلَّذِى تَوَلَّىٰ كِبْرَهُۥ مِنْهُمْ لَهُۥ عَذَابٌ عَظِيمٌ ﴿١١﴾

( ఖుర్ఆన్, 'నూర్' : 11 )

**తర్జుమా :** " (ఆయిషహ్ (రజి)పై) ఈ అపనిందను మోపినవారు మీలోని కొంతమందే.

---

అథఃసూచికలు

(18) సహీహ్ బుఖారీ : కితాబుత్తఫ్సీర్, (హదీస్ నెం. 4786)

**దీనిని మీ కొరకు కీడుగా భావించకండి. పైగా ఇది మీ కొరకు మేలే. వారిలో ప్రతి వ్యక్తికీ తాను చేసుకున్నదాని ప్రకారం పాపం కలిగింది. వారిలో ఏ వ్యక్తయితే అందరికంటే ఎక్కువగా పాలుపంచుకున్నాడో అతడికి తీవ్రస్థాయి శిక్ష విధించబడుతుంది. "**

ٱلْخَبِيثَٰتُ

لِلْخَبِيثِينَ وَٱلْخَبِيثُونَ لِلْخَبِيثَٰتِ ۖ وَٱلطَّيِّبَٰتُ لِلطَّيِّبِينَ وَٱلطَّيِّبُونَ
لِلطَّيِّبَٰتِ ۚ أُو۟لَٰٓئِكَ مُبَرَّءُونَ مِمَّا يَقُولُونَ ۖ لَهُم مَّغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ٢٦

( ఖుర్ఆన్, 'నూర్' : 26 )

***తర్జుమా :*** **" అపవిత్ర స్త్రీలు అపవిత్ర పురుషుల కొరకు యోగ్యులు మరియు అపవిత్ర పురుషులు అపవిత్ర స్త్రీల కొరకు యోగ్యులు. పవిత్ర స్త్రీలు పవిత్ర పురుషుల కొరకు యోగ్యులు మరియు పవిత్ర పురుషులు పవిత్ర స్త్రీల కొరకు యోగ్యులు. వీరు ఇటువంటి (కపటులు చెప్పే) మాటల నుంచి పరిశుద్ధులు. వారి కొరకు క్షమాభిక్ష మరియు గౌరవప్రదమైన ఉపాధి (స్వర్గం) ఉన్నాయి. "**

హజ్రత్ ఆయిషహ్ (రజి) కారణంగా అవతరించబడి, సమస్త ముస్లిం సమాజానికీ సర్వసామాన్యంగా వర్తించే ఖుర్ఆన్ వాక్యాలు క్రింద పేర్కొనబడుతున్నాయి:

ఇమామ్ బుఖారీ (ర) మరియు ఇమామ్ ముస్లిమ్ (ర) లు హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారా ఈవిధంగా ఉల్లేఖించారు: హజ్రత్ ఆయిషహ్ (రజి) అస్మా నుంచి ఒక హారాన్ని తరువాత తిరిగి ఇచ్చే ఉద్దేశ్యంతో తీసుకున్నారు. అయితే అది కనిపించకుండాపోవడంతో దైవప్రవక్త (స) కొంతమందిని ఆ హారాన్ని అన్వేషించవలసిందిగా ఆదేశించి పంపారు. దారి మధ్యలో నమాజ్ సమయమవగా వారు వుజూ చేసుకోకుండానే నమాజ్ చదివారు. వారు దైవప్రవక్త (స) వద్దకు తిరిగి వచ్చినప్పుడు ఈ విషయానికి సంబంధించి ఫిర్యాదు చేశారు. దాని పర్యవసానంగా ఆ సందర్భంలో 'తయమ్ముమ్' కు సంబంధించిన ఖుర్ఆన్ వాక్యం అవతరించింది. అప్పుడు అసీద్ బిన్ హుజీర్ ఈ విధంగా పలికారు: " అల్లాహ్ మీకు మంచి ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక. అల్లాహ్ సాక్షిగా ! ఎప్పుడయితే మీరు ఏదయినా మీకు ఇష్టం లేనిదానిని ఎదుర్కొన్నప్పుడు అల్లాహ్ మీకు దాని నుంచి తప్పించుకునే మార్గాన్ని అందజేశాడు మరియు ముస్లింల కొరకు అందులో శుభాన్ని ఉంచాడు. (19)

123 □□□□□□ copy.indd 36 1/20/19 4:28 PM

**( 7 )** దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) వ్యాధిగ్రస్తులుగా ఉన్నప్పుడు తమకు సేవ హజ్రత్ ఆయిషహ్ (రజి) ఇంటిలో అందజేయబడాలని కోరుకున్నారు. దైవప్రవక్త (స) మరణం ఆవిడ (రజి) ఒడిలోనే ఆవిడ వంతు రోజునే సంభవించింది. ఇహలోక జీవితపు చివరి క్షణాలలో మరియు పరలోకపు ప్రారంభ క్షణాలలో అల్లాహ్ వారిద్దరి ఉమ్మిని సమీకరింపజేశాడు. హజ్రత్ ఆయిషహ్ (రజి) ఇంటిలోనే దైవప్రవక్త (స) ఖననం చేయబడ్డారు. ఇమామ్ బుఖారీ (ర) హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: " అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ (రజి) దైవప్రవక్త (స) వద్దకు వచ్చారు. ఆ సమయంలో నేను నా వక్షభాగం ద్వారా ఆయన(స) ను ఆనుకొని ఉన్నాను. అబ్దుర్రహ్మాన్ వద్ద ఒక తాజా మిస్వాక్ పుల్ల ఉంది. దానితో ఆయన మిస్వాక్ చేయసాగారు (దంతాలను శుభ్రం చేయసాగారు). దైవప్రవక్త (స) ఆయన వైపు దృష్టి నిలిపి చూశారు. అప్పుడు నేను అతడి (అబ్దుర్రహ్మాన్) నుంచి మిస్వాక్ పుల్లను తీసుకొని దానిని బాగా నమిలాను. దానిని ఉత్తమ రీతిలో మలచి దైవప్రవక్త (స) కు అందజేశాను. ఆయన (స) దానితో దంతాలను శుభ్రం చేసుకున్నారు. (20)

**( 8 )** దైవప్రవక్త (స) హజ్రత్ ఆయిషహ్ (రజి) స్వర్గస్తురాలనే సమాచారాన్ని అందజేశారు.

ఇమామ్ బుఖారీ (ర) ఖాసిమ్ బిన్ ముహమ్మద్ ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: హజ్రత్ ఆయిషహ్ (రజి) వ్యాధిగ్రస్తురాలయినప్పుడు ఇబ్నె అబ్బాస్ (రజి) ఆవిడ (రజి) వద్దకు వచ్చి ఈ విధంగా పలికారు: " మీరు దైవప్రవక్త (స) వద్దకు మరియు అబూబకర్ (రజి) వద్దకు నిజమైన వారసురాలిగా రూపొంది వెళ్తున్నారు.'' (సహీహ్ బుఖారీ, హదీస్ నెం. 3771) హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) హజ్రత్ ఆయిషహ్ (రజి) ను స్వర్గస్తురాలిగా ఖచ్చితమైన రీతిలో పేర్కొనడమనేది స్వయంగా తమ తరఫు నుంచి జరిగి ఉండదు. దైవప్రవక్త (స) తెలియజేసియుండిన కారణంగానే ఆయన (రజి) ఆ విధంగా ఖచ్చితంగా పేర్కొని ఉంటారు.

ఇమామ్ బుఖారీ (ర) మరియు తిర్మిజీ (ర) లు అబ్దుల్లాహ్ బిన్ జియాద్ అసదీ

---

**అథఃసూచికలు**

(19) సహీహ్ బుఖారీ : కితాబె ఫజాయిలె అస్హాబున్నబీ (స), హదీస్ నెం. 3773

(20) సహీహ్ బుఖారీ : కితాబుల్ మగాజీ, హదీస్ నెం. 4438,
ఇదే హదీసును ఇతర పదాలతో మరియు ఇతర ఆధార ప్రమాణంతో అబూ అలీ ముహమ్మద్ బిన్ ముహమ్మద్ అష్అస్ కూఫీ గారిచే రచించబడిన 'కితాబుల్ అష్అసియాత్' అనే పుస్తకంలోనూ పేర్కొనబడి ఉంది.

ద్వారా ఉల్లేఖించారు. అలాగే తిర్మిజీ (ర) దానిని 'సహీహ్ హదీస్' గా పేర్కొంటూ ఇలా పలికారు: " నేను అమ్మార్ ఈ విధంగా పలుకుతూ ఉండగా విన్నాను: ' ఈవిడ ఇహలోకంలోనూ, పరలోకంలోనూ దైవప్రవక్త (స) యొక్క సతీమణి " (21)

**( 9 )** హజ్రత్ ఆయిషహ్ (రజి) ముస్లిం సమాజానికి చెందిన మహిళలందరిలోకెల్లా గొప్ప ఇస్లామీయ పండితురాలు. ఆవిడ (రజి) దైవప్రవక్త (స) నుంచి ఎన్నో హదీసులను ఉల్లేఖించారు. వాటి సంఖ్య రెండువేలకు మించి ఉంది. (22) ఆవిడ (రజి) జ్ఞానం మరియు సామర్థ్యం ఏ స్థాయిలో ఉండేదంటే గొప్ప గొప్ప దైవప్రవక్త సహచరులు (రజి) ఆవిడను సంప్రదించి ఫత్వాను అడిగేవారు.

**అథఃసూచికలు**

(21) సహీహ్ బుఖారీ : ఫజాయిలె అస్హాబున్నబీ (స), హదీస్ నెం. 3772, తిర్మిజీ : హదీస్ నెం. 3889. తిర్మిజీ (ర) ఈ విధంగా పేర్కొన్నారు: " ఈ హదీసు 'హసన్ సహీహ్' గా పరిగణించబడుతుంది"

(22) సయ్యిదహ్ హజ్రత్ ఆయిషహ్ (రజి) 2210 హదీసులను ఉల్లేఖించారు. హజ్రత్ అబూహురైరహ్ (రజి), హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) మరియు హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ల తర్వాత నాల్గవ స్థానంలో అందరికంటే ఎక్కువగా హదీసులు హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారానే ఉల్లేఖించబడ్డాయి. చూడండి: ' అస్మాఉస్సహాబతుర్రవాహ్ ' - అజ్ : ఇబ్నె హజమ్, పేజీ నెం.39, ఇబ్నె జూజీ గారిచే రచించడిన 'తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్ ' అనే పుస్తకంలోని 363 వ పేజీ

**( 4 ) హఫ్సహ్ బిన్‌తె ఉమర్ బిన్ ఖత్తాబ్ అదవీ ఖురషీ** ఈవిడ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ గారి తల్లి తరఫున సవతి సోదరి. ఈవిడ మాతృమూర్తి ఉస్మాన్ బిన్ మజ్‌ఊన్ బిన్ వహబ్ బిన్ హుజాఫహ్ సోదరి అయిన జైనబ్ బిన్‌తె మజ్‌ఊన్. ఈవిడ మొదటి భర్త ఖునైస్ బిన్ హుజాఫహ్ బద్‌రీ మదీనహ్‌లో మరణించిన తర్వాత హి|జీశకం. 3 వ సంవత్సరంలో దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) ఈవిడను వివాహం చేసుకున్నారు. ఈవిడ అత్యధికంగా ఉపవాసాలు ఉండేవారు మరియు అత్యధికంగా నమాజులు చదివేవారు. ఈవిడ (రజి) దైవదౌత్యానికి ఐదు సంవత్సరాల పూర్వం పుట్టారు. ఈవిడ (రజి) మరణం హిజ్రీ. 45 లో షాబాన్ నెలలో సంభవించింది.

## హజ్‌రత్ హఫ్సహ్ (రజి) గారి విశిష్టతలు మరియు ప్రశంసనీయ లక్షణాలు

**( 1 )** హజ్‌రత్ హఫ్సహ్ (రజి) తమ భర్తతో కలిసి మదీనహ్‌కు హిజ్‌రత్ చేసే భాగ్యాన్ని పొందారు. ఇబ్నె సత్‌ద్ అబుల్ హువీరిస్ ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: ఖునీస్ బిన్ హుజాఫహ్ (23) హఫ్సహ్ బిన్‌తె ఉమర్ ను వివాహం చేసుకున్నారు. ఆవిడ ఆయన వైవాహిక బంధంలోనే ఉన్నారు మరియు ఆయనతో పాటే మదీనహ్‌కు హిజ్‌రత్ చేశారు. (24)

**( 2 )** హజ్‌రత్ హఫ్సహ్ (రజి) అత్యధికంగా ఉపవాసాలుండేవారు మరియు అత్యధికంగా నమాజులు చదివేవారు. అలాగే ఆవిడ (రజి) స్వర్గలోకంలో దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) కు సతీమణిగా ఉంటారు.

తిబ్‌రానీ ఖైస్ బిన్ జైద్ ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: దైవప్రవక్త (స) హజ్‌రత్ హఫ్సహ్ (రజి) కు ఒక తలాఖ్ ఇచ్చారు. దైవప్రవక్త (స) విచ్చేశారు మరియు లోపలికి ప్రవేశించారు. అప్పుడు హజ్‌రత్ హఫ్సహ్ (రజి) ఆయన(స)తో పరదా పాటించగా దైవప్రవక్త (స) ఇలా పలికారు: " నా వద్దకు జిబ్రఈల్ (అ) వచ్చి ఈ విధంగా పలికారు: " హఫ్సహ్‌ను

---

అథఃసూచికలు

(23) ఈయన మొట్టమొదట హిజ్‌రత్ చేసినవారిలో చేరియున్నారు. ఈయన అబీసీనియా వైపుకు హిజ్‌రత్ చేశారు మరియు బద్ర్ యుద్ధంలో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో ఈయన క్షతగాత్రులయ్యారు. ఆ గాయం కారణంగానే మదీనహ్‌లో ఈయన మరణించారు. 'అల్ ఇస్‌తీఆబ్ లి ఇబ్నె అబ్దుల్ బిర్ర్, 1 / 134, అల్ ఇసాబహ్ లి ఇబ్నె హజర్, 2 / 345 )

(24) తబఖాత్ ఇబ్నె సత్‌ద్, 8 / 81

వెనక్కి తీసుకోండి. ఎందుకనగా ఆవిడ ఎంతగానో ఉపవాసాలుండే మరియు అత్యధికంగా నమాజులు చదివే వ్యక్తి. అలాగే ఆవిడ (రజి) స్వర్గంలో తమరి సతీమణి " (25)

**( 3 )** హజ్రత్ అబూబకర్ (రజి) ఖలీఫహ్ (ధార్మిక ప్రతినిధి) గా పరిపాలిస్తున్న కాలంలో ఖుర్ఆన్ క్రోడీకరించబడింది. ఆ ఖుర్ఆన్ ప్రతి హజ్రత్ అబూబకర్ (రజి) పరమపదించేంత వరకు ఆయన వద్దే ఉండినది. ఆ తర్వాత హజ్రత్ ఉమర్ (రజి) పరిపాలనా కాలంలో ఆయన వద్దకు చేరింది. హజ్రత్ ఉమర్ (రజి) పరమపదించిన తర్వాత అది హజ్రత్ హఫ్సహ్ (రజి) వద్ద ఉండినది. హజ్రత్ ఉస్మాన్ (రజి) ఖుర్ఆన్ ను క్రోడీకరించే సమయంలో హజ్రత్ హఫ్సహ్ (రజి) వద్ద ఉన్న ఖుర్ఆన్ ప్రతి ద్వారా సహాయం తీసుకోవడం జరిగింది. ఆ తర్వాత ఆ ప్రతి తిరిగి ఆవిడకే అందజేయడం జరిగింది. హజ్రత్ హఫ్సహ్ (రజి) మరణం హిజ్రీశకం 45 వ సంవత్సరంలో మదీనహ్‌లో సంభవించింది. (26)

---

**అథఃసూచికలు**

(25) అల్ ముఅ్జముల్ కబీర్ : 18 / 365, హదీస్ నెం. 934, ముస్తద్రక్ హాకిమ్ : 4 / 16, హదీస్ నెం. 6753, అల్‌బానీ తమ 'సిల్‌సిలతుల్ అహాదీసుస్సహీహహ్' అనే గ్రంథంలో హదీసు నెం. 2007 లో ఈ హదీసును 'హసన్' అని పేర్కొన్నారు.

(26) సహీహ్ ఇబ్నె హిబ్బాన్, హదీస్ నెం. 4506, షైఖ్ షుఐబ్ అర్‌నావూత్ ఈ హదీసును 'సహీహ్' అని పేర్కొన్నారు.

**( 5 ) జైనబ్ బిన్‌తె ఖుజైమహ్** బిన్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ అబ్దె మునాఫ్ బిన్ హిలాల్ బిన్ ఆమిర్ బిన్ సత్‌సఅహ్ హిలాలియహ్. ఈవిడను 'ఉమ్ముల్ మసాకీన్' (నిరుపేదల మాతృమూర్తి) అని పిలిచేవారు. ఎందుకంటే ఆవిడ (రజి) నిరుపేదలకు అన్నం పెట్టేవారు. అలాగే వారికి దానం చేసేవారు. ఆవిడ (రజి) భర్త అయిన అబ్దుల్లాహ్ బిన్ జహష్ ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందారు. అప్పుడు దైవప్రవక్త (స) ఆవిడను వివాహం చేసుకున్నారు. హజ్‌రత్ హఫ్‌సహ్ (రజి) తర్వాత హజ్‌రత్ జైనబ్ (రజి) ఆయన (స) సతీమణి అయ్యారు. ఆవిడ (రజి) దైవప్రవక్త (స)తో కలిసి కేవలం రెండు లేదా మూడు నెలలు గడిపారు. ఆ తర్వాత ఆవిడ (రజి) హి్జ్రీ. 4 లో మరణించారు. ఆవిడకు చెందిన ప్రత్యేకతలు మరియు ప్రశంసనీయ విషయాలు విడిగా లభ్యం కావడం లేదు. ఆవిడ ప్రత్యేకతలలో ఒకటి ఏమిటంటే ఆవిడ 'ఉమ్ముల్ మసాకీన్' (నిరుపేదల మాతృమూర్తి) అనే బిరుదుతో ప్రసిద్ధిగాంచారు. ఇమామ్ జహరీ ఈ విధంగా పేర్కొన్నారు: " ఈ బిరుదు ఆవిడకు లభించడానికి కారణం ఆవిడ విస్తృత స్థాయిలో నిరుపేదలకు అన్నం పెట్టేవారు." (అల్ ముత్‌జముల్ కబీర్ అజ్ తిబ్‌రానీ, 16 / 307, హదీసు ఉల్లేఖనం నెం. 18521) కానీ విశ్వాసుల మాతృమూర్తులకు సంబంధించి ఏయే విశిష్టతలయితే పేర్కొనబడ్డాయో వాటి విషయంలో హజ్‌రత్ జైనబ్ (రజి) సైతం చేరియున్నారు. ఇది ఆవిడ (రజి) శ్రేష్టతను వెల్లడించేందుకు చాలు. అంతేగాకుండా దైవప్రవక్త (స) ఆవిడ (రజి) జనాజహ్ నమాజ్‌ను చదివించారు. ఈ విశిష్టత కేవలం ఆవిడకు మాత్రమే ప్రాప్తమయింది. ఎందుకంటే దైవప్రవక్త (స) పవిత్ర జీవితకాలంలో హజ్‌రత్ ఖదీజహ్ (రజి) మరియు హజ్‌రత్ జైనబ్ బిన్‌తె ఖుజైమహ్ (రజి) ల మరణం తప్ప మరే ఇతర సతీమణి మరణమూ సంభవించలేదు. దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) ఒక వ్యక్తి యొక్క జనాజహ్ నమాజ్‌ను చదివించడమనేది ఆ వ్యక్తి కొరకు కారుణ్యభరితమైనది.

**( 6 ) ఉమ్మె సల్మహ్ హింద్ బిన్తె అబూ ఉమయ్యహ్** (హుజైఫహ్) మఖ్జూమియహ్ ఖర్షియహ్. ఆవిడ (రజి) తండ్రి గారి బిరుదు 'జాదుర్రకబ్ '. ఎందుకంటే ఆయన గొప్ప దాతగా ప్రఖ్యాతిగాంచారు. ఆయనతో పాటు ప్రయాణించే వ్యక్తి తనతో పాటు ఆహార సామగ్రిని తెచ్చుకునేవాడు కాదు. ఆవిడ (రజి) మాతృమూర్తి పేరు ఆతికహ్ బిన్తె ఆమిర్ కనానియహ్. ఆమె 'ఫరాస్' అనే తెగతో సంబంధాన్ని కలిగియున్నారు. హజ్రత్ ఉమ్మె సల్మహ్ (రజి) భర్త అయిన మరియు పినతండ్రి కుమారులయిన అబూ సల్మహ్ బిన్ అబ్దుల్ అసద్ మరణించిన తర్వాత దైవప్రవక్త (స) ఆవిడను వివాహం చేసుకున్నారు. (27) ఆవిడ (రజి) అబూ సల్మహ్ తో కలిసి అబీసీనియాకు హిజ్రత్ చేశారు. ఆ తర్వాత మదీనహ్ కు సైతం ఆయనతో కలిసి హిజ్రత్ చేశారు. మదీనాలో హౌదజ్ (ఒంటెపై లేదా ఏనుగుపై స్త్రీలు కూర్చుండిపోవు తొట్లను 'హౌదజ్' అని పేర్కొంటారు) లో ప్రవేశించిన మొట్టమొదటి మహిళ ఈవిడేనని పేర్కొనబడుతుంది. ఆవిడ (రజి) ఎంతో అందమైనవారు మరియు గొప్ప వంశానికి చెందినవారు. ప్రాధాన్యత ఇవ్వబడిన వాక్కు ప్రకారం విదితమయ్యే విషయమేమిటంటే దైవప్రవక్త (స) సతీమణులలో అందరికంటే చివరగా హి.జ్రీ. 61 లో ఆవిడ (రజి) మరణం సంభవించింది.

## హజ్రత్ ఉమ్మె సల్మహ్ (రజి) గారి విశిష్టతలు మరియు ప్రశంసనీయ లక్షణాలు

**( 1 )** దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఆవిడను వివాహం చేసుకున్నారు మరియు ఆవిడ కొరకు ప్రార్థించారు. ఇమామ్ ముస్లిమ్ (ర) ఉమ్మె సల్మహ్ ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు : " దైవప్రవక్త (స) హాతిబ్ బిన్ అబూ బలతఅహ్ ను నా వద్దకు వివాహ సందేశాన్ని అందజేసే నిమిత్తం పంపగా నేను ఇలా పలికాను : ' నాకు ఒక కుమార్తె ఉంది. నేను ఎంతగానో రోషమున్న మహిళను.'' దైవప్రవక్త (స) ఇలా పలికారు: " ఆవిడ కుమార్తె విషయంలో మేము అల్లాహ్‌ను ఆ అమ్మాయిని ఆవిడపై ఆధారపడనిదిగా రూపొందించవలసిందిగా ప్రార్థిస్తున్నాము. అలాగే నేను అల్లాహ్‌ను ఆవిడ రోషాన్ని అంతమొందించవలసిందిగా ప్రార్థిస్తున్నాను'' (28)

**( 2 )** దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఆవిడ (హజ్రత్ ఉమ్మె సల్మహ్) స్వర్గస్తులలో ఒకరనే విషయాన్ని తెలియజేశారు. ఇమామ్ అహ్మద్ ఉమ్మె సల్మహ్ (రజి) ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు : దైవప్రవక్త (స) హజ్రత్ అలీ (రజి)పై, హజ్రత్ ఫాతిమహ్ (రజి)పై,

---

అథఃసూచికలు

(27) అబూ సల్మహ్ దైవప్రవక్త (స) యొక్క మేనత్త కుమారుడు కూడా. ఎందుకంటే ఆయన మాతృమూర్తి ఉమైమహ్ బిన్తె అబ్దుల్ ముత్తలిబ్.

హజ్రత్ హసన్ (రజి)పై మరియు హజ్రత్ హుసైన్ (రజి)పై నల్లని దుప్పటిని కప్పి ఇలా పలికారు: " ఓ అల్లాహ్ ! నేను మరియు నా ఇంటివారు నీ వైపుకు, నరకం వైపుకు కాదు " ఆవిడ (హజ్రత్ ఉమ్మె సల్మహ్ (రజి)) తాను ఈ విధంగా పలికినట్లుగా పేర్కొన్నారు: "ఓ దైవప్రవక్తా (స)! నేను? " దైవప్రవక్త (స) ఇలా పలికారు: " మరియు మీరు " (29)

**( 3 )** హుదైబియహ్ సంధి సందర్భంలో ఆవిడ (రజి) వివేకం మరియు యుక్తి ఎంతో స్పష్టంగా వెల్లడయ్యాయి. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ప్రజలతో ఎలుగెత్తి ఇలా పలికారు: " ప్రజలారా ! ఖుర్బానీ ఇవ్వండి మరియు వెంట్రుకలను గొరిగించుకోండి" అయితే ఎవరూ లేచి నిలబడలేదని హదీసు ఉల్లేఖకులు తెలియజేశారు. హదీసు ఉల్లేఖకులు ఇంకా ఈ విధంగా పేర్కొంటున్నారు: దైవప్రవక్త (స) ప్రజలను రెండవమారు సంబోధించి అదేవిధంగా పలికినప్పటికీ ఎవరూ లేచి నిలబడలేదు. ఆ తర్వాత దైవప్రవక్త (స) తిరిగి అదేవిధంగా ఎలుగెత్తి పలికారు. అయినప్పటికీ ఎవరూ లేచి నిలబడలేదు. దైవప్రవక్త (స) వెనుదిరిగి హజ్రత్ ఉమ్మె సల్మహ్ (రజి) వద్దకు వచ్చి ఇలా పలికారు: " ఉమ్మె సల్మహ్ ! ప్రజలకేమయింది? " అప్పుడు హజ్రత్ ఉమ్మె సల్మహ్ (రజి) ఇలా పలికారు: " ఓ దైవప్రవక్తా (స)! వారి దుఃఖాన్ని మీరు చూస్తూనే ఉన్నారు. వారిలో ఏ ఒక్కరితోనూ మీరు మాట్లాడకండి. మీ ఖుర్బానీ జంతువు ఎక్కడ ఉన్నదో అక్కడికి వెళ్ళి దానిని జబహ్ చేయండి (ఇస్లామీయ ధర్మశాస్త్ర నియమం ప్రకారం జంతువును అల్లాహ్ పేరు మీద బలి ఇవ్వడాన్ని 'జబహ్ చేయడం' అంటారు). అలాగే మీరు మీ తలవెంట్రుకలను గొరిగించండి. ఒకవేళ మీరు ఈ విధంగా చేసిన పక్షంలో ప్రజలు

---

**అథఃసూచికలు**

(28) సహీహ్ ముస్లిమ్ : కితాబుల్ జనాఇజ్ : హదీస్ నెం. 918

(29) ముస్నద్ అహ్మద్ : 6 / 296, 6 / 304, హదీస్ నెం. 26582, షైఖ్ షుఐబ్ అర్నావూత్ ఈ హదీసును 'జఈఫ్' (ప్రామాణికత రీత్యా బలహీనమైన హదీసు) గా నిర్ధారించారు. దైవప్రవక్త (స) చే పోషించబడిన (రబీబ్) ఉమర్ బిన్ అబూ సల్మహ్ హజ్రత్ ఉమ్మె సల్మహ్ ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: " ఓ దైవప్రవక్తా (స)! నేను వారితో పాటు చేరియున్నానా?" దైవప్రవక్త (స) ఇలా బదులిచ్చారు: " మీరు మీ స్థానంలోనే ఉండండి. మీరు మేలును కలిగియున్నారు" ఈ హదీసు 'సహీహ్' గా పరిగణించబడింది. దీనిని ఇమామ్ తిర్మిజీ (ర) ఉల్లేఖించారు : హదీస్ నెం. 3812, అల్బానీ ఈ హదీసును 'సహీహ్' అని నిర్ధారించారు. ఈ హదీసు ద్వారా హజ్రత్ ఉమ్మె సల్మహ్ విశిష్టత వెల్లడవుతుంది.

సైతం అదేవిధంగా చేస్తారు.'' దైవప్రవక్త (స) అక్కడి నుంచి బయలుదేరి ఎవరితోనూ మాట్లాడకుండా నేరుగా తమ ఖుర్‌బానీ జంతువు ఉన్నచోటికి వెళ్ళి దానిని ఖుర్‌బానీ ఇచ్చారు. ఆ తర్వాత ఆయన (స) కూర్చుండిపోయి తమ తల వెంట్రుకలను గొరిగించారు. అది చూసి ప్రజలు సైతం ఖుర్‌బానీ ఇవ్వసాగారు మరియు తమ తల వెంట్రుకలను గొరిగించసాగారు. హదీసు ఉల్లేఖకులు ఈ విధంగా పేర్కొంటున్నారు: మక్కహ్ మరియు మదీనహ్ ల మధ్య చేరుకున్నప్పుడు ఖుర్‌ఆన్‌లోని 'ఫతహ్' అనే సూరహ్‌కు చెందిన వాక్యాలు అవతరించాయి. (30)

ఈ సలహా ద్వారా స్పష్టమైన రీతిలో అల్లాహ్ తరఫు నుంచి హజ్రత్ ఉమ్మె సల్‌మహ్ (రజి) కు ప్రసాదితమైన బుద్ధి మరియు గొప్ప యుక్తి వెల్లడవుతాయి.

అథఃసూచికలు

(30) పూర్తి హదీసు కొరకు చూడండి : ' ముస్‌నద్ అహ్మద్ ', 4 / 323, షైఖ్ షుఐబ్ అర్‌నావూత్ ఈ హదీసు ఆధార ప్రామాణికతను 'హసన్ ' అని పేర్కొన్నారు.

( 7 ) **జైనబ్ బిన్తె జహష్** బిన్ రిఆబ్ బిన్ యఅముర్ అసదీ అబ్దె షమ్స్ తెగకు సన్నిహితులు. ఈవిడ (రజి) మొట్టమొదట హిజ్రత్ చేసినవారిలో చేరియున్నారు. ఈవిడ (రజి) మాతృమూర్తి ఉమైమహ్ బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ బిన్ హాషిమ్. ఆవిడ దైవప్రవక్త (స) కు మేనత్త అవుతారు. హజ్రత్ జైనబ్ బిన్తె జహష్ (రజి) ను దైవప్రవక్త (స) హి్జ్రీ. 3 లో లేదా హి్జ్రీ. 5 లో వివాహం చేసుకున్నారు. అంతకంటే ముందు ఆవిడ (రజి) వివాహం దైవప్రవక్త (స) చే స్వాతంత్ర్యం ప్రసాదించబడిన బానిస అయిన హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) తో జరిగింది. ఆయన 'ఇబ్నె ముహమ్మద్' అని పిలువబడ్డారు. ఆ సందర్భంలోనే దైవప్రవక్త (స) తన దత్తపుత్రుని భార్యను (విడాకుల అనంతరం) వివాహం చేసుకోవడానికి సంబంధించిన సంఘటన జరిగింది. ఎందుకంటే దైవప్రవక్త (స) దైవదౌత్యానికి ముందు జైద్ బిన్ సాబిత్ ను తమ దత్తపుత్రునిగా ప్రకటించియున్నారు. ఆ కారణంగా ఆయనను 'జైద్ బిన్ ముహమ్మద్' అని పిలవడం జరిగేది. అల్లాహ్ ఆ సంబంధాన్ని తెంచివేస్తూ ఈ క్రింది వాక్యాన్ని ఖుర్ఆన్ లో అవతరింపజేశాడు:

ٱدْعُوهُمْ لِءَابَآئِهِمْ هُوَ أَقْسَطُ عِندَ ٱللَّهِ

( ఖుర్ఆన్, 'అహ్జాబ్' : 5 )

**తర్జుమా :** **" వారిని (దత్తపుత్రులను) వారి తండ్రుల పేర్లతోనే పిలవండి. ఇది అల్లాహ్ దృష్టిలో సత్యవంతమైన విషయం. "**

ఆ తర్వాత హజ్రత్ జైనబ్ (రజి) తో తన దైవప్రవక్త (స) వివాహాన్ని జరిపించి అల్లాహ్ ఈ ఆదేశాన్ని తప్పనిసరిగా నిర్ధారిస్తూ ఈ క్రింది వాక్యాన్ని అవతరింపజేశాడు:

فَلَمَّا قَضَىٰ زَيْدٌ مِّنْهَا وَطَرًا زَوَّجْنَٰكَهَا

( ఖుర్ఆన్, 'అహ్జాబ్' : 37 )

**తర్జుమా :** **" ఎప్పుడయితే జైద్‌కు ఆమె పట్ల వైమనస్యం కలిగిందో అప్పుడు (ఆమె విడాకులు పొందిన తర్వాత) ఆమెతో మీ వివాహం జరిపించాము"**

హజ్రత్ జైనబ్ (రజి) దైవభీతి (తఖ్వా) మరియు దానధర్మాలు చేసే విషయంలో మహిళలకు నాయకురాలిగా ఉండేవారు. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) పరమపదించిన

తర్వాత ఈవిడ (రజి) మరణమే హి॥జ్రీ. 20 లో సంభవించింది.

**హజ్రత్ జైనబ్ బిన్తె జహష్ (రజి) గారి విశిష్టతలు మరియు ప్రశంసనీయ లక్షణాలు**

**( 1 )** అల్లాహ్ ఆవిడ (రజి) వివాహాన్ని స్వయంగా తన ప్రవక్తతో జరిపించాడు.

وَإِذْ تَقُولُ لِلَّذِىٓ أَنْعَمَ ٱللَّهُ عَلَيْهِ وَأَنْعَمْتَ عَلَيْهِ أَمْسِكْ عَلَيْكَ زَوْجَكَ
وَٱتَّقِ ٱللَّهَ وَتُخْفِى فِى نَفْسِكَ مَا ٱللَّهُ مُبْدِيهِ وَتَخْشَى ٱلنَّاسَ وَٱللَّهُ أَحَقُّ أَن
تَخْشَىٰهُ ۖ فَلَمَّا قَضَىٰ زَيْدٌ مِّنْهَا وَطَرًا زَوَّجْنَٰكَهَا لِكَىْ لَا يَكُونَ عَلَى
ٱلْمُؤْمِنِينَ حَرَجٌ فِىٓ أَزْوَٰجِ أَدْعِيَآئِهِمْ إِذَا قَضَوْا۟ مِنْهُنَّ وَطَرًا ۚ وَكَانَ أَمْرُ ٱللَّهِ
مَفْعُولًا ٣٧ ( ఖుర్ఆన్, 'అహ్జాబ్' : 37 )

**తర్జుమా :** " ఏ వ్యక్తికయితే అల్లాహ్ మేలు చేశాడో మరియు మీరు కూడా మేలు చేశారో ఆ వ్యక్తితో మీరు ' మీ భార్యను (జైనబ్ను) మీ వైవాహిక బంధంలోనే ఉంచండి మరియు అల్లాహ్కు భయపడండి' అని అంటున్న సమయాన్ని గుర్తుకుతెచ్చుకోండి. అప్పుడు అల్లాహ్ ఏ విషయాన్నయితే బయటపెట్టబోతున్నాడో దానిని మీరు మీ హృదయంలో దాచి ఉంచారు. మీకు ప్రజల గురించి భయం ఉండినది. అయితే మీరు ఎక్కువగా భయపడేందుకు అల్లాహ్యే హక్కుదారుడు. ఎప్పుడయితే జైద్కు ఆమె పట్ల వైమనస్యం కలిగిందో అప్పుడు (ఆమె విడాకులు పొందిన తర్వాత) ఆమెతో మీ వివాహం జరిపించాము, తద్వారా విశ్వాసులకు తమ దత్తపుత్రుల భార్యలను, వారికి తమ భార్యల పట్ల వైమనస్యం కలిగినప్పుడు (విడాకుల తర్వాత) వివాహం చేసుకునే విషయంలో ఇబ్బంది ఏర్పడకుండా ఉండేందుకు. అల్లాహ్ యొక్క ఈ ఆదేశం అమలులోకి రావలసియే ఉండినది "

తమ యొక్క ఈ విశిష్టత మరియు ప్రత్యేకత కారణంగా హజ్రత్ జైనబ్ (రజి) ఇతర సతీమణులందరిలోకెల్లా తమ స్థానం పట్ల గర్వించేవారు మరియు ఇలా పలికేవారు: "మీ వివాహాలను మీ ఇంటివారు జరిపించారు. అయితే నా వివాహాన్ని అల్లాహ్ సప్తాకాశాల పై నుంచి జరిపించారు. (31)

**( 2 )** ఆవిడ (రజి) వివాహం పరదాకు సంబంధించిన ఖుర్ఆన్ వాక్యం అవతరించడానికి కారణభూతమయింది.

ఇమామ్ బుఖారీ (ర) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ద్వారా ఆయన ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించారు: " జైనబ్ వివాహం దైవప్రవక్త (స) తో జరిగినప్పుడు ఆవిడ ఆయన (స)తో పాటు ఇంటిలో ఉన్నారు. ఆయన (స) అన్నం వండించి ప్రజలను ఆహ్వానించారు. అప్పుడు ప్రజలు కూర్చుని మాటలలో పడిపోయారు. అప్పుడు దైవప్రవక్త (స) బయటికి వెళ్ళేవారు మరియు వెనుదిరిగి వచ్చేవారు. వారు ఎంతోసేపటి నుంచి సంభాషిస్తూ కూర్చున్నారు. అప్పుడు అల్లాహ్ ఈ క్రింది ఖుర్ఆన్ వాక్యాన్ని అవతరింపజేశాడు:

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تَدْخُلُوا۟ بُيُوتَ ٱلنَّبِىِّ إِلَّآ أَن يُؤْذَنَ لَكُمْ إِلَىٰ طَعَامٍ غَيْرَ نَـٰظِرِينَ إِنَىٰهُ وَلَـٰكِنْ إِذَا دُعِيتُمْ فَٱدْخُلُوا۟ فَإِذَا طَعِمْتُمْ فَٱنتَشِرُوا۟ وَلَا مُسْتَـْٔنِسِينَ لِحَدِيثٍ ۚ إِنَّ ذَٰلِكُمْ كَانَ يُؤْذِى ٱلنَّبِىَّ فَيَسْتَحْىِۦ مِنكُمْ ۖ وَٱللَّهُ لَا يَسْتَحْىِۦ مِنَ ٱلْحَقِّ ۚ وَإِذَا سَأَلْتُمُوهُنَّ مَتَـٰعًا فَسْـَٔلُوهُنَّ مِن وَرَآءِ حِجَابٍ ۚ ذَٰلِكُمْ أَطْهَرُ لِقُلُوبِكُمْ وَقُلُوبِهِنَّ ۚ وَمَا كَانَ لَكُمْ أَن تُؤْذُوا۟ رَسُولَ ٱللَّهِ وَلَآ أَن تَنكِحُوٓا۟ أَزْوَٰجَهُۥ مِنۢ بَعْدِهِۦٓ أَبَدًا ۚ إِنَّ ذَٰلِكُمْ كَانَ عِندَ ٱللَّهِ عَظِيمًا ﴿٥٣﴾

( ఖుర్ఆన్, 'అహ్జాబ్ ' : 53 )

***తర్జుమా :*** **" ఓ విశ్వాసులారా ! దైవప్రవక్త ఇళ్ళల్లో (పిలువబడకుండానే) వెళ్ళకండి, భోజనం కొరకు మీరు అనుమతించబడితే తప్ప. అయితే మీరు దాని తయారీ కొరకు వేచియుండకండి. కానీ ఒకవేళ మీరు పిలువబడిన పక్షంలో వెళ్ళిపోండి. అయితే భోంచేసిన వెంటనే లేచి వెళ్ళిపోండి. మాటలలో పడి కూర్చుండిపోకండి. దానివల్ల ప్రవక్తకు కష్టం కలుగుతుంది. కానీ ఆయన మీ**

---

అథఃసూచికలు

(31) సహీహ్ బుఖారీ : కితాబుత్తౌహీద్, హదీస్ నెం. 7420

**పట్ల సిగ్గుపడతారు. కానీ అల్లాహ్ సత్యమైన విషయాన్ని పేర్కొనే విషయంలో సిగ్గుపడడు. మీరు వారిని (దైవప్రవక్త (స) సతీమణులను) ఏదయినా వస్తువును అడిగే పక్షంలో పరదా వెనుక నుంచి అడగండి. ఇది మీ హృదయాల మరియు వారి హృదయాల పరిశుద్ధత కొరకు దోహదపడుతుంది. అలాగే దైవప్రవక్తకు కష్టం కలిగించడం మీ కొరకు ధర్మసమ్మతం కాదు. అలాగే ఆయన తర్వాత ఆయన భార్యలను ఎప్పుడయినా వివాహం చేసుకోవడమూ మీ కొరకు ధర్మసమ్మతం కాదు. ఇది అల్లాహ్ దృష్టిలో చాలా పెద్ద (పాపంతో కూడిన) విషయం "**

ఈ ఖుర్‌ఆన్ వాక్యం అవతరించిన తర్వాత పరదాను పాటించడం విధి గావించబడింది. అప్పుడు ప్రజలు ఇళ్ళకు వెనుదిరిగి వెళ్ళారు. (32)

**( 3 )** దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తమ సతీమణులలో దానధర్మాలు చేసే విషయంలో మరియు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసే విషయంలో ఆవిడను ప్రశంసించారు.

ఇమామ్ ముస్లిమ్ (ర) హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: దైవప్రవక్త (స) ఈ విధంగా పేర్కొన్నారు: "మీలో ఎవరి చెయ్యి అయితే అన్నింటికంటే పొడవైనదో ఆవిడ అందరికంటే ముందు వచ్చి నన్ను కలుస్తారు" హజ్రత్ ఆయిషహ్ (రజి) ఈ విధంగా పేర్కొన్నారు: దైవప్రవక్త (స) సతీమణులు తమ చేతులను తెరచి తమలో ఎవరి చెయ్యి అందరికంటే పొడవైనదో పరిశీలించసాగారు. " వారు ఈ విధంగా పేర్కొన్నారు: " మాలో అందరికంటే జైనబ్ చెయ్యి పొడవైనది. ఎందుకంటే ఆవిడ (రజి) తమ చేతులతో కష్టపడి సంపాదించేవారు మరియు దానధర్మాలు చేసేవారు. (33)

**( 4 )** హజ్రత్ జైనబ్ (రజి) విశిష్టతలలో చేరియున్న మరొక విషయమేమిటంటే హజ్రత్ ఆయిషహ్ (రజి) ఆవిడ విషయంలో ఈ విధంగా పేర్కొన్నారు: " నేను ధర్మంలో అందరికంటే ఉత్తమురాలయిన, అల్లాహ్ పట్ల అందరికంటే ఎక్కువగా భయపడే, అందరికంటే సత్యసంధురాలయిన, అందరికంటే ఎక్కువగా బంధుత్వాలను కొనసాగిస్తూ బంధువులతో ఉత్తమ రీతిలో వ్యవహరించే, అందరికంటే ఎక్కువగా దానధర్మాలు చేసే, దేనినయితే దానం చేయడం జరుగుతున్నదో దాని విషయంలో అందరికంటే ఎక్కువగా తనను తాను నిమగ్నం కావించుకునే మరియు అల్లాహ్ సామీప్యాన్ని పొందే జైనబ్ ను మించిన మరే ఇతర మహిళనూ చూడలేదు. " (34)

---

**అథఃసూచికలు**

(32) సహీహ్ బుఖారీ : కితాబుత్తఫ్సీర్ , హదీసు నెం. 4792

(33) సహీహ్ ముస్లిమ్ : కితాబె ఫజాయిలుస్సహాబహ్, హదీస్ నెం. 3452

**( 8 ) జువైరియహ్ బిన్తె హారిస్** బిన్ జరార్ బిన్ హబీబ్ బిన్ ఖుజైమహ్ ఖజాఇయహ్ ముస్తలఖియహ్ బనూ ముస్తలఖ్ యుద్ధంలో (మరీసీత్ యుద్ధం) హి|జ్రీ. 5 లో లేదా 6 లో బంధించబడ్డారు. ఆవిడ (రజి) సాబిత్ బిన్ ఖైస్ కు లభించారు. ఆయన జువైరియహ్ తో స్వాతంత్ర్యపు ఒడంబడిక (మకాతిబహ్) చేసుకున్నారు (35) దైవప్రవక్త (స) ముకాతబహ్ యొక్క నిర్ణీత సొమ్మును చెల్లించి ఆవిడను వివాహం చేసుకున్నారు. ఆయన (స) కంటే ముందు ఆవిడ (రజి) వివాహం ముసాఫిత్ బిన్ సఫ్వాన్ తో జరిగింది. ఆయన ఆ యుద్ధంలో హతమార్చబడ్డారు. జువైరియహ్ (రజి) కారణంగా ముస్లింలు ఆవిడ వంశానికి చెందిన వంద మంది ఖైదీలను విడుదల చేయించారు. తమ జాతి ప్రజలపై ఆవిడ (రజి) శుభం ఎంతగానో ఉండినది. ఆవిడ (రజి) మరణం హి|జ్రీ. 50 లో సంభవించినది.

**హజ్రత్ జువైరియహ్ (రజి) గారి విశిష్టతలు మరియు ప్రశంసనీయ లక్షణాలు**

**( 1 )** హజ్రత్ జువైరియహ్ (రజి) అత్యధికంగా అల్లాహ్‌ను ఆరాధించేవారు మరియు జిక్ర్ (అల్లాహ్ నామస్మరణం) చేసేవారు.

ఇమామ్ ముస్లిమ్ (ర) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ద్వారా హజ్రత్ జువైరియహ్ (రజి) నుంచి ఈ విధంగా ఉల్లేఖించారు: దైవప్రవక్త (స) ఫజ్ర్ నమాజ్ కొరకు ఆవిడ వద్ద నుంచి బయలుదేరారు. అప్పుడు ఆవిడ తమ ఆరాధనా స్థలంలో ఆరాధనలో నిమగ్నులయి ఉన్నారు. ఆ తర్వాత దైవప్రవక్త (స) చాష్త్ వేళ ముగిసిన అనంతరం వెనుదిరిగి వచ్చారు. అప్పుడు ఆవిడ (రజి) అదే స్థలంలో కూర్చుని ఉన్నారు. దైవప్రవక్త (స) ఈ విధంగా వాకబు చేశారు: " మీరు నేను మిమ్మల్ని ఏ స్థితిలోనయితే విడచిపెట్టి వెళ్ళానో అదే స్థితిలో ఇప్పటివరకు ఉన్నారా? " ఆవిడ (రజి) ఇలా పలికారు: " అవును. " దైవప్రవక్త (స) ఇలా పేర్కొన్నారు: " మీ వద్ద నుంచి వెళ్ళిన తర్వాత నేను మూడు పర్యాయాలు నాలుగు వచనాలను

---

<u>అథఃసూచికలు</u>

(34) ముస్లిమ్ : కితాబె ఫజాయిలుస్సహాబహ్, హదీస్ నెం. 2422

(35) 'ముకాతబహ్' అనగా బానిస యొక్క యజమాని 'వాయిదాల చొప్పున నిర్ణీత ధనాన్ని చెల్లించే పక్షంలో నీవు స్వతంత్రుడవు' అని ఏకీభవించడం మరియు ఒప్పందం చేసుకోవడం.

పఠించాను. అవి ఎటువంటివంటే ఒకవేళ ఉదయం నుంచి మీరు ఏదయితే పఠించారో ఆ వచనాలతో వీటిని తూచి చూసిన పక్షంలో ఈ వచనాలు భారంగా తూగుతాయి. ఆ వచనాలు: **"సుబ్‌హానల్లాహి వబిహమ్‌దిహీ అదద ఖల్‌ఖిహీ వ రిజా నఫ్‌సిహీ వ జినతి అర్‌షిహీ వ మిదాద కలిమాతిహీ "** (36)

**( 2 )** దైవప్రవక్త (స) ఆవిడకు 'జువైరియహ్' అని పేరు పెట్టారు. వాస్తవానికి ఆవిడ (రజి) పేరు బర్రహ్.

---

అథఃసూచికలు

(36) సహీహ్ ముస్లిమ్ : కితాబుజ్జిక్ర్ వద్దుఆ, హదీస్ నెం. 2726

**( 9 ) ఉమ్మె హబీబహ్ రమ్‌లహ్ బిన్‌తె అబూ సుఫ్‌యాన్** సఖ్ర్ బిన్ హరబ్ బిన్ ఉమయ్యహ్ బిన్ అబ్దె షమ్స్ బిన్ అబ్దె మునాఫ్ ఉమవియహ్. ఆవిడ మాతృమూర్తి సఫియ్యహ్ బిన్‌తె అబుల్ ఆస్ బిన్ ఉమయ్యహ్. దైవదౌత్యానికి 17 సంవత్సరాల ముందు ఆవిడ (రజి) పుట్టారు. ఆవిడ (రజి) తమ భర్త అయిన ఉబైదుల్లాహ్ బిన్ జహష్ అసదీ తో కలిసి ఇస్లాంను స్వీకరించారు. వారిద్దరూ అబీసీనియా వైపుకు హిజ్‌రత్ చేశారు. అక్కడ హబీబహ్ పుట్టారు. ఆవిడ (రజి) భర్త అబీసీనియాలో క్రైస్తవాన్ని స్వీకరించారు. కానీ ఆవిడ (రజి) ఇస్లాం ధర్మంపై నిలకడగా ఉన్నారు. ఆవిడ (రజి) మదీనహ్‌కు హిజ్‌రత్ చేసి వచ్చారు. అల్లాహ్ ఆవిడకు మొదటి భర్తకు బదులుగా సమాజంలోనే అత్యుత్తమ వ్యక్తి అయిన దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) ను ప్రసాదించాడు. ఆవిడ (రజి) వంశం రీత్యా దైవప్రవక్త (స) సతీమణులలో దైవప్రవక్త (స) కు అత్యంత సమీప బంధుత్వాన్ని కలిగియున్నవారు. ఇద్దరి వంశం అబ్దె మునాఫ్ వద్దకు చేరి కలుస్తుంది. ఆవిడ (రజి) మరణం హి.జీ. 44 లో సంభవించింది.

**హజ్‌రత్ ఉమ్మె హబీబహ్ (రజి) గారి విశిష్టతలు మరియు ప్రశంసనీయ లక్షణాలు**

**( 1 )** ఆవిడ (రజి) తండ్రి అయిన అబూ సుఫ్‌యాన్ ముస్లింలు మరియు ఖురైషీయుల మధ్య జరిగిన సంధి ఒప్పందం యొక్క కాలవ్యవధిని పెంచే ఉద్దేశ్యంతో మదీనహ్‌కు వచ్చినప్పుడు ఆవిడ (రజి) దైవప్రవక్త (స) యొక్క దుప్పటిని గౌరవించడంలో భాగంగా తమ తండ్రిని దాని మీద కూర్చోనివ్వలేదు. ఎందుకంటే ఆ సమయం వరకు అబూ సుఫ్‌యాన్ ఇస్లాంను స్వీకరించలేదు.

**( 2 )** అబీసీనియా వైపుకు ముస్లింలు రెండవ పర్యాయం చేసిన హిజ్‌రత్ ప్రయాణంలో ఈవిడ (రజి) కూడా చేరియున్నారు. (37)

అధఃసూచికలు

(37) దైవప్రవక్త హజ్‌రత్ ముహమ్మద్ (స) అబీసీనియా వైపుకు హిజ్‌రత్ చేసినవారిని ప్రశంసించారు. వారికి రెండు పర్యాయాలు హిజ్‌రత్ చేయడానికి సమానమైన స్థాయిని ప్రసాదించారు. చూడండి : సహీహ్ ముస్లిమ్ : కితాబె ఫజాయిలుస్సహాబహ్, హదీస్ నెం. 2502

**( 10 ) సఫియ్యహ్ బిన్తె హుయై బిన్ అఖ్తబ్** బిన్ సఅ్యహ్. ఆవిడ మదీనహ్ లోని బనూ నజీర్ అనే యూదు తెగతో సంబంధాన్ని కలిగియున్నారు. అలాగే ఈవిడ (రజి) హారూన్ బిన్ ఇమ్రాన్ సంతతికి చెందినవారు. ఇస్లాంను స్వీకరించడానికి ముందు సలామ్ బిన్ మిష్కమ్ ఈవిడ (రజి) భర్త. ఆయన చనిపోయిన తర్వాత కినానహ్ బిన్ అబుల్ హఖీఖ్ ఆవిడను వివాహం చేసుకున్నారు. ఆయన ఖైబర్ యుద్ధంలో హతమార్చబడ్డారు. అప్పుడు ఆవిడ (రజి) బంధించబడి దహియ్యహ్ కల్బీ (రజి) వంతుగా లభించారు. దహియ్యహ్ కల్బీ (రజి) ఆవిడతో ముకాతబహ్ గా పిలువబడే ఒడంబడికను చేసుకున్నారు. దైవప్రవక్త (స) ముకాతబహ్ నిర్ణీత సొమ్మును చెల్లించి ఆవిడను విడుదల చేయించి వివాహం చేసుకున్నారు. అలాగే ఆవిడకు ప్రసాదించబడిన స్వాతంత్ర్యాన్నే మహర్ గా నిర్ణయించారు. ఆవిడ (రజి) మరణం హి్రజీ. 52 లో సంభవించింది.

**హజ్రత్ సఫియ్యహ్ బిన్తె హుయై (రజి) గారి విశిష్టతలు మరియు ప్రశంసనీయ లక్షణాలు**

**( 1 )** దైవప్రవక్త సతీమణి, దైవప్రవక్త కుమార్తె మరియు దైవప్రవక్త సోదరుని కుమార్తె.

ఇమామ్ తిర్మిజీ (ర) హజ్రత్ అనస్ (రజి) ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: హజ్రత్ సఫియ్యహ్ (రజి) కు హజ్రత్ హఫ్సహ్ (రజి) తన గురించి 'యూదుడికి చెందిన అమ్మాయి' అని పేర్కొన్నట్లుగా తెలుసుకున్నప్పుడు రోదించసాగారు. దైవప్రవక్త (స) ఆవిడ (రజి) వద్దకు చేరుకున్నప్పుడు ఆవిడ (రజి) రోదిస్తూ కనిపించారు. ఆయన (స) " మీరు ఎందుకు ఏడుస్తున్నారు?" అని ప్రశ్నించగా ఆవిడ (రజి) ఇలా పలికారు: " హఫ్సహ్ నేను యూదుడికి చెందిన అమ్మాయినని పేర్కొన్నారు" అప్పుడు దైవప్రవక్త (స) ఇలా పేర్కొన్నారు: " మీరయితే దైవప్రవక్త కుమార్తె. మీ పినతండ్రి దైవప్రవక్త. అలాగే మీరు దైవప్రవక్త సతీమణి. మరి ఆవిడ ఏ విషయంలో మీ ముందు గర్విస్తారు?" ఆ తర్వాత దైవప్రవక్త (స) ఇలా పేర్కొన్నారు: " హఫ్సహ్ ! అల్లాహ్‌కు భయపడండి. " (38)

---

**అథఃసూచికలు**

(38) తిర్మిజీ : కితాబుల్ మనాఖిబ్, హదీస్ నెం. 3892. (అనగా మీ తండ్రి హారూన్ (అ), మీ పినతండ్రి మూసా (అ). మీరు నా సతీమణి). 'తిర్మిజీ' అనే హదీసు గ్రంథంలోని హదీస్ నెం. 3892 లో ఈవిధంగా పేర్కొనబడి ఉంది: దైవప్రవక్త (స) హజ్రత్ సఫియ్యహ్ (రజి)తో ఇలా పేర్కొన్నారు: " 'మీరిద్దరూ నా కంటే ఉత్తములు ఎలా కాగలరు? నా భర్త ముహమ్మద్ (స), నా తండ్రి హారూన్ (అ) మరియు నా పినతండ్రి మూసా (అ). ' అని మీరు ఎందుకు పలకలేదు? "

**( 2 )** దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) హజ్రత్ సఫియ్యహ్ (రజి) ను సత్యసంధురాలిగా పేర్కొన్నారు. దైవప్రవక్త (స) ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న సమయంలో హజ్రత్ సఫియ్యహ్ (రజి) దైవప్రవక్త (స) తో ఇలా పలికారు: " అల్లాహ్ సాక్షిగా ! ఓ దైవప్రవక్తా (స)! మీకు సోకిన వ్యాధి నాకు సోకాలని నేను కోరుకుంటున్నాను'' అప్పుడు దైవప్రవక్త (స) సతీమణులలో హజ్రత్ సఫియ్యహ్ (రజి) తప్ప మిగిలినవారు ఆవిడ వైపు దృష్టి నిలిపి చూడగా దైవప్రవక్త (స) ఇలా పేర్కొన్నారు: " మీరు ఈవిడను దోషభరితమైనవారిగా భావించారా? ఏ అస్తిత్వం అధీనంలోనయితే నా ప్రాణముందో దాని సాక్షిగా! ఆవిడ సత్యసంధురాలు'' (39)

<u>అథఃసూచికలు</u>

(39) ముసన్నఫ్ అబ్దుర్రజ్జాఖ్, 11 / 431, హదీస్ నెం. 20922, తబఖాత్ ఇబ్నె సఅద్, 8 / 128 )

(40) అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ ఆవిడ సోదరి అయిన ఉమ్మె ఫజల్ బిన్తె హారిస్ భర్త. ఈ రీత్యా మైమూనహ్ (రజి) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కు పిన్ని అవుతారు.

123 ◻◻◻◻◻◻ copy.indd 53 1/20/19 4:28 PM

**( 11 ) మైమూనహ్ బిన్తె హారిస్** బిన్ హజన్ బిన్ ఆమిర్ బిన్ సత్సఅహ్ హిలాలియహ్. ఆవిడ (రజి) మాతృమూర్తి పేరు హింద్ బిన్తె ఔఫ్. మొదట ఆవిడ (రజి) వివాహం మస్ఊద్ బిన్ ఔఫ్ సఖఫీ తో జరిగింది. ఆ తర్వాత రెండవ వివాహం అబూ రహమ్ బిన్ అబ్దుల్ ఉజ్జా తో జరిగింది. ఆయన మరణించినప్పుడు మైమూనహ్ (రజి) పర్యవేక్షకులయిన హజ్రత్ అబ్బాస్ (రజి) (40) దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) తో ఆవిడ (రజి) వివాహం జరిపించారు. మక్కహ్ కు సమీపంలో ఉన్న 'సర్ఫ్ ' అనే ప్రాంతంలో దైవప్రవక్త (స) మరియు హజ్రత్ మైమూనహ్ (రజి) ల మొదటి రాత్రి గడిచింది. దైవప్రవక్త (స) అందరికంటే చివర హి.శ్రీ. 7 లో ఉమ్రతుల్ ఖజా సందర్భంలో ఆవిడను వివాహం చేసుకున్నారు.

**హజ్రత్ మైమూనహ్ (రజి) గారి విశిష్టతలు మరియు ప్రశంసనీయ లక్షణాలు**

**( 1 )** దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఆవిడ (రజి) విశ్వాసం విషయంలో సాక్ష్యం పలికారు.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) దైవప్రవక్త (స) ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించారు: " దైవప్రవక్త (స) సతీమణి మైమూనహ్, ఆవిడ సోదరి అయిన ఉమ్మె ఫజల్ బిన్తె హారిస్, ఆవిడ సోదరి అయిన, హమ్జా సతీమణి అయిన సల్మా బిన్తె హారిస్, ఆవిడ యొక్క అఖ్యాఫీ సోదరి ( వేర్వేరు తండ్రులను మరియు ఒకే తల్లిని కలిగియున్న సోదరీమణులను 'అఖ్యాఫీ సోదరీమణులు' అని పేర్కొంటారు) అయిన అస్మా బిన్తె అమీస్... వీరందరూ విశ్వసించిన సోదరీమణులు. **(41)**

**( 2 )** హాకిమ్ హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు: " నా పిన్ని అయిన మైమూనహ్ పేరు 'బర్రహ్'. దైవప్రవక్త (స) ఆవిడ పేరును మార్చి 'మైమూనహ్' అని పెట్టారు. **(42)**

---

**అథఃసూచికలు**

**(41)** ముస్తద్రక్ హాకిమ్ : **4 / 32 - 33.** హాకిమ్ ఈ హదీసును 'సహీహ్' అని పేర్కొన్నారు. జహబీ ఆయనతో ఏకీభవించారు. అల్బానీ సైతం ఈ హదీసును 'సహీహ్' అని పేర్కొన్నారు. 'సహీహుల్ జామిఉస్సగీర్' : **2763**, సిల్సిలతుల్ అహాదీసుస్సహీహహ్ : **1764**

**(42)** సహీహ్ ముస్లిమ్ అన్ అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు : **2141**,

'ముస్తద్రక్ హాకిమ్' అనే గ్రంథంలో హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ద్వారా ఈ హదీసు ఉల్లేఖించబడి ఉంది. **4 /30**

# విశ్వాసుల మాతృమూర్తుల ధర్మసందేశ ప్రచార కార్యకలాపాలు

అల్లాహ్ తరఫున సందేశమివ్వడమనేది విశ్వాసుల మాతృమూర్తుల (దైవప్రవక్త (స) సతీమణుల) అత్యున్నత లక్ష్యంగా ఉండినది. కనుక ఏదయినా హదీసు వారికి తెలిసిన పక్షంలో లేదా దైవప్రవక్త (స)ను ఏదయినా పని చేస్తూ ఉండగా చూసినా, ఎలాగయితే విన్నారో లేదా ఎలాగయితే దైవప్రవక్త (స) చేస్తూ ఉండగా చూశారో దానిని ఖచ్చితంగా అదే రీతిలో ఇతరులకు చేరవేసేందుకై వారు ధర్మప్రచారాన్ని ఆరంభించేవారు. ఎందుకంటే " మా నుంచి ఏదయినా మాటను విన్నప్పుడు ఖచ్చితంగా అదే రీతిలో దానిని ఇతరులకు చేరవేసే దాసుడిని (లేదా దాసిని) అల్లాహ్ సుభిక్షంగా ఉంచుగాక" అని దైవప్రవక్త (స) పలికిన వాక్కును వారు నిత్యం గుర్తుంచుకునేవారు. ఎందుకంటే ఎప్పుడయినా వినే వ్యక్తితో పోలిస్తే ఎవరికయితే చేరవేయడం జరుగుతుందో ఆ వ్యక్తికి ఆ మాట ఎక్కువగా గుర్తుండడం జరుగుతుంది. (43)

దైవప్రవక్త సతీమణులు జ్ఞాన విస్తృతి మరియు ధర్మావగాహన విషయంలో ప్రత్యేకతను కలిగియుండేవారు. అందుకే ఇస్లామీయ ధర్మశాస్త్ర పండితులు వారి ద్వారా ప్రజలందరికీ ప్రయోజనదాయకమైన విషయాలకు సంబంధించిన ఆదేశాలను నేర్చుకున్నారు. జీవిత చరిత్ర గ్రంథాలలో పేర్కొనబడిన ఎన్నో సంఘటనల ద్వారా విదితమయ్యే విషయమేమిటంటే విశ్వాసుల మాతృమూర్తులు (దైవప్రవక్త (స) సతీమణులు) ఇతరులకు ఉపదేశించే విషయంలో, మంచిని ఆదేశించడానికి మరియు చెడు నుంచి వారించడానికి సంబంధించిన బాధ్యత విషయంలో తమ పాత్రను నిర్వహించారు. ప్రారంభపు దైవవాణి (వహీ) అవతరించే సమయంలో అల్లాహ్ వైపుకు పిలుపు విజయం సాధించడానికి దోహదపడిన కారణాలలో ఒకటి హజ్రత్ ఖదీజహ్ (రజి) దైవప్రవక్త (స) కు సాంత్వన కలిగించడం, ఆయనను అందరికంటే ముందుగా విశ్వసించడం, తమ సంపద ద్వారా మరియు తమ ప్రాణం ద్వారా ఆయన(స)కు సహకరించడమని మేము పేర్కొంటే అది అతిశయోక్తి కాజాలదు. ప్రారంభపు దైవవాణి (వహీ) అవతరించిన సమయంలో దైవప్రవక్త (స) హృదయాన్ని దృఢతరం గావించిన ఆవిడ (రజి) అత్యుత్తమ సతీమణి. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) హజ్రత్ ఖదీజహ్ (రజి) చేసిన ఆ

**అథఃసూచికలు**

**(43)** 'సహీహుల్ జామిఉస్సగీర్, హదీస్ నెం. **6764**

మేలు గురించి ప్రస్తావిస్తూ ఇలా పలికేవారు: " ప్రజలు నన్ను విశ్వసించని కాలంలో ఆవిడ నన్ను విశ్వసించారు. ప్రజలు నన్ను తిరస్కరించిన కాలంలో ఆవిడ నన్ను ధృవీకరించారు. ప్రజలు నన్ను సంపదకు దూరం చేసినప్పుడు ఆవిడ తమ సంపదలో భాగస్వామిగా చేశారు" (44) అల్లాహ్ ధర్మాన్ని వ్యాపింపజేయడంలో ఆవిడ (రజి) పాత్ర ఎంతగానో ఉంది. ఆ కారణంగా అల్లాహ్ ఆవిడ (రజి) పట్ల సంతుష్టి చెందాడు.

ఇక హజ్రత్ ఆయిషహ్ సిద్దీఖహ్ బిన్తె అబూబకర్ సిద్దీఖ్ (రజి) విషయానికొస్తే ఆవిడ (రజి) దైవప్రవక్త (స) నుంచి ఎన్నో హదీసులను గుర్తుపెట్టుకున్నారు, తద్వారా వాటిని ప్రజలలో వ్యాపింపజేసేందుకు. అందుకే ఇస్లామీయ ధర్మశాస్త్ర పండితులు (ఫుఖహా) , ఇస్లామీయ పండితులు మిరయు ఎంతోమంది ఆవిడ (రజి) ద్వారా ప్రయోజనం పొందారు మరియు ఆవిడ (రజి) ద్వారా ఎన్నో ఆదేశాలను మరియు మర్యాదలను ఉల్లేఖించారు. చివరకు ఇస్లామీయ ధర్మశాస్త్రీయ ఆదేశాలలో నాల్గవ వంతు భాగం ఆవిడ (రజి) ద్వారానే ఉల్లేఖించబడిందని చెప్పబడుతుంది. దైవప్రవక్త సహచరులు (రజి) మరియు వారి అనుచరులయిన ఇస్లామీయ పండితులు హజ్రత్ ఆయిషహ్ (రజి) ను మరియు ఆవిడ (రజి) జ్ఞానాన్ని ప్రశంసించారు. మస్రూఖ్ ఈవిధంగా పేర్కొన్నారు: " నేను గొప్ప గొప్ప దైవప్రవక్త సహచరులలో (రజి) ఎంతోమంది గురువులను హజ్రత్ ఆయిషహ్ (రజి) ను ఇస్లాంలో వారసత్వ సంపదకు సంబంధించి ప్రశ్నిస్తూ ఉండగా చూశాను " హజ్రత్ మస్రూఖ్ ఏదయినా హదీసును హజ్రత్ ఆయిషహ్ (రజి) ద్వారా ఉల్లేఖిస్తున్నప్పుడు ఈ విధంగా పలికేవారు: " సిద్దీఖహ్ బిన్తె సిద్దీఖ్, అల్లాహ్ కు ప్రియమైన ప్రవక్త (స) కు ప్రియమైనవారు, సప్తాకాశాల నుంచి శీలపవిత్రతకు సంబంధించిన ప్రకటనను పొందిన వ్యక్తి (ఆయిషహ్ (రజి)) నాకు తెలియజేశారు. ఆవిడ (రజి) మాటను నేను అసత్యమైనదిగా పేర్కొంటూ తిరస్కరించలేదు" (45)

అతా బిన్ అబూ రబాహ్ ఈ విధంగా పేర్కొన్నారు: " ఆయిషహ్ (రజి) ప్రజలందరిలోకెల్లా గొప్ప ఇస్లామీయ ధర్మశాస్త్ర పండితురాలు, ఇస్లామీయ పండితురాలు మరియు అందరిలోకెల్లా గొప్పగా అభిప్రాయాన్ని తెలియజేసే మహిళ " (ముస్తద్రక్ హాకిమ్, హదీస్ నెం. 6748, అల్ ఇస్తీఆబ్ : 4 / 1883 )

---

అథఃసూచికలు

(44) అల్ ఇస్తీఆబ్ లి ఇబ్నె అబ్దుల్ బిర్ర్, 1 / 589

(45) సియర్ అత్లాముున్నుబలా, 2 / 181

హషామ్ బిన్ ఉర్వహ్ తమ తండ్రి అయిన ఉర్వహ్ ద్వారా ఆయన ఈ విధంగా పేర్కొన్నట్లుగా ఉల్లేఖించారు: " నేను ఇస్లామీయ ధర్మశాస్త్రం, వైద్యం మరియు కవిత్వం విషయంలో హజ్రత్ ఆయిషహ్ (రజి) కంటే ఎక్కువగా జ్ఞానాన్ని కలిగియున్న వ్యక్తిని చూడలేదు" **(46)**

అబ్దుల్లాహ్ బిన్ ఉబైద్ బిన్ ఉమైర్ ఈ విధంగా పేర్కొన్నారు: " ఆవిడ ఏ వ్యక్తికి మాతృమూర్తియో ఆ వ్యక్తే దీనిపట్ల (ఆవిడ (రజి) మరణం పట్ల) దుఃఖిస్తాడు" (అనగా ప్రతి ముస్లిం ఆవిడ (రజి) మరణం పట్ల తప్పక దుఃఖాన్ని కలిగియున్నాడు) **(47)**

హజ్రత్ ఆయిషహ్ (రజి) గారి ధర్మప్రచార కార్యకలాపాలకు సంబంధించిన ఒక సంఘటన ఈ విధంగా ఉల్లేఖించబడింది: హజ్రత్ హఫ్సహ్ బిన్తె అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ ఆవిడ (రజి) వద్దకు వచ్చారు. ఆమె శరీరం మీద పల్చటి ఓణీ ఉంది. దాని ద్వారా ఆమె నుదురు బహిర్గతమవసాగింది. హజ్రత్ ఆయిషహ్ (రజి) ఆ ఓణీని చించివేసి ఈ విధంగా పలికారు: " అల్లాహ్ 'నూర్' అనే సూరహ్‌లో ఏదయితే అవతరింపజేశాడో దాని గురించి మీకు తెలియదా? " ఆ తర్వాత హజ్రత్ ఆయిషహ్ (రజి) మరొక ఓణీని తెప్పించి దానిని ఆమెకు తొడిగింపజేశారు.

హజ్రత్ ఆయిషహ్ (రజి) మహిళలకు ఉపదేశిస్తూ ఇలా పేర్కొనేవారు: " ఓ మహిళలారా ! మీ ప్రభువయిన అల్లాహ్‌కు భయపడండి. అలాగే మంచి రీతిలో వుజూ చేయండి, మీ నమాజులను స్థాపించండి, మీరు చెల్లించవలసియున్న జకాత్ ను హృదయపూర్వకంగా సంతోషంగా ఇవ్వండి. అలాగే ఇష్టాయిష్టాల విషయంలో మీ భర్తల పట్ల విధేయత చూపండి మరియు వారి మాటను వినండి "

హజ్రత్ ఆయిషహ్ (రజి) ఈ విధంగా పేర్కొనేవారు: " మహిళపై అల్లాహ్ తరపున ప్రతినిధి (ఖలీఫహ్) ఆమె భర్తయే. ఆమె భర్త ఆమె పట్ల సంతుష్టి చెందినట్లయితే అల్లాహ్ ఆమె పట్ల సంతుష్టి చెందుతాడు. ఒకవేళ ఆమె భర్త ఆమె పట్ల అప్రసన్నుడయిన పక్షంలో అల్లాహ్ మరియు ఆయన దూతలు సైతం ఆమె పట్ల అప్రసన్నులవుతారు. ఎందుకంటే ఆమె తన ఇష్టం విషయంలో తన భర్తను వివశునిగా చేస్తోంది. "

---

**అథఃసూచికలు**

**(46)** అల్ ఇస్తీఆబ్ : **4 / 1883**

**(47)** సియర్ అత్‌లాముస్నుబలా, **2 / 185**

హజ్రత్ ఆయిషహ్ (రజి) చే వెలువడిన సువర్ణ సూక్తులలో చేరియున్న ఒక సూక్తి ఈ విధంగా ఉంది: " భార్యపై భర్త కలిగియున్న హక్కు ఏమిటంటే ఆమె తన శీలసంపదను అతడి కొరకు పరిరక్షించుకోవాలి, అతడి అప్రసన్నత నుంచి తనను తాను రక్షించుకోవాలి, అతడిని సంతోషపరిచే వస్తువులను, విషయాలను అన్వేషించడంలో నిమగ్నమవాలి, అతడి సంపాదనను పరిరక్షించాలి, అతడి ఏ ఆదేశాన్నీ ధిక్కరించరాదు. అలాగే ఆమె తన అస్తిత్వం విషయంలో అతడిని పరిరక్షించాలి. (అనగా తన అస్తిత్వం విషయంలో అవినీతికి పాల్పడకూడదు). (48) "

జైనబ్ బిన్తె జహష్ (రజి)కు దైవప్రవక్త (స) జీవితకాలంలో మరియు ఆయన (స) పరమపదించిన తర్వాత ఆయన (స) సున్నత్‌ల ప్రకారం ఆచరించే విషయంలో విశ్వసించిన ప్రతి పురుషుడు మరియు స్త్రీ కొరకు ఇస్లామీయ పండితురాలిగా, ఆచరించేవారుగా, ప్రసంగీకురాలిగా మరియు శ్రేయస్సును కాంక్షించేవారిగా స్థాయి ప్రాప్తమయింది. ఆవిడ (రజి) అల్లాహ్ అప్రసన్నతకు దోహదం చేసే ప్రతి వస్తువు నుంచి తమ చెవులను, కనులను పరిరక్షించుకున్నారు. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) హజ్రత్ ఆయిషహ్ (రజి) పై కొందరు అపనింద మోపినప్పుడు ఆవిడ (రజి) గురించి వాకబు చేసినప్పుడు హజ్రత్ జైనబ్ (రజి) ఇలా పేర్కొన్నారు: " నేను నా చెవులను మరియు చూపులను పరిరక్షించుకుంటాను. నాకు ఆవిడ గురించిన మంచి మాత్రమే తెలుసు"

విశ్వాసుల మాతృమూర్తి అయిన హజ్రత్ మైమూనహ్ బిన్తె హారిస్ ఇస్లామీయ ధర్మశాస్త్రీయ ఆదేశాల విషయంలో కొన్ని హదీసులను ముస్లిం సమాజానికి చేరవేశారు. ఉదాహరణకు 'యౌమె అరఫహ్' గా పిలువబడే రోజు దైవప్రవక్త (స) ఉపవాసంతో ఉన్నారో లేదో అనే విషయంలో ప్రజలు సందిగ్ధతకు గురయ్యారు. అప్పుడు హజ్రత్ మైమూనహ్ (రజి) దైవప్రవక్త (స) వద్దకు పాలు పంపారు. ఆ సమయంలో దైవప్రవక్త (స) తమ స్థానంలో నిల్చునే ఉన్నారు. దైవప్రవక్త (స) ప్రజల ముందు దానిని త్రాగారు. (49)

ఆవిడ (రజి) లైంగిక కార్యంలో పాల్గొన్న తర్వాత పవిత్రతను పొందేందుకై చేసే పవిత్ర స్నానం (గుస్లె జనాబత్) విషయంలో దైవప్రవక్త (స) విధానాన్ని ఉల్లేఖించారు. (50)

---

**అధఃసూచికలు**

(48) సియర్ అత్‌లాముస్నుబలా, 2 / 185

(49) సహీహ్ ముస్లిమ్ : కితాబుస్సౌమ్, హదీస్ నెం. 1989

హజ్రత్ మైమూనహ్ (రజి) ముస్లిం సమాజానికి చెందిన శ్రేయోభిలాషులలో మరియు ప్రసంగీకులలో ఒకరుగా పరిగణించబడతారు. అల్లాహ్ వారి పట్ల మరియు ఇతర విశ్వాసుల మాతృమూర్తుల పట్ల సంతుష్టి చెందుగాక ! ఆమీన్ !

అథఃసూచికలు

(50) సహీహ్ ముస్లిమ్ : కితాబుల్ హైజ్, హదీస్ నెం. 317

# విశ్వాసుల మాతృమూర్తులకు సంబంధించి కొంత సర్వసామాన్య అవగాహన

దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సతీమణులలో హజ్రత్ ఖదీజహ్ (రజి) మరియు హజ్రత్ జైనబ్ బిన్తె ఖుజైమహ్ (రజి) లు తప్ప మిగిలినవారందరి మరణం ఆయన (స) మరణం తర్వాత సంభవించింది. కేవలం హజ్రత్ ఖదీజహ్ (రజి) మరియు హజ్రత్ జైనబ్ బిన్తె ఖుజైమహ్ (రజి) ల మరణం మాత్రమే దైవప్రవక్త (స) జీవితకాలంలో సంభవించింది.

హజ్రత్ ఖదీజహ్ (రజి) మరియు హజ్రత్ మైమూనహ్ (రజి) లు తప్ప దైవప్రవక్త (స) సతీమణులలో అందరూ 'జన్నతుల్ బఖీత్ ' అనే శ్మశానవాటికలో ఖననం చేయబడ్డారు. కేవలం హజ్రత్ ఖదీజహ్ (రజి) మక్కాహ్‌లో హజూన్ అనే ప్రదేశంలో ఖననం చేయబడ్డారు. హజ్రత్ మైమూనహ్ (రజి) 'తన్ఈమ్' అనే ప్రాంతానికి సమీపంలో 'సర్ఫ్' అనే ప్రదేశంలో ఖననం చేయబడ్డారు. ఈ ప్రదేశంలోనే దైవప్రవక్త (స) ఆవిడ (రజి) తో వివాహానంతరం మొదటిరాత్రి గడిపారు.

దైవప్రవక్త (స) యొక్క పదిమంది సతీమణులు తండ్రి తరఫున ఆయన (స)తో వంశపరంపరలో కలుస్తారు. వారు : ఉమ్మె హబీబహ్ (రజి), ఖదీజహ్ (రజి), ఉమ్మె సల్మహ్ (రజి), ఆయిషహ్ (రజి), హఫ్సహ్ (రజి), సౌదహ్ (రజి), జైనబ్ బిన్తె జహష్ (రజి), జువైరియహ్ (రజి), జైనబ్ బిన్తె ఖుజైమహ్ (రజి) మరియు మైమూనహ్ (రజి). కేవలం హజ్రత్ జైనబ్ బిన్తె జహష్ వంశం మాత్రమే తల్లిదండ్రులిద్దరి తరఫు నుంచి దైవప్రవక్త (స) వంశపరంపరతో కలుస్తుంది. ఎందుకంటే ఆవిడ (రజి) మాతృమూర్తి దైవప్రవక్త (స) మేనత్త అయిన ఉమైమహ్ బిన్తె అబ్దుల్ ముత్తలిబ్. తండ్రి తరఫున ఆవిడ (రజి) వంశం ఖుజైమహ్ బిన్ ముద్రికహ్ బిన్ ఇల్యాస్ ద్వారా కలుస్తుంది.

దైవప్రవక్త (స) మైమూనహ్ (రజి) మరియు జువైరియహ్ (రజి) ల పేర్లను స్వయంగా పెట్టారు. వాస్తవానికి వారిలో ప్రతి ఒక్కరి పేరు 'బర్రహ్ '

దైవప్రవక్త (స) తో వివాహానికి ముందు జైనబ్ బిన్తె ఖుజైమహ్ (రజి), సఫియ్యహ్ (రజి), మైమూనహ్ (రజి) మరియు ఖదీజహ్ (రజి) ల రెండు రెండు వివాహాలు జరిగి ఉన్నాయి. దైవప్రవక్త (స) సతీమణులలో కేవలం హజ్రత్ ఆయిషహ్ (రజి) మాత్రమే కన్యగా ఉన్న స్థితిలో దైవప్రవక్త (స) ఆమెను వివాహం చేసుకున్నారు.

# హదీసులను అత్యధికంగా ఉల్లేఖించే రీత్యా విశ్వాసుల మాతృమూర్తుల క్రమం (51)

## ( 1 ) ఆయిషహ్ సిద్దీఖహ్ బిన్తె అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హా

ఈవిడ (రజి) ద్వారా రెండువేల రెండు వందల పది (2210) హదీసులు ఉల్లేఖించబడ్డాయి. వాటిలో 'ముత్తఫఖున్ అలైహ్' గా పిలువబడే హదీసుల సంఖ్య 174 (52)

ఇవి కాకుండా 'బుఖారీ' అనే హదీసు గ్రంథంలో 54 హదీసులు ఉన్నాయి.

అలాగే 'ముస్లిమ్' అనే హదీసు గ్రంథంలో 9 హదీసులు ఉన్నాయి.

ఇమామ్ అహ్మద్ తమ 'ముస్నద్ ఇమామ్ అహ్మద్' అనే గ్రంథంలో ఆవిడ (రజి) ద్వారా రెండువేలకు మించిన హదీసులను ఉల్లేఖించారు.

## ( 2 ) సయ్యిదహ్ ఉమ్మె సల్మహ్ రజియల్లాహు అన్హా

అల్లామా జహబీ పేర్కొన్నారు: " ఆవిడ (రజి) ద్వారా ఉల్లేఖించబడిన హదీసుల సంఖ్య 378.

వాటిలో 'ముత్తఫఖున్ అలైహ్' గా పిలువబడ హదీసుల సంఖ్య 13.

'బుఖారీ' అనే హదీసు గ్రంథంలో మూడు హదీసులున్నాయి.

'ముస్లిమ్' అనే హదీసు గ్రంథంలో 13 హదీసులున్నాయి.

---

**అథఃసూచికలు**

(51) దైవప్రవక్త (స) సతీమణులలో ప్రతి ఒక్కరిచే ఉల్లేఖించబడిన హదీసుల సంఖ్యను ప్రస్తావించేందుకై క్రింద పేర్కొనబడిన ఐదు పుస్తకాలను ఆధారంగా గ్రహించడం జరిగింది:

(1) అస్మాఉస్సహాబతుర్రువాహ్ లి ఇబ్నె హజమ్. (2) తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్ లి ఇబ్నె జూజీ. (3) సియర్ అత్‌లామున్నుబలా, అష్షమ్సుద్దీన్ అజ్జహబీ. (4) మఖ్తూత్ జుజ్ ఫీహి మాలికుల్ వాహిద్ మినస్సహాబహ్ మినల్ హదీస్ లిబఖీ బిన్ మఖ్లద్ అల్ ఉందులుసీ. (5) ఫీ జిల్లి రసూలిల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ్ లిష్షైఖ్ ఇర్ఫాన్ అల్ అషా హసూనహ్ అద్దమష్ఖీ.

(52) ఇమామ్ బుఖారీ (ర) మరియు ఇమామ్ ముస్లిమ్ (ర) ఇద్దరిచే ఉల్లేఖించడిన హదీసును 'ముత్తఫఖున్ అలైహ్' అని పేర్కొంటారు. - అనువాదకుడు

## ( 3 ) సయ్యిదహ్ మైమూనహ్ బిన్తె హారిస్ రజియల్లాహు అన్హా

అల్లామహ్ జహబీ ఈ విధంగా పేర్కొన్నారు: " ఆవిడ (రజి) ద్వారా 'ముత్తఫఖున్ అలైహ్' గా పిలువబడే హదీసులు ఏడు (7) ఉల్లేఖించబడ్డాయి "

బుఖారీ (ర) ఇవి కాకుండా ఒక హదీసును ఉల్లేఖించారు.

ముస్లిమ్ (ర) ఐదు హదీసులను ఉల్లేఖించారు.

ఆవిడ (రజి) చే ఉల్లేఖించబడిన హదీసుల మొత్తం సంఖ్య 13.

సత్యశోధకులయిన షైఖ్ ఇర్ఫాన్ అషా ఈ విధంగా పేర్కొన్నారు: " ఆవిడ (రజి) ద్వారా ఉల్లేఖించబడిన హదీసులు ఇంకా ఎన్నో ఉన్నాయి. ఎందుకంటే ఇమామ్ అహ్మద్ ఆవిడ (రజి) ద్వారా ఉల్లేఖించారు. ఆవిడ (రజి) యొక్క ముస్నద్ హదీసు నెం. 10 / 26858 తో మొదలయి 10 / 26921 తో ముగుస్తుంది.

' అస్మాఉస్సహాబతుర్రవాహ్' అనే గ్రంథంలో ఈ విధంగా పేర్కొనబడి ఉంది: "ఆవిడ (రజి) ద్వారా 76 హదీసులు ఉల్లేఖించబడ్డాయి.". ఈ గ్రంథ పరిశోధకులు అధఃసూచికలో కహాలహ్ మాటను ఆయన యొక్క 'అత్‌లాముస్నిసా' అనే పుస్తకం నుంచి ఈ విధంగా ఉల్లేఖించారు : ఆయన ఇలా పేర్కొన్నారు: " 'మతాలిఉల్ అన్వార్' అనే పుస్తకంలో ఈ విధంగా పేర్కొనబడి ఉంది: "మైమూనహ్ బిన్తె హారిస్ 77 హదీసులను ఉల్లేఖించారు"

'అల్ కమాల్ ఫీ మత్‌రిఫతుర్రజాల్ ' అనే గ్రంథంలో ఈ విధంగా పేర్కొనబడి ఉంది: " ఆవిడ (రజి) 46 హదీసులను ఉల్లేఖించారు: 'దారుల్ కుతుబ్ అజ్జాహిరియహ్' యొక్క వ్రాతప్రతుల విభాగంలో చేర్చబడిన 32 వ నెంబర్ యొక్క సంకలనంలో ఈ విధంగా పేర్కొనబడి ఉంది: " ఆవిడ (రజి) 79 హదీసులను ఉల్లేఖించారు" (53)

## ( 4 ) ఉమ్మె హబీబహ్ బిన్తె అబూ సుఫ్యాన్ రజియల్లాహు అన్హా

'అస్మాఉస్సహాబతుర్రవాహ్' అనే గ్రంథంలో ఈ విధంగా వ్రాయబడి ఉంది:

" ఆవిడ (రజి) 65 హదీసులను ఉల్లేఖించారు. ఇబ్నుల్ జూజీ 'తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్' అనే పుస్తకంలో ఈ సంఖ్యనే పేర్కొన్నారు. (54)

---

**అధఃసూచికలు**

(53) 'అస్మాఉస్సహాబతుర్రవాహ్', 68 వ పేజీలోని అధఃసూచిక

(54) 'అస్మాఉస్సహాబతుర్రవాహ్' పేజీ : 72, తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్ లి ఇబ్నుల్ జూజూ, పేజీ : 365

ఈ సంఖ్యనే అల్లామహ్ జహబీ కూడా పేర్కొన్నారు. ఆయన యొక్క 'ముస్నద్' అనే గ్రంథంలో 65 హదీసులు పేర్కొనబడ్డాయి. (55)

రెండు 'ముత్తఫఖున్ అలైహ్' గా పిలువబడే హదీసులున్నాయి. ఇవి కాకుండా ముస్లిమ్ (ర) రెండు హదీసులను ఉల్లేఖించారు.

## ( 5 ) హఫ్సహ్ బిన్తె ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హా

ఇబ్నె హజమ్ 'అస్హాబుస్సహాబతుర్రవాహ్' అనే గ్రంథంలో ఈ విధంగా పేర్కొన్నారు: " ఆవిడ (రజి) ద్వారా 60 హదీసులు ఉల్లేఖించబడ్డాయి. ఇబ్నె జూజీ కూడా 'తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్' అనే గ్రంథంలో ఇద సంఖ్యను పేర్కొన్నారు. (56)

అల్లామహ్ జహబీ ఈ విధంగా పేర్కొన్నారు: " బఖీ బిన్ మఖ్లద్ చే రచించబడిన పుస్తకంలో హఫ్సహ్ (రజి) యొక్క 'ముస్నద్' లో అరవై (60) హదీసులు పేర్కొనబడి ఉన్నాయి (57)

నాలుగు 'ముత్తఫఖున్ అలైహ్' గా పిలువబడే హదీసులున్నాయి. అలాగే ఇమామ్ ముస్లిమ్ (ర) ఇవి కాకుండా విడిగా ఆరు (6) హదీసులను ఉల్లేఖించారు.

షైఖ్ ఇర్ఫాన్ అషా ఈ విధంగా పేర్కొన్నారు: " ఇమామ్ అహ్మద్ గారు 'ముస్నద్' లో ఆవిడ (రజి) ద్వారా 44 హదీసులను ఉల్లేఖించారు. ఆ ముస్నద్ హదీసు నెం. 26485 తో ఆరంభమయి హదీసు నెం. 10 / 26529 తో ముగుస్తుంది. (58)

## ( 6 ) జైనబ్ బిన్తె జహష్ రజియల్లాహు అన్హా

ఇబ్నె హజమ్ (59) మరియు ఇబ్నె జూజీ (60) ఈ విధంగా పేర్కొన్నారు: " ఆవిడ (రజి) ద్వారా 11 హదీసులు ఉల్లేఖించబడ్డాయి. "

---

**అధఃసూచికలు**

(55) నసా ఫీ జిల్లి రసూలిల్లాహ్, పేజీ : 208

(56) 'అస్మాఉస్సహాబతుర్రవాహ్', పేజీ : 75, తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్, పేజీ : 365

(57)సియర్ అత్లాముస్నుబలా, 2 / 227 - 230, షైఖ్ ఇర్ఫాన్ అషా ఈ విధంగా పేర్కొన్నారు: 'బఖీ బిన్ మఖ్లద్ గారి 'ముస్నద్' కనబడడం లేదు. ఫీ జిల్లి రసూలిల్లాహ్, పేజీ : 124

(58) నసా ఫీ జిల్లి రసూలిల్లాహ్, పేజీ : 124 (59) అస్మాఉస్సహాబతుర్రవాహ్, పేజీ : 153

(60) తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్, పేజీ: 369

షైఖ్ ఇర్ఫాన్ అషా ఈ విధంగా పేర్కొన్నారు: " 'ముస్నద్ అహ్మద్ ' అనే గ్రంథంలో ఆవిడ (రజి) యొక్క ముస్నద్ హదీసు నెం. 10 / 26813 నుంచి ఆరంభమయి హదీసు నెం. 10 / 27483 - 27486 తో ముగుస్తుంది.

తిర్మిజీ హదీసు నెం. 2187, ఇబ్నె అబీ షైబహ్ హదీసు నెం. 19061, ఇబ్నె హిబ్బాన్ 827, బైహఖీ : సుననె కుబ్రా 93 / 10, బగ్వీ : షరహుస్సున్నహ్ 4201 మొదలయినవారు ఆవిడ (రజి) ద్వారా హదీసులను ఉల్లేఖించారు.

ఇమామ్ మాలిక్ 'ముఅత్తా ' అనే తమ గ్రంథంలో 11268 హదీసులను మరియు 'నసాఈ' 3500 హదీసులను ఆవిడ (రజి) ద్వారా ఉల్లేఖించారు. (61)

## ( 7 ) సఫియ్యహ్ బిన్తె హుయై బిన్ అఖ్తబ్ రజియల్లాహు అన్హా

ఇబ్నె హజమ్ (62) మరియు ఇబ్నె జూజీ (63) ఈ విధంగా పేర్కొన్నారు: "ఆవిడ (రజి) ద్వారా పది (10) హదీసులు ఉల్లేఖించబడ్డాయి ''

అల్లామహ్ జహబీ ఈ విధంగా పేర్కొన్నారు: " ఆవిడ (రజి) ద్వారా పది (10) హదీసులు ఉల్లేఖించబడ్డాయి. వాటిలో ఒకటి 'ముత్తఫఖున్ అలైహ్' గా పిలువబడే హదీసు. (64)

'బుఖారీ' అనే హదీసు గ్రంథంలో ఆవిడచే ఉల్లేఖించబడిన హదీసు నెం. 2035. 'ముస్లిమ్' అనే హదీసు గ్రంథంలో ఆవిడ (రజి) చే ఉల్లేఖించబడిన హదీసు నెం. 2175. ఇమామ్ అహ్మద్ (10 / 26927) నుంచి (10 / 26929) వరకు ఆవిడచే ఉల్లేఖించబడిన హదీసులను పేర్కొన్నారు. (65)

## ( 8 ) జువైరియహ్ బిన్తె హారిస్ బిన్ అబూ జరార్ రజియల్లాహు అన్హా

ఇబ్నె హజమ్ (66) మరియు ఇబ్నె జూజీ (67) ఈ విధంగా పేర్కొన్నారు: "ఆవిడ

---

**అథఃసూచికలు**

(61) 'నిసా ఫీ జిల్లి రసూలిల్లాహ్ - 186 (62) అస్మాఉస్సహాబతుర్రవాహ్ : 155

(63) తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్, పేజీ : 369

(64) సియర్ అత్లాముస్నుబలా, , 2 / 238

(65) షైఖ్ ఇర్ఫాన్ అషా ఈ హదీసుకు ప్రాధాన్యతనిచ్చారు : నసా ఫీ జిల్లి రసూలిల్లాహ్, పేజీ : 239

(రజి) ద్వారా 7 హదీసులు ఉల్లేఖించబడ్డాయి " ఈ సంఖ్యనే అల్లామహ్ జహబీ కూడా పేర్కొన్నారు. ఆయన ఇలా పేర్కొన్నారు: " ఆవిడ (రజి) చే 7 హదీసులు ఉల్లేఖించబడ్డాయి. వాటిలో ఒకటి 'బుఖారీ' అనే హదీసు గ్రంథంలో పేర్కొనబడి ఉంది మరియు రెండు 'ముస్లిమ్' అనే హదీసు గ్రంథంలో పేర్కొనబడి ఉంది. (68). షైఖ్ ఇర్ఫాన్ అషా ఇంకా ఈ విధంగా జోడించారు: " ముస్నద్ ఇమామ్ అహ్మద్' లో ఆవిడ (రజి)చే ఉల్లేఖించబడిన హదీసులు (10 / 26817) నుంచి ఆరంభమయి (10 / 26820) తో ముగుస్తాయి. ఇందులో పైన పేర్కొనబడిన హదీసులు కాకుండా ఇతర హదీసులు ఉన్నాయి. (69)

## ( 9 ) సౌదహ్ బిన్తె జమ్అహ్ రజియల్లాహు అన్హా

ఇబ్నె హజమ్ (70) మరియు ఇబ్నె జాజీ (71) ఈ విధంగా పేర్కొన్నారు: " ఆవిడ (రజి) ద్వారా ఐదు (5) హదీసులు ఉల్లేఖించబడ్డాయి. 'బుఖారీ' అనే హదీసు గ్రంథంలో ఆవిడ (రజి) చే ఉల్లేఖించబడిన హదీసుల నెంబర్లు 6686, 6749. 'ముస్లిమ్' అనే హదీసు గ్రంథంలో ఆవిడ (రజి) చే ఉల్లేఖించబడిన హదీసు నెం. 1457. 'ముస్నద్ ఇమామ్ అహ్మద్' అనే హదీసు గ్రంథంలో హదీసు నెం. 10 / 27487, 10 / 27488, 10 / 27489. 'నసాఈ' అనే హదీసు గ్రంథంలో హదీసు నెం. 3485

సయ్యిదహ్ ఖదీజహ్ బిన్తె ఖువైలిద్ (రజి) మరియు సయ్యిదహ్ జైనబ్ బిన్తె ఖుజైమహ్ (రజి) ల ద్వారా హదీసులేమీ ఉల్లేఖించబడలేదు.

ఈ వివరాలను తెలియజేయడం వెనుక గల ఉద్దేశ్యం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ప్రవచనాలను (హదీసులను) వ్యాపింపజేయడంలో దైవప్రవక్త (స) సతీమణుల కృషిని, పాత్రను మరియు ప్రయత్నాలను వెల్లడించడమే.

**అథఃసూచికలు**

(66) అస్మాఉస్సహాబతుర్రవాహ్, పేజీ : 195

(67) తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్, పేజీ : 371

(68) సియర్ అత్లామున్నుబలా, 2 / 263.

(69) నిసా ఫీ జిల్లి రసూలిల్లాహ్, పేజీ : 200

(70) అస్మాఉస్సహాబతుర్రవాహ్, పేజీ : 222

(71) తల్ఖీహ్ ఫహూమ్ అహ్లుల్ అసర్, పేజీ:372

## హదీసులను ఉల్లేఖించడంలో విశ్వాసుల మాతృమూర్తుల క్రమాన్ని వెల్లడించే పట్టిక

| విశ్వాసుల మాతృమూర్తులు | ఇబ్నె హజమ్ ప్రకారం హదీసుల సంఖ్య | ఇబ్నె జాజీ ప్రకారం హదీసుల సంఖ్య | బఖీ బిన్ మఖ్లద్ ప్రకారం హదీసుల సంఖ్య | అల్లామహ్ జహబీ ప్రకారం హదీసుల సంఖ్య |
|---|---|---|---|---|
| 1. ఆయిషహ్ సిద్దీఖహ్ (రజి) | 2210 | 2210 | 2210 | 2210 |
| 2. సయ్యిదహ్ ఉమ్మె సల్మహ్ (రజి) | 378 | 378 | - | 378 |
| 3. సయ్యిదహ్ మైమూనహ్ బిన్తె హారిస్ (రజి) | 76 | 76 | 76 | 13 |
| 4. సయ్యిదహ్ ఉమ్మె హబీబహ్ బిన్తె అబూ సుఫ్యాన్ (రజి) | 65 | 65 | 65 | 65 |
| 5. సయ్యిదహ్ హఫ్సహ్ బిన్తె ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) | 60 | 60 | 60 | 60 |
| 6. సయ్యిదహ్ జైనబ్ బిన్తె జహష్ (రజి) | 11 | 11 | 11 | 11 |
| 7. సయ్యిదహ్ సఫియ్యహ్ బిన్తె హుయైఎ బిన్ అఖ్తబ్ (రజి) | 10 | 10 | 10 | 10 |
| 8. సయ్యిదహ్ జువైరియహ్ బిన్తె హారిస్ (రజి) | 7 | 7 | - | 7 |
| 9. సయ్యిదహ్ సౌదహ్ బిన్తె జమ్అహ్ (రజి) | 5 | 5 | 5 | 5 |

**గమనిక :** బఖీ బిన్ మఖ్లద్ బిన్ యజీద్ ఉందులుసీ ఖుర్తుబీ యొక్క వ్రాతప్రతులలో మాకు సయ్యిదహ్ ఉమ్మె సల్మహ్ (రజి) చే మరియు సయ్యిదహ్ జువైరియహ్ బిన్తె హారిస్ (రజి) గారిచే ఉల్లేఖించబడిన హదీసుల ప్రస్తావన కనిపించలేదు. బహుశా లేఖకుని వల్ల పొరపాటు జరిగియుండవచ్చు.

# దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంతతి యొక్క పవిత్ర వంశవృక్షం

**ఖదీజహ్ బిన్తె ఖువైలిద్** సంతానం:

**ఖాసిమ్** — ఈయన బాల్యంలోనే మరణించారు

**జైనబ్** — ఈవిడను అబూ ఆస్ బిన్ రబీఅహ్ వివాహం చేసుకున్నారు
- **అలీ** — ఈయన బాల్యంలోనే మరణించారు. ఈయన మక్కా విజయం సందర్భంలో దైవప్రవక్త (స) వెనుక ఉన్నారు
- **ఉమామహ్** — ఫాతిమహ్ మరణించిన తర్వాత అలీ (రజి) ఈవిడను వివాహమాడారు. తర్వాత ముగీరహ్ బిన్ నౌఫిల్ అలీ (రజి) వీరమరణం పొందిన తర్వాత ఈవిడను వివాహం చేసుకున్నారు. వీరికి సంతానం కలుగలేదు

**అబ్దుల్లాహ్** — ఈయన బాల్యంలోనే మరణించారు

**రుఖయ్యహ్** — ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) తో ఈవిడ (రజి) వివాహం జరిగింది. ఆయన ద్వారా అబ్దుల్లాహ్ పుట్టారు. ఆయన బాల్యంలోనే మరణించారు

**ఉమ్మె కుల్సూమ్** — రుఖయ్యహ్ (రజి) మరణించిన తర్వాత ఈవిడను ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) వివాహం చేసుకున్నారు. ఆవిడకు సంతానం కలుగలేదు.

**ఫాతిమహ్** — ఈవిడ (రజి) వివాహం అలీ బిన్ అబూతాలిబ్ (రజి) తో జరిగింది. ఈవిడ (రజి) సంతానం క్రింద పేర్కొనబడుతోంది
- **హసన్** — వీరికి పుట్టిన సంతానం క్రింద పేర్కొనబడుతోంది: అబ్దుల్లాహ్, ఖాసిమ్, హసన్, జైద్, అమ్ర్, ఉబైదుల్లాహ్, అబ్దుర్రహ్మాన్, అహ్మద్, ఇస్మాఈల్, హుసైన్, అఖీల్, ఉమ్మె హసన్. వీరి సంతానంలో హసన్ మరియు జైద్ సంతానాన్ని పొందారు
- **హుసైన్** — వీరికి పుట్టిన సంతానం క్రింద పేర్కొనబడుతోంది: అలీ అక్బర్, అలీ జైనుల్ ఆబిదీన్, అలీ అస్గర్, ముహమ్మద్, అబ్దుల్లాహ్ జాఫర్, జైనబ్. సకీన్, ఫాతిమ్‌లు అలీ జైనుల్ ఆబిదీన్ సంతానం.
- **జైనబ్** — ఈవిడను అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ వివాహం చేసుకున్నారు. వీరికి అలీ, ఔన్ మరియు ఉమ్మె కుల్సూమ్ లు పుట్టారు
- **ఉమ్మె కుల్సూమ్** — ఆవిడను ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) వివాహం చేసుకున్నారు. ఆయన ద్వారా జైద్ మరియు రుఖయ్యహ్ పుట్టారు. ఉమర్ వీరమరణం తర్వాత అబ్దుల్లాహ్ బిన్ జాఫర్ ఉమ్మెకుల్సూమ్ సోదరి అయిన జైనబ్‌కు విడాకులు ఇచ్చినప్పుడు ఉమ్మె కుల్సూమ్‌ను వివాహం చేసుకున్నారు.
- **ముహ్సిన్** — దైవప్రవక్త (స) జీవితకాలంలోనే బాల్యంలోనే ఈయన మరణించారు

**మారియహ్ (రజి)** — ఆవిడ ద్వారా దైవప్రవక్త (స) కు ఒక కుమారుడు కలిగారు. ఆయన పేరు 'ఇబ్రాహీమ' ఆయన బాల్యంలోనే మరణించారు

దైవప్రవక్త (స) సతీమణులు:
- ఖదీజహ్ బిన్తె ఖువైలిద్
- సౌదహ్ బిన్తె జమ్అహ్
- ఆయిషహ్ (రజి)
- హఫ్సహ్ బిన్తె ఉమర్
- జైనబ్ బిన్తె ఖుజైమహ్
- ఉమ్మె సల్మహ్
- జైనబ్ బిన్తె జహష్
- జువైరియహ్ బిన్తె హారిస్
- ఉమ్మె హబీబహ్ బిన్తె అబూ సుఫ్యాన్
- సఫియ్యహ్ బిన్తె హుయై
- మైమూనహ్ బిన్తె హారిస్

123 □□□□□□ copy.indd 67 1/20/19 4:28 PM


## దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఇంటివారి సామాజిక స్థితిగతులు

| సతీమణి పేరు | సామాజిక స్థితిగతులు | వివాహానికి దారితీసిన కారణాలు |
|---|---|---|
| 1. ఖదీజహ్ బిన్తె ఖువైలిద్ (రజి) | అబూ హాలహ్ తమీమీ మరియు అతీఖ్ మఖ్జూమీ లచే వైధవ్యం పొందినవారు. దైవప్రవక్త (స) ద్వారా ఆవిడ నలుగురు సంతానాన్ని కలిగియున్నారు | ఆవిడే స్వయంగా దైవప్రవక్త (స) వద్దకు వివాహ సందేశాన్ని పంపారు. అప్పుడు దైవప్రవక్త (స) ఆవిడ (రజి) యొక్క అత్యున్నత సుగుణాల కారణంగా వివాహం విషయంలో అంగీకరించారు. |
| 2. సౌదహ్ బిన్తె జమ్అహ్ (రజి) | సుక్రాన్ బిన్ అమ్ర్ ద్వారా వైధవ్యం పొందినవారు. ఆయన ద్వారా సౌదహ్ (రజి) ఐదుగురు సంతానాన్ని కలిగియున్నారు | ఈవిడ (రజి) విశ్వసించిన మహిళలలో మరియు హిజ్రత్ చేసిన మహిళలలో చేరియున్నారు. ఒకవేళ ఆవిడను వెనక్కి పంపిన పక్షంలో ఆవిడ ఇంటివారు ఆవిడను వేధించే ప్రమాదముందని దైవప్రవక్త (స) భావించారు. |
| 3. ఆయిషహ్ బిన్తె అబూబకర్ (రజి) | కన్య | దైవప్రవక్త (స) తమ గొప్ప స్నేహితులయిన హజ్రత్ అబూబకర్ (రజి) తో సంబంధాలను దృఢపరచుకునేందుకు మరియు అరేబియాలో 'ఆనాడు ఎవరితోనయితే సోదర సంబంధాన్ని ఏర్పరచుకోవడం జరుగుతుందో వారిని స్వంత సోదరునితో సమానంగా భావిస్తూ వారి మహరిమ్ (వివాహం కొరకు నిషిద్ధ బంధుత్వాన్ని కలిగియున్నవారు) ను వివాహం చేసుకోవడం నిషిద్ధం ' అని ప్రజలు భావించే రివాజును అంతమొందించేందుకై హజ్రత్ ఆయిషహ్ (రజి) ను వివాహం చేసుకున్నారు. |
| 4. హఫ్సహ్ బిన్తె ఉమర్ (రజి) | ఖునైస్ బిన్ హుజాఫహ్ (రజి) ద్వారా వైధవ్యం పొందినవారు | హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కు బంధుత్వపు గౌరవాన్ని ప్రసాదించేందుకై దైవప్రవక్త (స) హజ్రత్ హఫ్సహ్ (రజి) ను వివాహం చేసుకున్నారు. |
| 5. జైనబ్ బిన్తె ఖుజైమహ్ (రజి) | ఉబైదహ్ బిన్ హారిస్ ద్వారా వైధవ్యం పొందినవారు మరియు తుఫైల్ బిన్ హారిస్ ద్వారా విడాకులు పొందినవారు | బద్ర్ యుద్ధంలో వీరమరణం పొందిన వ్యక్తి భార్య. ఈవిడ (రజి) సహనవంతురాలు. ఆవిడ (రజి) ధర్మం కొరకు తమ సర్వస్వాన్నీ ధారపోశారు. అందుకు గాను అత్యుత్తమ ప్రతిఫలాన్ని ప్రసాదించేందుకై దైవప్రవక్త (స) ఆవిడను వివాహం చేసుకున్నారు. |

## దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సంతతి యొక్క పవిత్ర వంశవృక్షం

| సతీమణి పేరు | సామాజిక స్థితిగతులు | వివాహానికి దారితీసిన కారణాలు |
|---|---|---|
| 6. ఉమ్మె సల్మహ్ (రజి) | అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అసద్ ద్వారా వైధవ్యం పొందినవారు. ఆవిడ నలుగురు సంతానాన్ని కలిగియున్నారు. | ఆవిడ (రజి) నలుగురు అనాథలయిన పిల్లలకు తల్లి. ఆవిడ (రజి) భర్త యుద్ధంలో మరణించారు. దైవప్రవక్త (స) ఆ అనాథ పిల్లలను పోషించాలని భావించి ఆవిడను వివాహం చేసుకున్నారు. |
| 7. జైనబ్ బిన్తె జహష్ (రజి) | జైద్ బిన్ హారిస్ ఆవిడకు విడాకులిచ్చారు | దత్తపుత్రుని భార్యను వివాహం చేసుకోవడానికి సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకై అల్లాహ్ ఆవిడను వివాహం చేసుకోవలసిందిగా తన ప్రవక్తను ఆదేశించాడు. |
| 8. జువైరియహ్ బిన్తె హారిస్ (రజి) | ముసాఫిత్ బిన్ సఫ్వాన్ ద్వారా వైధవ్యం పొందినవారు. | ఈవిడ (రజి) బనూ ముస్తలిఖ్ అనే తెగ నాయకుని కుమార్తె. ఈవిడ (రజి) వివాహం కారణంగా బనూ ముస్తలిఖ్ కు చెందిన ఖైదీలు విడుదల చేయబడ్డారు. అలాగే ఆవిడ (రజి) తండ్రి మరియు జాతి ప్రజలు ఇస్లాంను స్వీకరించారు |
| 9. ఉమ్మె హబీబహ్ బిన్తె అబూ సుఫ్యాన్ (రజి) | ఉబైదుల్లాహ్ బిన్ జహష్ ద్వారా వైధవ్యం పొందినవారు. | అబీసీనియాలో ఇస్లాం ధర్మం నుంచి మరలిపోయిన తర్వాత ఆవిడ (రజి) భర్త మరణించడం జరిగింది. అప్పుడు ఆవిడ (రజి) ఎక్కడికి వెళ్ళాలో తోచక ఆందోళన చెందారు. అప్పుడు దైవప్రవక్త (స) ఆవిడను వివాహం చేసుకున్నారు. |
| 10. సఫియ్యహ్ బిన్తె హుయై (రజి) | సలామ్ బిన్ మిష్కమ్ మరియు కనానహ్ బిన్ రబీత్ ద్వారా వైధవ్యం పొందినవారు | ఈవిడ (రజి) ఖైబర్ యుద్ధంలో ఖైదీగా పట్టుబడ్డారు. దైవప్రవక్త (స) ఆవిడకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించి ఆవిడను వివాహం చేసుకున్నారు. |
| 11. మైమూనహ్ బిన్తె హారిస్ (రజి) | రహమ్ బిన్ అబ్దుల్ ఉజ్జా మరియు మస్ఊద్ సఖఫీ ద్వారా వైధవ్యం పొందినవారు | ఈవిడ (రజి) ను దైవప్రవక్త (స) వివాహం చేసుకోవడం వెనుక ఉద్దేశ్యం పలు తెగల మధ్య సామీప్యాన్ని ఏర్పరచడమే. ఎందుకంటే ఆవిడ బంధుత్వం బనూ హాషిమ్ మరియు బనూ మఖ్జూమ్ లో వ్యాపించి ఉండేది. |

## దైవప్రవక్త సతీమణులు (రజి) దైవప్రవక్త (స) తో వంశపరంగా కలిగియున్న సంబంధాలను వెల్లడించే పట్టిక



# సారాంశము

మేము కొంతసేపు విశ్వాసుల మాతృమూర్తుల విశిష్టతల గురించి పరిమళభరితంగా ప్రస్తావించాము. మనం ప్రత్యేకంగా దైవప్రవక్త (స) సతీమణులకు మరియు సర్వసాధారణంగా దైవప్రవక్త (స) సంతతికి వ్యతిరేకంగా రేకెత్తించబడే సందేహాల అలలు ఎగసిపడుతున్న సముద్ర ప్రయాణంలో దీనిని (ఈ పుస్తకాన్ని) ప్రయాణ సామగ్రిగా మరియు ఆహార సామగ్రిగా చేసుకోవాలి.

మన బాలికలు మరియు సతీమణులు ఈ విశిష్టతలను అధ్యయనం చేసి అభ్యసించాలి, సర్వసామాన్యం గావించాలి మరియు వాటి ద్వారా తమ ఇళ్ళను తీర్చిదిద్దుకోవాలి, తద్వారా వారు ఆదర్శనీయ నమూనాలుగా రూపొందేందుకు. ఈ విధంగా మనం విశ్వాసుల మాతృమూర్తుల హక్కులను, అనగా వారి గౌరవాన్ని కొంచెమయినా పరిరక్షించేవారిగా రూపొందుతాము. దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ను గౌరవించడమంటే ఆయన (స) సతీమణులను గౌరవించడమే.

# ప్రధాన ఆధార గ్రంథాలు


1. అల్ ఇస్తీఆబ్ అజ్ : అబ్దుల్ బిర్ర్ ఉందులుసీ దారుల్ అత్‌లామ్, జోర్డాన్. తొలిముద్రణ 2002

2. అల్‌బిదాయహ్ వన్నహాయహ్ అజ్ : ఇబ్నె కసీర్ దమష్ఖీ దారుల్ మఆరిఫ్ - బీరూత్

3. జౌజాతున్నబీ ఫీ వాఖిఅనల్ మఆసిర్ అజ్ : జాసిముల్ మతూత్ తొలిముద్రణ - కువైట్ 2001

4. సుననుత్తిర్మిజీ అజ్ : ఇమామ్ తిర్మిజీ దారుస్సలామ్ - రియాజ్ 2000

5. సియర్ అత్‌లామున్నుబలా అజ్ : అల్లామహ్ జహబీ మూసిస్తహ్ అర్రిసాలహ్ - 11 వ ముద్రణ

6. సహీహ్ ఇబ్నె హిబ్బాన్ అజ్ : అల్లామహ్ ఇబ్నె హబ్బాన్ మూసిస్తహ్ అర్రిసాలహ్ - బీరూత్

7. సహీహుల్ బుఖారీ దారుస్సలామ్ 2000

8. సహీహుల్ జామిఉస్సగీర్ వ జియాదాతహ్ అజ్ : నాసిరుద్దీన్ అల్‌బానీ అల్ మక్‌తబల్ ఇస్లామీ

9. సహీహ్ ముస్లిమ్ దారుస్సలామమ్ - రియాజ్ 2000

10. అత్తబఖాతుల్ కుబ్‌రా అజ్ : ఇబ్నె సత్‌ద్ దారె సాదిర్ - బీరూత్

11. మజ్‌మఉజ్జవాయిద్ అజ్ : అల్లామహ్ హీష్‌మీ తబ్‌అతుల్ ఫిక్ర్ - బీరూత్ హిజ్రీ. 1412

12. ముస్‌నద్ ఇమామ్ అహ్మద్ తబ్‌అహ్ ఖుర్తుబహ్ - ఖాహిరహ్- తహ్‌ఖీఖ్ : అర్‌నావూత్

13. ముత్‌జముత్తిబ్‌రానీ అల్ కబీర్ అజ్ : అబుల్ ఖాసిమ్ తిబ్‌రానీ మక్‌తబతుల్ ఉలూమ్ వల్ హకమ్ - మూసిల్ 1404 తహ్‌ఖీఖ్ : హమ్‌దీ అస్సల్‌ఫీ

# Notes

అల్‌ఫారూఖ్ పబ్లికేషన్స్- కడప

20 / 373, మస్తాన్‌వలీ స్ట్రీట్, కడప, ఆంధ్రప్రదేశ్, ఇండియా

**Ph : 9440708070, 9441403883**
**08562 - 245161**

**Emails : alfarooqpublications@gmail.com**
**ciwskadapa@gmail.com**
**Website : www.kadapaciws.org**
**Account No : 400701010013133,**
**Vijaya Bank, Kadapa Branch**
**IFSC Code : VIJB0004007**

## దైవప్రవక్త (స) కుటుంబీకులు మరియు సహచరుల (రజి) జీవిత చరిత్రల మొదటి పరంపర సంబంధిత పుస్తకాల శీర్షికల పేర్లు

1. అమరజీవుల నాయకులయిన హజ్రత్ హమ్జహ్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (రజి) గారి జీవిత చరిత్రలోని సంపూర్ణ ఘట్టాలు
2. విశ్వాసుల మాతృమూర్తుల విశిష్టతల పరిమళభరిత ప్రస్తావన
3. హసనుల్ ముసన్నా మరియు ఆయన కుమారుడయిన అబ్దుల్లాహ్ అనే ఇద్దరు నాయకుల సుగంధభరిత జీవిత చరిత్ర మరియు కాంతిమయ చరిత్ర
4. హజ్రత్ హసన్ బిన్ అలీ (రజి) జీవిత చరిత్ర యొక్క శీతల శాఖ
5. హజ్రత్ ఫాతిమహ్ బిన్తె హుసైన్ (ర) దైవప్రవక్త (స) కుటుంబీకులలోని ఫాతిమాల (రజి)లో ముత్యం వంటివారు
6. షహీదుల్ మిహ్రాబ్ అల్ ఫారూఖ్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)
7. హజ్రత్ ఇమామ్ బాఖిర్ (రజి) జీవిత చరిత్రలోని కాంతిమయ ఉద్యానవనం
8. హజ్రత్ అబూహురైరహ్ (రజి)... దైవప్రవక్త (స) సహచరులు మరియు సేవకులు
9. " నాకు ఆవిడ ప్రేమ ప్రసాదించబడింది.." .... హజ్రత్ ఖదీజతుల్ కుబ్రా (రజి) గారి సుగంధభరిత జీవిత చరిత్ర
10. స్వర్గ శుభవార్తను పొందిన పదిమంది (రజి)
11. విశ్వాసుల మాతృమూర్తి అయిన హజ్రత్ ఆయిషహ్ (రజి) గారి జీవిత చరిత్రలోని ఆణిముత్యం
12. విశ్వాసుల నాయకులయిన హజ్రత్ అలీ (రజి) జీవిత చరిత్రలోని ధృవతార
13. అమరగతిని పొందిన హజ్రత్ హుసైన్ (రజి) జీవితచరిత్రలోని ఒకానొక సవ్యమైన మాట
14. స్వర్గ శుభవార్తను పొందిన పదిమంది కాకుండా దానిని పొందిన ఇతరులెవరు?
15. అబూతాలిబ్ గారి కుమారులయిన హజ్రత్ జాఫర్ (రజి) మరియు ఆయన కుటుంబీకులు
16. గుహ ఘటన సంబంధిత ఖుర్ఆన్ వాక్యంలోని 'సానిఅస్నైన్ ' అనే పదం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) గారి విశిష్టకు తార్కాణం
17. హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) గారి జీవిత చరిత్రలో 'పవిత్ర సంకల్పం' (ఇఖ్లాస్) ప్రాధాన్యత
18. దైవప్రవక్త (స) గారి పినతండ్రి అయిన అబ్దుల్ ముత్తలిబ్ గారి కుమారులయిన హజ్రత్ అబ్బాస్ (రజి)

# تم ترجمة هذه الإصدارات إلى لغة التيلوغو

| | |
|---|---|
| ١ | كتاب شذى الياسمين في فضائل أمهات المؤمنين |
| ٢ | كتاب الآل والصحابة محبة وقرابه ( البوسترات ) |

لغة تيلوغو (తెలుగు)


Original Book : 'Shazal Yaasmeen Fee Fazaail-e-Ummahaathul Mu'mineen (Raz)

Compiled by : Markazul Buhoos Vaddaraasaath Mabarrathul Aal Val Ashaab

Telugu Book : Visvaasula Maathrumoorthula Visishtathala Parimalabharitha Prasthavana

Telugu Translator : Afroz Ahmad (www.afroz.in)

Email: admin@afroz.in Ph: 9160502153

First Edition : January, 2019

Copies : 3000

Mabarrathul Aal Val Ashaab

Postbox : 12421, Ashshamiyah

Code.No. 7165. KUWAIT

www.almabarrah.net

Email : almabarrh@hotmail.com

Tel : 00965-22560203 Fax : 00965-22560346

almabarrah